APTEL/2008/28200

## గులాబీ నేతల హౌస్ అరెస్ట్...

హైదరాబాద్, సెప్టెంబర్ 13 : తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తలెత్తిన వివాదంలో ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇద్దరి మధ్య మాటల యుద్ధం కంటిన్యూ అవుతూనే ఉంది. 11 గంటలకు గాంధీ ఇంటికి వెళ్తానంటూ కౌశిక్ రెడ్డి సవాల్ చేస్తే సాదరంగా ఆహ్వానించి టీ ఇచ్చి పంపిస్తానన్నారు గాంధీ. గురువారం గొడవలకు కౌశిక్ రేడ్డే కారణమని గాంధీ ఆరోపిస్తుంటే... పోలీసులను అడ్డంపెట్టుకొని బీఆర్ఎస్ నేతలపై ప్రభుత్వం దాడులు చేస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ వివాదం కొనసాగుతుండానే శేరిలింగపల్లిలో గాంధీ ఇంట్లో బీఆర్ఎస్ నేతల సమావేశానికి పిలవడం ఆసక్తిగా మారింది. ఈ సమావేశానికి కౌశిక్ రెడ్డి కూడా సమాచారం అందింది. ఆయన కూడా సమావేశానికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు.


# తెలంగాణ ఫోకస్

తెలుగు దినపత్రిక

ప్రజల తెలంగాణ ప్రతిబింబం


## సైబరాబాద్ పరిధిలో దాదాపు 16 రోజులపాటు ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ సెప్టెంబర్ 13 : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 16 రోజులపాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించాలని పోలీసులు నిర్ణయించారు. సైబర్ టవర్స్ ఫ్లైఓవర్ ల్యాండింగ్ నుంచి యశోద హాస్పిటల్ వరకు సర్వీస్ రోడ్డు నిర్మాణ పనుల కారణంగా సెప్టెంబర్ 14 నుంచి 30వ తేదీ వరకు ట్రాఫిక్‌ను మళ్లించనున్నారు. ఐటీ కారిడార్ మీదుగా ప్రయాణించేవారు సైబర్ టవర్స్, 100 ఫీట్ జంక్షన్, కొత్తగూడ జంక్షన్ నుంచి జేఎన్‌టీయూ, మూసాపేట్ వైపు వెళ్లే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలి. టోడీ కాంపౌండ్ నుంచి 100 ఫీట్ జంక్షన్ మీదుగా జెఎన్టీయే, మూసాపేట్ వైపు వచ్చే ట్రాఫిక్ పర్వత్‌నగర్ జంక్షన్ వద్ద మళ్లింపు తీసుకొని ఖైత్లాపూర్ వంతెన మీదుగా వెళ్లవచ్చు. ఐకియా, సైబర్ గేట్‌వే, సీవెడీఊఆ జంక్షన్ నుంచి సైబర్ టవర్స్ ఫ్లైఓవర్ మీదుగా ఏఔజ వైపు వెళ్లే ట్రాఫిక్ నేరుగా జేఎన్టీయూ వైపు కొనసాగుతుంది.

సంపుటి: 16 సంచిక : 118 కరీంనగర్ శనివారం, సెప్టెంబరు 14, 2024 ఎడిటర్ : బోనగిరి నర్సింగ్ పేజీలు : 8 రూ. 2 రూపాయిలు

# ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు బెయిల్

## ఆప్ నేతల్లో వెల్లివిరిసిన ఆనందం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13: ఓ వైపు గణపతి నవరాత్రుల కోలాహలం.. మరోవైపు ఆరు నెలల అనంతరం ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో దేశ రాజధాని ఢిల్లీలో దాదాపుగా పండగ వాతావరణం నెలకొంది. ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయాల్లో పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లువిరింది. దీంతో పండగ వాతావరణం నెలకొంది. పార్టీ నేతల నుంచి కార్యకర్తల వరకు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. షేక్ హ్యాండ్లు ఇచ్చి పుచ్చుకున్నారు. మిఠాయిలు సైతం ఒకరినొకరు తినిపించుకున్నారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిందన్న వార్త తెలియగానే ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా, విద్యా శాఖ మంత్రి అతిషిలు ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఇక ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు బెయిలు మంజూరు చేయడంపై ఆమ్ ఆద్మీ పార్టీ సత్యమేవ జయతే అంటూ ఎక్స్ వేదికగా స్పందించింది. హిరియాణా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు తాము సిద్ధమవుతామని స్పష్టం చేసింది. అలాగే కేజ్రీవాల్ బెయిల్‌పై విడుదల కావడంపై ఆప్ పార్టీలోని అగ్రనేతలు సైతం ఎక్స్ వేదికగా తమదైన శైలిలో స్పందిస్తున్నారు. ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా.. సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. ఆ పార్టీ రాజ్యసభ మరో సభ్యుడు హరిభజన్ సింగ్ సైతం.. ప్రజలకు సేవ చేసేందుకు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అంకితమవుతారన్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీ ల్యాండరింగ్ వ్యవహారంలో ఈ ఏడాది మార్చి 21న సీఎం కేజీవాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అనంతరం జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా ఆయన్ని తీహాడ్ జైలుకు తరలించింది.

# లా అండ్ ఆర్డర్ ఇష్యూ వస్తే ఉపేక్షించొద్దు - డీజీపికి రేవంత్ ఆదేశం



హైదరాబాద్, సెప్టెంబర్ 13 : ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తుండడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 రోజులుగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై స్పందించారు. అధికారం కొల్పోయామనే అక్కసుతో కొందరు కొందరు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఇబ్బంది కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ జితేందర్‌ను ఆదేశించారు. రాజకీయ కుట్రలు సహించేది లేదని.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే పనిలో బీఆర్ఎస్ ఉందని ఆరోపించారు. శుక్రవారం మధ్యాహ్నం శాంతిభద్రతలపై సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. హైదరాబాద్‌లోని ట్రై కమిషనరేట్లలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని.. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించొద్దని డీజీపీ పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలతో ఆయన సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, తెలంగాణలో పరిస్థితిని చెడగొట్టేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని.. రాష్ట్ర ప్రతిష్టను ఎట్టిపరిస్థితుల్లోనూ కాపాడాలని అన్నారు. కాగా, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తలెత్తిన వివాదం క్రమంలో గురువారం నుంచి నగరంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. గురువారం పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై గాంధీ అనుచరులు దాడికి పాల్పడగా.. బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చిన క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు సహా ఇతర నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ కోకాపేటలోని హరీష్ నివాసం వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రజలను సైతం ఎవరినీ కలవనీయడం లేదు. హరీష్ రావును కలిసేందుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను సైతం అడ్డుకున్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం మొదలైనప్పటి నుంచి పడగొడతామని బీఆర్ఎస్, బీజేపీలు పదే పదే చెప్పాయి. అయితే, కేసీఆర్ లక్కీ నెంబర్ మా దగ్గర ఉన్నందున ప్రభుత్వానికేమీ ఢోకా లేదు. ఉప ఎన్నికలొస్తాయని బీఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడేందుకు యత్నిస్తోంది. కేసీఆర్ కోసం కొత్త రాజ్యాంగమేమీ ఉండదు. ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి మాట్లాడకుండా తొలిరోజు నుంచే ప్రభుత్వం కూలిపోతుందని మాట్లాడుతున్నారు. మేం నిబంధనల ప్రకారమే నడుచుకున్నాం.' అని రేవంత్ పేర్కొన్నారు.

# లక్ష కోట్లతో ఇన్ ఫ్రా.

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13 : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ భేటీ అయ్యింది. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ విషయం అందరికీ తెలిసిందే. కానీ ఆ కీలక నిర్ణయాలు ఏంటో తెలుసా? ఆ నిర్ణయాలు ఎందుకంత కీలకమయ్యాయో తెలుసా? రోడ్లు, హైడ్రో పవర్, ఎలక్ట్రిక్ మొబిలిటి, హెల్త్, వెదర్.. వీటన్నింటికీ సంబంధించి నిర్ణయాలు తీసుకుంది సెంట్రల్ కేబినెట్. రూ.70 వేల 125 కోట్లతో గ్రామీణ రోడ్లు, రూ.3 వేల 437 కోట్లతో 70 ఏళ్లు దాటిన వారికి హెల్త్ ఇన్సూరెన్స్, రూ.12 వేల 461 కోట్లతో హైడ్రో పవర్, రూ.10 వేల 900 కోట్లతో ఈ-మొబిలిటీ సబ్సిడీలు, రూ.3 వేల 435 కోట్లతో ఇ-బస్సు పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్స్, రూ.2 వేల కోట్లతో మిషన్ మోసమ్.. ఇలా అనేక కార్యక్రమాలకు అటు ఇటుగా లక్ష కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేస్తూ డెవలప్ చేయాలని డిసైడ్ అయ్యింది. నిజానికి లక్ష కోట్లు అంటే చిన్న విషయం కాదు. ఇందులో అత్యంత ముఖ్యమైనది 70 ఏళ్లకు పైబడిన వారికి హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వడం. ఈ నిర్ణయంతో లబ్ధి పొందే కుటుంబాల సంఖ్య నాలుగున్నర కోట్లుగా ఉంటుందని అంచనా. మొత్తం 6 కోట్ల మందికి ఈ స్కీమ్ ద్వారా లబ్ధి దక్కనుంది. వీరందరికి రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యాన్ని పొందే అవకాశం దక్కింది. ఈ పథకానికి ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ యోజన అని నామకరణం చేశారు. ఈ స్కీమ్ కోసం 3 వేల 437 కోట్లు ఖర్చు చేయనుంది కేంద్రం. తర్వాత రోడ్లు.. అదీకూడా గ్రామీణ ప్రాంతాల్లో సరైన కనెక్టివిటీని మెరుగు పర్చాలని డిసైడ్ అయ్యింది. దేశవ్యాప్తంగా 62 వేల 500 కిలోమీటర్ల మేర రోడ్లు వేయాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఇందుకోసం 70 వేల 125 కోట్లు ఖర్చు చేయనుంది. కేబినెట్ తీసుకున్న నిర్ణయాలలో ఇదే అతి పెద్దది. వచ్చే ఐదేళ్లలో ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. దేశంలో ఇప్పటికీ కూడా కనెక్టివిటీ లేని 25 వేల ప్రాంతాలకు ఆల్ వెదర్ రోడ్ కనెక్టివిటీని కల్పించాలని టార్గెట్‌గా పెట్టుకున్నారు. ఈ రోడ్లు ఆ ప్రాంతాల సోషియో ఎకనమిక్ డెవలప్‌మెంట్‌లో కీ రోల్ ప్లే చేస్తాయి. అయితే ఇక్కడ ఒక లాజిక్ ఉంది. ఈ రోడ్లు వేసేందుకు 70 శాతం నిధులు కేంద్రం ఇస్తుండగా.. 30 శాతం మాత్రం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు భరించుకోవాల్సి ఉంటుంది. నెక్స్ట్.. రిన్యూవబుల్ ఎనర్జీ కెపాసిటీని పెంచేందుకు కేంద్రం నడుం బిగించింది. దీని కోసం ఏకంగా 12 వేల 461 కోట్లను కేటాయించింది. ఈ నిధులను జలవిద్యుత్ ప్రాజెక్టులకు కావాల్సిన మౌలిక సదుపాయాల కోసం.. అంటే.. రోడ్స్, బ్రిడ్జెస్, ట్రాన్స్‌మిషన్ లైన్స్, రోప్ వేస్, రైల్వే బ్రిడ్జిలు, ఇలా అవసరమైన వాటి నిర్మాణానికి ఈ నిధులను ఖర్చు చేస్తారు. వీటి వల్ల 31.35 గిగా వాట్ విద్యుత్ అదనంగా ఉత్పత్తి చేయాలనేది టార్గెట్. పెద్ద పెద్ద ప్రాజెక్టులకు ఏకంగా 200 కోట్ల వరకు నిధులు అందనున్నాయి. దీనికి తోడు ఒక్కో మెగా వాట్ ఉత్పత్తికి 75 లక్షల వరకు నిధులు అందుతాయి. అంతేకాదు 2030 వరకు 500 గిగావాట్ నాన్ ఫాసిల్ పవర్ జనరేషన్ కెపాసిటీని రీచ్ అవ్వాలని కేంద్రం టార్గెట్‌గా పెట్టుకుంది. కానీ ఇది అంత ఈజీ కాదనే చెప్పాలి. ఎందుకంటే ప్రస్తుతం మన ఇండియాలో హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కేపాసిటీ 47 గిగా వాట్స్ మాత్రమే.. మరో 15 గిగావాట్స్ కేపాసిటీ అండర్ కన్‌స్ట్రక్షన్స్‌లో ఉంది.

# 'నేను ఇప్పటికీ బీఆర్ఎస్‌లో ఉన్నా

## కేసీఆర్‌ను కలిసేది నా వ్యక్తిగత విషయం.

## ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు"

## జూనియర్ ఎమ్మెల్యే.. సీనియర్ సభ్యుడిని దుర్భాషలాడారన్నారు.

## మహిళలను అవమానించేలా చీర, గాజులు గురించి కౌశిక్ మాట్లాడారు

## నోరు జారింది వాస్తవమే...కౌశిక్ రెడ్డి భాషను కేసీఆర్, హరీష్ సమర్థిస్తే తాను సమర్థిస్తాతన



హైదరాబాద్, సెప్టెంబర్ 13 : : "నేను ఇప్పటికీ బీఆర్ఎస్‌లో ఉన్నా.. కేసీఆర్‌ను కలిసేది నా వ్యక్తిగత విషయం. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు" అంటూ శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూన... జూనియర్ ఎమ్మెల్యే.. సీనియర్ సభ్యుడిని దుర్భాషలాడారన్నారు. తన మాట్లాడటానికి బీఆర్ఎస్‌లో ఎవరూ లేరా అని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ ఏమైనా పదవి ఇచ్చిందా? అని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డి రౌడీయిజం చేయడం దేనికి అని నిలదీవారు. కౌశిక్‌రెడ్డి గతంలోనూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. మహిళలను అవమానించేలా కౌశిక్‌రెడ్డి మాట్లాడారన్నారు. మహిళలను అవమానించేలా చీర, గాజులు గురించి కౌశిక్ మాట్లాడారని తెలిపారు. కౌశిక్‌రెడ్డి ప్రాంతీయ విభేదాలు తీసుకువచ్చారని.. తీరు మార్చుకోవాలి అని హితవుపలికారు. ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు కౌశిక్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శలించారు. రెచ్చగొట్టినందునే తాను మాట్లాడాల్సి వచ్చిందన్నారు. "కేసీఆర్ అంటే నాకు గౌరవమే. కేసీఆర్ మమ్మల్ని ఆదరించి.. ఆశీర్వదించారు. కౌశిక్‌రెడ్డి వంటి చీడపురుగులు ఉంటే బీఆర్ఎస్‌కు మచ్చ. కౌశిక్‌రెడ్డి తీరుతో కేసీఆర్ గతంలో చేసిన సేవలకు చెడ్డపేరు. నోరు అదుపులోలేని మనిషిని ఊరు మీదకు వదిలేశారు" అంటూ వ్యాఖ్యలు చేశారు.

నోరు జారింది వాస్తవమే...

కౌశిక్ రెడ్డి భాషను కేసీఆర్, హరీష్ సమర్థిస్తే తాను సమర్థిస్తానని తెలిపారు. తాను నోరు జారింది కూడా వాస్తవమే అని ఎమ్మెల్యే అంగీకరించారు. అక్రమ సంపాదనపై కౌశిక్ చేసిన ఆరోపణలు రుజువు చేయాలని సవాల్ విసిరారు. కౌశిక్ వలన బీఆర్ఎస్‌కు, కేసీఆర్‌కు మచ్చ వస్తోందని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి లాంటి వారి వలనే బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోయిందన్నారు. సమాజంలో సగ భాగమున్న మహిళలను చులకన చేయటం కరెక్టేనా అని కేసీఆర్ చెప్పాలన్నారు. బ్రోకర్, కోవర్టును ఊరు మీదకు వదిలారని విమర్శించారు. అమెరికా నుంచి ఫోన్లో హెచ్చరికలు రావటంతోనే.. ఈరోజు కౌశిక్ తగ్గి మాట్లాడారన్నారు. తన భాష గురించి మాట్లాడుతోన్న హరీష్.. గతంలో ఐఏఎస్, ఐపీఎస్‌లపై ఆయన మాటలను గుర్తుచేసుకోవాలన్నారు.

# రాష్ట్రపతి జోక్యం కోరుతూ జూనియర్ వైద్యులు లేఖ




కోల్‌కతా: ఆర్జీ కర్ ఆస్పత్రి ట్రయినీ వైద్యురాలిపై హత్యాచారం విషయంలో న్యాయం కోరుతూ జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఆందోళనలతో తలెత్తిన ప్రతిష్టంభన కొనసాగుతోంది. దీనికి తెరదించేందుకు జోక్యం చేసుకోవాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు జూనియర్ వైద్యులు శుక్రవారంనాడు లేఖ రాశారు. నేర తీవ్రత, దానిని కప్పిపుచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నాలు, పని ప్రాంతాల్లో భయాలు నెలకొన్న వాతావరణ పరిస్థితుల్లో యావద్దేశం నిష్పాక్షికమైన సత్వర విచారణను కోరుతోందని వైద్యులు తమ లేఖలో రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు. ప్రజలు సమష్టిగా తమ భావోద్వేగాలను వెల్లడించేందుకు, బాధితురాలికి సంఘీభావం తెలిపేందుకు, న్యాయం కోరుతూ ఆగస్టు 15వ తేదీన నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో సైతం క్యాండిల్ లైట్ మార్చ్ నిర్వహించారని వివరించారు. అలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కొందరు అల్లరిమూక ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలోకి చొరబడి క్యాంపస్‌పై దాడి చేసి ఎమర్జెన్సీ వార్డును ధ్వంసం చేశారని, ఘటన జరిగిన ప్రాంతంలో సాక్ష్యాలు తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందని, ఇంత జరుగుతున్నా పోలీసులు మౌన ప్రేక్షకుల్లా చూస్తుండిపోయారని, గూండాల భయానికి వైద్యులు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని పరుగులు పెట్టారని రాష్ట్రపతి దృష్టికి తెచ్చారు. ''ఇలాంటి భయానక, నమ్మకం కోల్పోయిన, నిస్సహాయ స్థితిలో జూనియర్ వైద్యులు గత్యంతరం లేని పరిస్థితిలో ఆసుపత్రి ఆవరణలో పనులకు దూరంగా ఉన్నారు. ఇందుకు ప్రతిగా పౌరులకు ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. అభయ క్లినిక్స్ పేరుతో పబ్లిక్ గ్రౌండ్స్‌లోనూ, ఇతర ప్రాంతాల్లోనూ వైద్యశిబిరాలను డబ్ల్యూబీజేడీఎఫ్ నిర్వహిస్తోంది. ఉచితంగా హెల్త్ కేర్ సేవలను కొనసాగిస్తోంది. న్యాయం-వైద్యం సమ్మెకు వెళ్లకూడదంటూ భారత ప్రధాన న్యాయమూర్తి మాటలను స్ఫూర్తిగా తీసుకుని ఎన్ని అవరోధాలు ఎదురైనా విధి నిర్వహణను వైద్యులు కొనసాగిస్తున్నారు" అని ఆ లేఖలో జూనియర్ వైద్యులు పేర్కొన్నారు. ఆర్జీ కర్ ఆసుపత్రిలో ట్రయినీ డాక్టర్‌పై హత్యాచారం కేసులో దర్యాప్తునకు సంబంధించిన తాజా నివేదికను సెప్టెబర్ 17వ తేదీన తమకు సమర్పించాలని సీబీఐని సుప్రీంకోర్టు తాజాగా ఆదేశించింది. ఆర్జీ కర్ ఆసుపత్రి వద్ద నియమించిన మూడు సీఐఎస్ఎఫ్ కంపెనీలకు వసతి కల్పించాలని కూడా పశ్చిమబెంగాల్ హోం శాఖ సీనియర్ అధికారులు, సీనియర్ సీఐఎస్ఎఫ్ అధికారిని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసుల బిగ్ షాక్



హైదరాబాద్ : శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీతో సవాళ్లు ప్రతిసవాళ్లకు దిగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పోలీసులు ఝలక్ ఇచ్చారు. పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అడిషనల్ ఎస్పీ రవి చందన్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేవారు. 132, 351 బి, బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు నమోదు చేశారు. కాగా గత రెండు రోజులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య జెండా జగడం జరుగుతోంది. పార్టీ ఫిరాయింపుల అంశంపై ఇద్దరి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. గాంధీ ఇంటికెళ్లి బీఆర్ఎస్ జెండా ఎగరేస్తానని కౌశిక్ శపథం చేశారు. అయితే ఆయనను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అయితే అనూహ్య రీతిలో పాడి కౌశిక్ రెడ్డి విల్లాకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తన అనుచరులను వెంటబెట్టుకొని వెళ్లడం రచ్చకు దారితీసింది. టమాటాలు, కోడిగుడ్లతో దాడి చేశారు. కిటికీలు, కుండీలు ధ్వంసం చేశారు. ప్రతిగా బీఆర్ఎస్ కార్యకర్తలు చెప్పులు విసిరారు. దీంతో గురువారం దాదాపు గంటన్నరపాటు అక్కడి హైటెన్షన్ వాతావరణం నెలకొంది. గాంధీని పోలీసులు అరెస్టు చేసి ఆ తర్వాత విడుదల చేశారు. ఆ తర్వాత సైబరాబాద్ కమిషనరేట్‌కు హరీశ్, కౌశిక్ తరలించారు. ఈ పరిణామంపై కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.. ఇది ప్రభుత్వ దాడి అని అభివర్ణించారు.

# తెలంగాణ నుండి ఫోకస్


తెలుగు దినపత్రిక

శనివారం, సెప్టెంబరు 14, 2024


## ఆర్థికంగా రాణిస్తున్న భారత్

రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిన సంగతి తెలిసిందే. ఈ యుద్ధం చాలా దేశాల ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసింది. కానీ భారత్ మాత్రం ఈ విపత్కర పరిస్థితుల్లోనూ మెరుగ్గా రాణించింది. పలు దేశాలకు అండగా నిలుస్తూ.. ఆర్థికంగా స్థిరంగా కొనసాగుతోంది. ఈ విపత్కర పరిస్థితుల్లో భారత్.. స్థిరంగా ఉండేందుకు ప్రధాన కారణం దౌత్యపరమైన అవగాహన. యూరోపియన్ దేశాలకు రష్యా చమురు సరఫరాను నిలిపివేసిన తర్వాత.. ఇతర వనరులను వెతికే పనిలో పడ్డారు. దీని కారణంగా ప్రపంచ మార్కెట్‌లో చమురు డిమాండ్ విపరీతంగా పెరిగింది. అలాగే చమురు ధరలు కూడా అమాంతం పెరిగాయి. దీని ప్రభావం భారత్‌పై కూడా ప్రత్యక్షంగా పడింది. ద్రవ్యోల్బణం, దిగుమతుల సంక్షోభం ఏర్పడింది. దీనికి కారణంగా భారత్ తన చమురు సరఫరాలో 80 శాతం ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దౌత్యం ద్వారా ఈ విపత్కర పరిస్థితుల్లో నిలదొక్కుకుంది. పాశ్చాత్య దేశాలతో తమ బంధాన్ని సమతుల్యం చేస్తూ భారతదేశం చమురును దిగుమతి చేయడం ప్రారంభించింది. ఫలితంగా ప్రపంచ సంక్షోభం ఉన్నప్పటికీ దేశ ప్రభుత్వం స్థిరంగా ఉంది. రష్యాపై వివిధ దేశాల నుంచి అనేక ఆంక్షలు ఉన్నప్పటికీ, భారతదేశం చౌకగా చమురును కొనుగోలు చేస్తూ వస్తోంది. ఇది భారతదేశ ఆర్థిక కోణాన్ని మరింతగా పెంచింది. దీని వల్ల దేశీయ ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. మరోవైపు రష్యా–ఉక్రెయిన్ యుద్ధం చమురు ధరలపై ప్రధానంగా ప్రభావం చూపింది. దీని కారణంగా చమురు ధరల్లో హెచ్చుతగ్గులు కనిపించాయి. ఈ పరిస్థితి భారతదేశానికి పెద్ద సవాలుగా మారింది. కానీ రష్యా నుంచి తక్కువ ధరకు చమురును కొనుగోలు చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఈ విపత్కర పరిస్థితిని అదుపులో ఉంచింది. దీని వల్లే దేశంలో చమురు ధరలు కంట్రోల్‌లో ఉన్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు బ్రెక్సిట్, కరోనావైరస్, దేశాల మధ్య నెలకొన్న వాణిజ్య కలహాలు సవాళ్లుగా కనిపిస్తున్నప్పటికీ, రానున్న దశాబ్దాల్లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అంచనా. ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభా వృద్ధి రేటుని 26 శాతంగా అంచనా వేసినప్పటికీ, 2050 నాటికి ప్రపంచ మార్కెట్ ప్రస్తుతం ఉన్న స్థాయి కన్నా రెట్టింపు కావచ్చు. ఈ ఎదుగుదలతో పాటు ప్రపంచంలో అనేక మార్పులు కూడా చోటు చేసుకుంటాయి. భవిష్యత్ ఎలా ఉంటుందనే విషయాన్ని కచ్చితంగా చెప్పలేకపోయినప్పటికీ, అత్యధిక మంది ఆర్థిక వేత్తలు మాత్రం నేడు అభివృద్ధి చెందుతున్న మార్కెట్లే రేపటి ఆర్థిక సూపర్ పవర్లనే విషయాన్ని ఏకాభిప్రాయంతో చెబుతున్నారు. ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ (పీడబ్ల్యూసీ) అంతర్జాతీయ సంస్థ విడుదల చేసిన 'ది వరల్డ్ ఇన్ 2050' నివేదిక ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న జాబితాలో ఉన్న 7 దేశాలలో 6 దేశాలు ఇంకో 30 ఏళ్లలో అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేరుతాయని పేర్కొంది. అమెరికా (రెండవ స్థానం నుంచి 3వ స్థానానికి), జపాన్ (4 నుంచి 8వ స్థానానికి) జర్మనీ (5 నుంచి 9 వ స్థానానికి) పడిపోతాయని వ్యాఖ్యానించింది. వియత్నాం, ఫిలిప్పీన్స్, నైజీరియా లాంటి ఆర్థిక వ్యవస్థలు కూడా మరో 30 ఏళ్లలో గణనీయంగా అభివృద్ధి చెందుతాయని ఈ నివేదిక చెప్పింది. అభివృద్ధి పథంలో ఉన్న దేశాలలో గణనీయంగా చోటు చేసుకుంటున్న మార్పులని అక్కడి ప్రజలు స్వీకరిస్తున్న విధానం, , ఆ దేశాల్లో నివసించడం వలన ఉండే లాభాలు, ఎదురవుతున్న సవాళ్ళను అర్థం చేసుకునేందుకు బీబీసీ ఐదు దేశాల పౌరులతో మాట్లాడింది. పర్చేసింగ్ పవర్ పారిటీ (పిపిపి) అనే అంతర్జాతీయ సంస్థ అంచనా వేసిన స్థూల జాతీయ ఉత్పత్తి ప్రకారం, చైనా ఇప్పటికే ప్రపంచంలోనే అత్యంత పెద్ద ఆర్థిక వ్యవస్థగా పరిణమించింది. ఇది ఇప్పటికే ఆర్థికంగా ఎదిగినప్పటికీ, ఈ ఎదుగుదల కేవలం శిఖరానికి ఒక అంచులాంటిదేనని, భవిష్యత్లో ఇది మరింత అభివృద్ధి చెందుతుందని ఆర్థిక వేత్తలు అభిప్రాయపడుతున్నారు. చైనాలో నివసిస్తున్న వారి కళ్ళ ముందే అతి పెద్ద ఆర్థిక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. "గత కొన్నేళ్లుగా నేను నివసిస్తున్న షిజో ఇండస్ట్రియల్ పార్క్ షాపింగ్ మాల్స్, పార్కులు , రెస్టారంట్లు , ట్రాఫిక్ తో నిండిపోయింది. ఇక్కడికి నేను 15 ఏళ్ల క్రితం వచ్చినప్పుడు ఇక్కడ అంతా వ్యవసాయ భూమి ఉండేది ", అని వన్ మినిట్ చైనీస్ బుక్స్ అనే పుస్తకం రాసిన రోవాన్ కోల్ చెప్పారు. "ఇది చైనా లో ప్రతి రోజు జరుగుతున్న కథే. దేశం అంతా శరవేగంగా మారిపోతోంది". ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశాలలో రెండవ స్థానంలో ఉన్న భారత దేశం మరో మూడు దశాబ్దాల్లో ఏటా సగటున 5 శాతం స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) పెరుగుదలతో గణనీయంగా ఆర్థిక అభివృద్ధి సాధించనుందని నివేదిక పేర్కొంది. 2050 కల్లా భారతదేశం, అమెరికాను అధిగమించి ప్రపంచ స్థూల జాతీయ ఉత్పత్తిలో 15 శాతం వాటాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో రెండవ స్థానంలో నిలుస్తుందని అంచనా వేసింది. ఈ అభివృద్ధి ఫలాలు ఇప్పటికే ప్రజలకు చేరడం ప్రారంభమైంది. "20వ శతాబ్దం చివర నుంచి 21వ శతాబ్దం ఆరంభం వరకు నా కళ్ళ ముందు దేశ స్వరూపం మారిపోవడం చూస్తున్నాను" అని టాక్ ట్రావెల్ యాప్ నిర్వాహకుడు సౌరభ్ జిందాల్ అన్నారు. ఆర్థిక రంగంలో చోటు చేసుకున్న మార్పులు ప్రజల జీవన విధానంలో, నగర జీవితంలో, దేశ పౌరుల నడవడిక, అలవాట్లలో అనేక మార్పులు తెచ్చాయని ఆయన వివరించారు. విమాన ప్రయాణాలు చాలా మందికి అందుబాటులోకి రావడమే కాకుండా, చాలామంది ఖరీదైన , విలాసవంతమైన భవనాలలో నివసిస్తున్నారని అన్నారు. అలాగే పలు రాయితీల ద్వారా వినియోగదారులపై ద్రవ్యోల్బణం భారాన్ని తగ్గించింది మోదీ సర్కార్. ఒకవైపు రష్యా–ఉక్రెయిన్ యుద్ధం ఉన్నప్పటికీ.. ప్రధాని మోదీ ఏకాభిప్రాయం.. భారతదేశ ఖ్యాతిని ఆర్థిక సంక్షోభం నుంచి కాపాడటంలో దోహదపడింది. చమురు సరఫరా, ధరల నియంత్రణను అదుపులో ఉంచడం, దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంలో ప్రభుత్వం అద్భుత విజయం సాధించిందనే చెప్పాలి

## ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించేదెప్పుడో...?




మంచిర్యాల, సెప్టెంబరు 13 : ప్రైవేట్ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ (బోధనా రుసుం) విడుదల కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మూడేళ్ళుగా ప్రభుత్వాలు ఫీజు రీయింబర్స్ మెంట్, ఉపకార వేతనాలను విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తు న్నాయి. ప్రభుత్వం అందజేసే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పైనే ఆధారపడి ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు అర్హతగల విద్యార్థులకు ఉచిత విద్యా బోధన చేస్తున్నాయి. ఇందుకుగాను బోధనకు అయ్యే ఖర్చులన్నీ యాజ మాన్యాలు భరిస్తున్నాయి. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేస్తే చేసిన అప్పులతోపాటు తమ ఖర్చులకు ఇబ్బందులు ఉండవని సంవత్సరాల తరబడి వేచి చూస్తున్నాయి. అయినా ప్రభుత్వాల నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆయా కళా శాలల యాజమాన్యాలు ఫీజు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి తెస్తు న్నాయి. ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాగానే తిరిగి డబ్బు వాపసు ఇస్తామని చెబుతున్నాయి. జిల్లాలో 2020–21 నుంచి 2023–24 వరకు మూడు సంవత్సరాల్లో ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ విద్యార్థులు 20 వేల వరకు ఉండగా, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు రూ.40.02 కోట్ల రూపాయల వరకు బకాయిలు పేరుకుపోయాయి. బీసీ సంక్షేమ శాఖ ద్వారా బీసీ విద్యార్థు లకు రావలసిన బకాయిలు రూ.20.86 కోట్లు ఉన్నాయి. ఈ బకాయిలు ఇలా ఉండగానే కొత్తగా చేరుతున్న విద్యార్థులు మళ్లీ దరఖాస్తు చేసుకుం టున్నారు. మైనారిటీ కేటగిరీ కింద ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు రూ.4.81 కోట్లు మంజూరు కావలసి ఉంది. ఎస్సీ సంక్షేమ శాఖలో రూ.8.31 కోట్లు చెల్లించాల్సి ఉంది. ఎస్టీ సంక్షేమ శాఖ ద్వారా రూ.5.85 కోట్ల బకాయిలు ఉన్నాయి. మూడేళ్లుగా ఈ బకాయిలన్నీ పేరుకుపోగా ప్రభుత్వాలు నిధులు విడుదల చేయడం లేదు. దీంతో అధ్యాపకుల వేతనాలు చెల్లించి, కళాశాలలు నడిపించడం కష్టంగా మారిందని ప్రైవేట్ యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. బకాయిల్లో సగ భాగం నిధులు విడుదల అయినట్లు పేర్కొని ఏడాది కావస్తున్నా విద్యార్థుల ఖాతాల్లో మాత్రం ఆ నగదు జమ కాలేదు. దీంతో విద్యార్థులు, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురుతున్నారు. ప్రభుత్వం అందజేసే ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలపై ఆధారపడి జూనియర్, డిగ్రీ విద్యను పూర్తిచేసుకొని సర్టిఫికెట్ తీసుకోవల సిన విద్యార్థులు బకాయిలు చెల్లించాల్సి వస్తోంది.

## మృత్యు మలుపులు!



యాచారం, సెప్టెంబరు 13 : మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లపై ఉన్న మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. కనీసం సూచికబోర్డులు కూడా లేకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరగుతున్నాయి. దీంతో ఆయా రోడ్లలో ప్రయాణించాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. నందివనపర్తి – చిన్నతూండ్ల, చౌదర్‌పల్లి – చిన్నతూండ్ల గ్రామాల మధ్య రోడ్లు మూలమలుపులతో ఇబ్బందికరమంగా మారాయి. చిన్నతూండ్ల నుంచి కందుకూరు మండలం కొలన్‌గూడ గ్రామాల మధ్య నాలుగు చోట్ల మూలమలుపులున్నాయి. ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనాదారులు, కార్లు అతివేగంతో వెళ్తుండడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇటీవల అతివేగంగా వెళ్తున్న ఓ బైక్ మలుపుల వద్ద బోల్తా పడటంతో నలుగురు యువకులు గాయాలపాలయ్యారు. అలాగే కారు, బైక్‌లు త్రుటిలో పెను ప్రమాదం నుంచి బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. నందివనపర్తి నుంచి చిన్నతూండ్ల గ్రామాల మధ్య రెండు చోట్ల, చిన్నతూండ్ల నుంచి చౌదర్‌పల్లి గ్రామాల మధ్య మూడు చోట్ల ప్రమాదకర మలుపులున్నాయి. ఇటీవల చిన్నతూండ్లలో రెండు బైక్‌లు ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.

## మీ పిల్లలకు 'చందమామ' ఇస్తున్నారా?




ఒక అందమైన కానుకను అందుకున్నాను. రమణీయంగా రూపొందించిన, 'సమయ్ పోస్ట్' నుంచి అందిన బంగీ అది. అందులో 14 పుస్తకాలు ఉన్నాయి. 'లోకపు భాగ్య విధాతలు' అయిన బాలల కోసం గుల్జార్ రాసిన కథల పుస్తకాలు అవి. రమ్యమైన బొమ్మలతో అలెన్ షా ఆ కథలకు వన్నెలద్దాడు. జీవన సౌందర్యాన్ని, మూగ వేదనను అనితరసాధ్యంగా తన పాటలలో వర్ణించే, పలికించే కవి గుల్జార్ మన ప్రశస్త బాల సాహిత్య సృజనకారులలో ఒకరని ఎంతమందికి తెలుసు? బహుశా చాలా మందికి తెలియదు. బాలలకోసం 'సమయ్ పోస్ట్' గతంలో ప్రచురించిన పుస్తకాలు కూడా నన్ను సమ్మోగ్ధం చేశాయి. పెద్ద బొమ్మల పుస్తకాలు, పోస్టర్లు, కవితలు ఉన్న కార్డులు, కథల పుస్తకాలు, చిన్న నవలలతో పాటు ప్లూటో, సైకిల్ అనే బాలల పత్రికలను కూడా ఆ సంస్థ ప్రచురిస్తోంది. న్యూఢిల్లీలో ఈ ఏడాది ఆరంభంలో జరిగిన వరల్డ్ బుక్ ఫెయిర్‌లో అవన్నీ అశేష బాల బాలికలు, వారి తల్లిదండ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మేమూ (నా భార్య, నేను) అబ్బురపడ్డాము. అవును, బాల సాహిత్య వికాసం మమ్ములను ముగ్ధులను చేసింది. అప్పటికీ ఇప్పటికీ ఎంత తేడా!. మా పిల్లల బాల్యంలో హిందీ బాల సాహిత్య పుస్తకాలు, నా చిన్నతనంలో మేము చదివిన (బొమ్మల కంటే కథనాలు అధికంగా, ప్రధానంగా ఉండే) అక్బర్ – బీర్బల్, చాచా చౌదరి, తెనాలి రామ, పంచతంత్ర, వెటల్ లేదా అమర్ చిత్ర కథ లాంటి కామిక్స్ కంటే కొద్దిగా, అతికొద్దిగా మాత్రమే మెరుగ్గా ఉండేవి. అప్పుడప్పుడూ తళతళలాడుతుండే అందమైన సోవియట్ పుస్తకాలు లభించినప్పుడు మేము ఎంతగా ఆనందభరితులయ్యే వాళ్లమో! సరే, చందమామ, చంపక్, పరాగ్, లాట్ పాట్ లాంటి మేగజైన్లను విధిగా చదువుతుండేవాళ్లం. కమలా భాసిన్ రాసిన 'మలు భలు'ను మా పిల్లలు అమితంగా ఇష్టపడేవారు. రాత్రిపూట పడుకునే ముందు వారు ఆ కథలను వినడానికి చెవి కోసుకునేవారు. మనోరంజకమైన మహారాష్ట్ర జానపద గాథ ఆధారంగా తూలికా బుక్స్ వారు ప్రచురించిన 'ఇక్కి డొక్కి', కరాడి కథల ఆడియో బుక్స్ వారికి బాగా నచ్చేవి. వివిధ భారతీయ భాషలలోని కథలు కథ బుక్స్ ద్వారా వారిని అలరించేవి. అయినా మేము కొత్త పుస్తకాల కోసం అన్వేషిస్తుండేవాళ్లం. ఈ సందర్భంగా ఒక విషయాన్ని తప్పక చెప్పవలసి ఉంది. మన దేశంలో ప్రచురితమయిన పిల్లల పుస్తకాలలో కథా కథనం, బొమ్మలు, ముద్రణ ప్రమాణాలు ఐరోపా, అమెరికా నుంచి వచ్చే పుస్తకాలతో పోల్చలేనివిగా ఉండేవి. ప్రతి విషయంలోను మన పుస్తకాల నాణ్యత నాసిరకంగా ఉండేదని చెప్పక తప్పదు. ఇది చాలా శోచనీయమైన విషయం. ఎందుకంటే మనకు సమున్నతమైన మౌఖిక, లిఖితపూర్వక కల్పనా కథల, పురా గాథల, కథన కౌశల్య వారసత్వం ఉన్నది. అయినా మన పుస్తకాలు జూలియా డొనాల్డ్ సన్ రాసిన 'ది గ్రఫెలో' తదితర పుస్తకాలకు ఏ మాత్రం సాటిరావు కదా. ఈ సాంస్కృతిక పోరాటంలో హ్యారీ పాటర్ మనలను పూర్తిగా చిత్తు చేసింది. బంగారు కోటలో ఫెలూదా సాహసాలను హాగ్వార్ట్స్‌లోని మంత్ర తంత్రాలు వెనక్కి నెట్టివేశాయి. బాల సాహిత్య గుణ విశేషాలు జాతి జీవన శీలానికి ప్రమాణం అయితే ఆ రీత్యా మన సాహిత్య సృజనాత్మక ప్రస్థానం ప్రశస్తంగా లేదని చెప్పక తప్పదు. రెండు నెలల క్రితం నేను చెన్నైలోని తూలికా బుక్స్ కార్యాలయానికి వెళ్లాను బాల సాహిత్యంలో కొత్త పుంతలకు దోహదం చేసిన సంస్థ అది. బాల సాహిత్యం తీరుతెన్నులలో గుణాత్మకమైన మార్పు వచ్చిందో లేదో తెలుసుకోవడానికే నేను అక్కడకు వెళ్లాను. మార్పులు వచ్చాయి, సందేహం లేదు. ఇక్కిడొక్కి లాంటి తొలి ప్రచురణల సాఫల్య స్ఫూర్తితో తూలికా బుక్స్ తొమ్మిది భారతీయ భాషలలో వందలాది కొత్త పుస్తకాలను ప్రచురించింది, ఇంకా ప్రచురిస్తోంది. భారతీయ బాల సాహిత్యంలో వచ్చిన, వస్తోన్న మార్పులను తూలికా బుక్స్ వ్యవస్థాపకురాలు రాధికా మీనన్ వివరించారు. చెప్పవలసిన విషయమేమిటంటే ఆ మార్పులు ప్రధానంగా ఆంగ్లంలో ప్రచురితమవుతోన్న బాల సాహిత్యంలో మాత్రమే. భారతీయ విలువలు, వాస్తవికతను ప్రతి బింబిస్తూ నూతనత్వం ఉట్టి పడుతున్న ప్రాయోగిక బాల సాహిత్య పుస్తకాలను కొన్ని గ్లోబల్ సంస్థలతో పాటు ఏక్ తార, ఏకలవ్య, ప్రథమ్, కథ, కరాడి టేల్స్, తార, పికెల్ యోక్, డక్ బిల్, టాకింగ్ క్లబ్ మొదలైన చిన్న, స్వతంత్ర సంస్థలు కూడా ప్రచురిస్తున్నాయి. అన్న పుస్తకం ఆ కొత్త ధోరణులను విపులంగా వివరించింది, నిశితంగా విశ్లేషించింది. గత మూడు దశాబ్దాలలో బాల సాహిత్యం సర్వతోముఖంగా విస్తరించింది. రచయితల, చిత్రకారుల, ప్రచురణకర్తల సంఖ్య గణనీయంగా పెరిగింది. పాఠకులూ పెరిగారు. పాఠ్య పుస్తకాలే కాకుండా ఇతర పుస్తకాలనూ కొనగల, చదివే అభిరుచి ఉన్నవారి సంఖ్య పెరుగుతోంది. అలాగే గ్రాఫిక్ నవలలు సహా పలు సాహిత్య ప్రక్రియలలో బాల సాహిత్యం వికసిస్తోంది. పుస్తకాల రూపకల్పన, అనువాదం, ముద్రణలో ప్రమాణాల మెరుగుదల స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే సమయంలో భారతీయ బాలల జనాభా రీత్యా చూస్తే పిల్లల పుస్తకాల ప్రచురణ, వినియోగం వాస్తవ అవసరాల కంటే చాలా చాలా తక్కువగా ఉన్నాయని శైలజా మీనన్, సంధ్యారావు స్పష్టం చేశారు. భారతదేశంలో ప్రచురణ అవుతున్న మొత్తం పుస్తకాలలో (పాఠ్యగ్రంథాలేతర) బాలల పుస్తకాలు కేవలం 1 శాతం మాత్రమే. వాటి ప్రచురణ కర్తలు, వినియోగదారులు ఇప్పటికీ చాలవరకు 'మధ్య', 'ఉన్నత' కులాల పట్టణ భారతీయులే. బాల సాహిత్య జగత్తులో పురోగతి అనేది ఇంగ్లీష్ పుస్తకాలకే పరిమితమైనది. హిందీ ఒక పాక్షిక మినహాయింపు. ఏక్ తార, ఏకలవ్య (చంపక్ మ్యాగజైన్ ప్రచురణకర్త)లు కల్పనా సాహిత్యం, బొమ్మల పుస్తకాలను విరివిగా ప్రచురిస్తున్నాయి. వివిధ భారతీయ భాషలలో తాము ప్రచురిస్తున్న పుస్తకాలలో భాగంగా ప్రథమ్ బుక్స్, కథ, తూలిక మంచి హిందీ పుస్తకాలను అందిస్తున్నాయి. ఇతర భారతీయ భాషలలో గొప్ప బాలసాహిత్య వారసత్వం (గుజరాతీలో గిజూ భాయి బధేకా), ప్రముఖ రచయితలు (బెంగాలీలో సుకుమార్ రే), బాల సాహిత్యోద్యమాలు (కేరళలో కెఎస్ఎస్‌పి) ఉన్నా వర్తమాన బాల సాహిత్య పరిస్థితులు మెరుగ్గా లేవు. స్నేహితులు చెప్పిన దాని ప్రకారం నేనీ అభిప్రాయాన్ని వ్యక్తం చేశాను. ఇది తప్పయితే నేను అమితంగా సంతోషిస్తాను. మొత్తం మీద ఆంగ్లేతర భారతీయ భాషలలో బాల సాహిత్య నవతరంగం చాలా బలహీనంగా ఉన్నదని చెప్పక తప్పదు. నవ తరంగం అన్నానా? అవును, భారతీయ భాషల బాల సాహిత్యంలో ఆ కొత్త కెరటాన్ని ఒక సాంస్కృతిక ఉద్యమంగా సంఘటితం చేసుకోవల్సిన అవసరమున్నది భావి తరాల బాలలకు మంచి భవిష్యత్తును సమకూర్చేందుకు ఇది అత్యవసరం. ఇందుకు మీరు, నేను చేయాల్సిన నాలుగు పనులను కూడా పేర్కొంటాను. ఒకటి తల్లిదండ్రులుగా మనం మన పిల్లలకు పుస్తకాలు కొనాలి. పుట్టినరోజు కానుకలుగా పుస్తకాలను ఇచ్చే అలవాటును పెంచుకోవాలి. భారతీయ పుస్తకాలను కొనుగోలు చేయడానికి ప్రాధాన్యమివ్వాలి. జాతీయవాద భావోద్వేగంతో నేనిది సూచించడం లేదు. తమ పరిసరాలను ప్రతిబింబించే కథలు చదవడానికి, బొమ్మలు చూడడానికి పిల్లలు బాగా ఇష్టపడతారు. కేవలం పుస్తకాలు కొనడంతోనే సరిపోదు. వాటిని పిల్లలకు చదివి వినిపించాలి. పిల్లలు స్వయంగా వాటిని చదివేలా ప్రోత్సహించాలి. వారు తమ 'మాతృభాష'లో పుస్తకాలు చదివేలా చూడాలి. మాతృభాషలో మాత్రమే పిల్లలు చక్కగా నేర్చుకోగలుగుతారు, గ్రహించగలుగుతారు. రెండు సుప్రసిద్ధ రచయితలు తప్పకుండా పిల్లల కోసం మరింత ఎక్కువగా రాయాలి. ఆ రచనలు ఉపదేశాత్మకంగా ఉండకూడదు. నిస్సందేహంగా మన కాలం మహోన్నత హిందీ రచయితలలో ఒకరైన వినోద్ కుమార్ శుక్లా తన దృష్టిని బాల సాహిత్య సృజనపై కేంద్రీకరించారు. ఇతర రచయితలు కూడా ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలి. మూడు%–% భారతీయ భాషలలో బాల సాహిత్య పుస్తకాల ప్రచురణకు 'పౌర సమాజం', ప్రైవేట్ వ్యక్తులు ఉదారంగా తోడ్పడాలి. తద్వారా మాత్రమే నాణ్యమైన పుస్తకాలు రావడానికి భరోసా ఉంటుంది. రచనలో శిక్షణకు కార్యగోష్ఠులు నిర్వహించాలి. రచయితలకు, చిత్రకారులకు ఆర్థిక తోడ్పాటు నందించాలి. సాహిత్య అకాడమీ ప్రశస్త బాల సాహిత్య రచనలకు ఒక పురస్కారాన్ని ఏర్పాటు చేసింది. భారతీయ భాషలలో బాల సాహిత్య రచయితలు, చిత్రకారులు, ఎడిటర్లు, ప్రచురణకర్తలను ప్రోత్సహించేందుకు పలు అవార్డులను నెలకొల్పాల్సిన అవసరం ఉన్నది తమ తమ మాతృభాషలకు ఎంతో ప్రాధాన్యమిచ్చే పంజాబీ, తెలుగు, తమిళ్, బెంగాలీ ప్రవాసులు ఈ విషయంపై శ్రద్ధ చూపాలి. నాలుగు ప్రభుత్వాలు పౌర గ్రంథాలయాలకు నిధులు సమృద్ధిగా సమకూర్చి బాల సాహిత్య పుస్తకాలు పెద్ద ఎత్తున కొనుగోలు చేసేందుకు దోహదం చేయాలి. కర్ణాటకలో గ్రామీణ పౌర గ్రంథాలయాల పునర్జాగృతికి అనుసరిస్తున్న కార్యక్రమాన్ని ఇతర రాష్ట్రాలలో ముఖ్యంగా హిందీ రాష్ట్రాలలో ఆదర్శంగా తీసుకుని పౌర గ్రంథాలయాల సంస్కృతిని పెంపొందించాలి. ఉచిత పాఠ్య పుస్తకాలకు చేస్తున్న వ్యయంలో స్వల్ప మొత్తాన్ని కన్నులపండువైన, ఆనందకరమైన బాల సాహిత్య పుస్తకాలను పాఠశాల గ్రంథాలయాలకు, అంగన్‌వాడీలకు పంపిణీ చేసేందుకు వినియోగిస్తే 'లోకపు భాగ్య విధాతలు' మరింత విజ్ఞానవంతులుగా, శేముషీసంపన్నులుగా వికసిస్తారు.

# అన్ స్టాపబుల్ హైడ్రా



**హైదరాబాద్ :** రోజురోజుకు విమర్శలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం, అధికారులపై ఒత్తిడి అంతకన్నా పెరుగుతోంది. ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ అంతకన్నా ఎక్కువవుతుంది. మరి హైడ్రా కంటిన్యూ అవుతుందా ? ఇక అటకెక్కిస్తారా? అనేవే ప్రశ్నలు. వీటిపైనే తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో తెగ ప్రచారం జరుగుతోంది. మరి తర్వాత జరగబోయేది ఏంటి?శషభిషలు లేవు.. అంతా క్రిస్టల్ క్లియర్. బతిలాడినా.. వేడుకున్నా.. భయపెట్టినా.. బెదిరించినా.. తగ్గేదేలే.. వెనకడుగు వేసేదేలే. ఏ లక్ష్యంతో అయితే హైడ్రాను ప్రారంభించామో.. ఆ లక్ష్యం నెరవేరే వరకు ముందుకు సాగడమే తప్ప.. వెనకడుగు వేసేది లేదు. ఇందులో మీకు ఎలాంటి డౌట్స్ అవసరం లేదు. ఇలా ఉన్నది ఉన్నట్టు.. ముఖం మీద కొట్టినట్టు చెప్తేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. హైడ్రా ఇక నుంచి ముందుకే వెళ్తుంది తప్ప.. ఆగిపోవడం అనే ప్రశ్నే లేదంటున్నారు.కాస్త బాధగా.. మరికాస్త నష్టం చేకూర్చినా.. కొందరికి నష్టం జరిగినా.. హైడ్రా దూకుడుగా ఉండాల్సిందే. ఎందుకంటే హైడ్రా దూకుడుగా ఉంటేనే.. చెరువులను చెర పట్టిన వారి పీడ విరగడవుతుంది. భూములు ఫ్రీ అవుతాయి. వారి ప్రవాహానికి ఎలాంటి అడ్డు అదుపు ఉండదు. లేదంటే ఇప్పుడు జరుగుతున్న ఉపద్రవాలను చూస్తూనే ఉన్నాం కదా. ఇదే విషయాన్ని చెబుతున్నారు సీఎం రేవంత్.కొన్ని రోజులుగా ఓ చర్చ నడుస్తోంది. ఇక హైడ్రా పని అయిపోయింది.. దాన్ని మెల్లిమెల్లిగా నిర్వీర్యం చేస్తారని, కానీ వారి అనుమానాలన్నీ ఇప్పటికే పటాపంచలయ్యి ఉంటాయి. దీనికి కొనసాగింపుగా మరికొన్ని డిటెయిల్స్ రిలీజ్ చేసింది హైడ్రా. ఇప్పటి వరకు 23 ప్రాంతాల్లో ఆక్రమణలను కూల్చేశామని చెప్పింది హైడ్రా. అంతేకాదు.. మొత్తం 262 అక్రమ కట్టడాలను నేలమట్టం చేసి.. 111 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. కాబట్టి.. పని ఎక్కడా ఆగలేదు. అయితే రేవంత్ ఆలోచన హైడ్రాతో ఆగిందా?నిజానికి మూసీ నది సుందరీకరణపై అధికారంలోకి వచ్చినప్పుడే ఫోకస్ చేశారు సీఎం రేవంత్. లండన్‌లోని థేమ్స్ నది తరహాలో మూసీని డెవలప్ చేయాలనుకుంటున్నారు. ఇప్పటికే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. ఇప్పుడు అదే విషయాన్ని మరోసారి గుర్తు చేస్తున్నారు రేవంత్.ఆక్రమణల విషయంలో జాలి, దయ అవసరం లేదంటున్నారు రేవంత్. ఎందుకంటే.. ఒక్కసారి కాంప్రమైజ్ అయితే అసలు లక్ష్యం నీరుగారిపోతుంది. అందుకే డైరెక్ట్‌గా హెచ్చరిస్తున్నారు. మీ అక్రమ నిర్మాణాలను మీరే కూల్చేయాలి. లేదంటే మేమే వచ్చి కూల్చేస్తామంటున్నారు. ఇది హైడ్రా విషయంలో ఇచ్చిన క్లారిటీ. ఇక మూసీ చుట్టుపక్కల ఉన్న నిర్మాణాల విషయంలో మాత్రం ఆయన కాస్త జాలి చూపించారు. మూసీ పరివాహక ప్రాంతాల్లో గుడిసెలు వేసుకున్నవారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టిస్తామన్నారు. నిజానికి చాలా మంది మూసీ పరివాహక ప్రాంతంలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారు. అందుకే వారి సౌలభ్యం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు.ఆక్రమణల విషయంలో అష్టదిగ్బంధనం చేస్తున్నారు సీఎం రేవంత్. ఆక్రమణలు కూల్చేస్తున్నారు. కొత్త నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదు. ఇదే సమయంలో.. ఈ ఆక్రమణలకు వంతపాడిన వారి భరతం కూడా పడుతున్నారు. అంతేకాదు హైడ్రాను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు మొదలయ్యాయి. హైడ్రాకు ప్రత్యేకంగా పోలీస్ అధికారులను కేటాయించారు. 15 మంది సీఐ స్థాయి అధికారులు. 8 మంది ఎస్ఐ స్థాయి అధికారులు ఇప్పుడు హైడ్రా కోసం పనిచేయనున్నారు. కాబట్టి.. అన్‌స్టాపబుల్‌గా హైడ్రా ముందుకు వెళ్లడమే కానీ.. ఆగే సవాలే లేదు.

# పిల్లలు వద్దంటున్న రష్యన్స్

**మాస్కో :** ఇప్పటి వరకు రెండు ప్రపంచ యుద్ధాలు జరిగాయి. రెండు వర్గాలుగా విడిపోయిన ప్రపంచ దేశాలు ఈ యుద్ధంలో పాల్గొన్నాయి. కొన్ని దేశాలు పరోక్షంగా మద్దతు తెలిపాయి. కొన్ని దేశాలు తటస్థంగా ఉన్నాయి. యుద్ధాల కారణంగా చాలా దేశాలు తీవ్రంగా నష్టపోయాయి. ఈ నేపథ్యంలో మూడో ప్రపంచ యుద్ధం అంటేనే భయపడుతున్నాయి. అయినా సంపన్న దేశాలైన అమెరికా, రష్యా సైనిక చర్యల పేరిట యుద్ధాలు చేస్తున్నాయి. గతంలో అమెరికా ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో తమ సైన్యాన్ని రంగంలోకి దింపి ఆ దేశాలను తమ అధీనంలోకి తెచ్చుకుంది. ఇక రెండేళ్లుగా రష్యా కూడా ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తోంది. మరోవైపు ఉక్రెయిన్‌కు అమెరికా సాయం అందిస్తోంది. దీంతో ఈ యుద్ధం సుధీర్ఘంగా సాగుతోంది. శక్తివంతమైన రష్యాను చిన్న దేశమైన ఉక్రెయిన్ అమెరికా సాయంతో దీటుగా ఎదుర్కొంటోంది. ఈ యుద్ధ ప్రభావంతో రెండువైపులా తీవ్ర నష్టం జరగుతోంది. ఉక్రెయిన్ ఇప్పటికే తీవ్రంగా దెబ్బతిన్నది. అయినా రష్యాకు తలొగ్గేది లేదంటున్నారు ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ. ఇక ఉక్రెయిన్ కూడా రష్యాపై అమెరికా అందించిన ఆయుధాలతో దాడులు చేస్తోంది. ఫలితంగా రష్యావైపు కూడా ఆస్తి, ప్రాణ నష్టం జరుగుతోంది. ఇది రష్యా వాసులను ఆందోళనకు గురిచేస్తోంది. మానసికంగా ఆందోళనకు గురిచేస్తోంది.యుద్ధ ప్రభావంతో రష్యా అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. తాజాగా కొత్త చిక్కులు వచ్చిపడుతున్నాయి. రష్యాలో జనన? మరణాల్లో అంతరం భారీగా పెరుగుతున్నట్లు తాజాగా విడుదలైన అధికారిక డేటా వెల్లడించింది. ఇందులో వెల్లడించిన గణాంకాల ప్రకారం రష్యాలో ఈ ఏడాదిలో జూన్ వరకు 5,99,600 మంది పిల్లలు జన్మించారు. 2023 జూన్‌లో పోలిస్తే దాదాపు 16 వేల మంది పిల్లలు తక్కువగా పుట్టారు. 2024 జూన్‌లో లక్ష కంటే తక్కువ మంది శిశువులు జన్మించారు. దీంతో నవజాత శిశువుల సంఖ్య 6 శాతం తగ్గినట్లుగా ఇటీవల రష్యన్ మీడియా తెలిపింది. 1999 నుంచి జననాల రేటులో తగ్గుదల కనిపిస్తున్నట్లుగా నివేదిక పేర్కొంటోంది.ఇక 2024 జనవరి నుంచి జూన్ మధ్య 3,25,100 మరణాలు నమోదయ్యాయని, గత ఏడాదితో పోలిస్తే ఇవి 49 వేలు అధికమని పేర్కొంది. రష్యాకు వచ్చిన



వలసదారుల జనాభా 20.1 శాతం ఉండటంతో ఈ క్షీణత కొంతవరకు భర్తీ అయినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. దేశంలో తక్కువ జననాలు నమోదవడాన్ని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ ఓ విపత్తుగా అభివర్ణించారు. ఇటీవల రష్యా దిగువ సభ డూమాలోని కుటుంబాల రక్షణ కమిటీ అధిపతి నినా ఒస్టానినా మాట్లాడుతూ జననాల రేటు తగ్గుదలపై ఆందోళన వ్యక్తంచేశారు. దీనికోసం 'ప్రత్యేక జనాభా ఆపరేషన్' చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.జనన రేటు పెంచేందుకు సోవియట్ కాలంలో అమల్లో ఉన్న పథకాన్ని అధ్యక్షుడు పుతిన్ మళ్లీ పునరుద్ధరించారు. 10, అంతకంటే ఎక్కువమంది పిల్లల్ని కనే మహిళలకు మిలియన్ రూబెల్స్ (భారత కరెన్సీలో దాదాపు రూ.13 లక్షలకు పైన) నజరానా, 'మదర్ హీరోయిన్' అవార్డును ఇస్తామని రష్యా ప్రభుత్వం ప్రకటించింది. అయితే 10వ బిడ్డ మొదటి పుట్టినరోజు నాడు ఈ నగదు చెల్లిస్తామని పేర్కొంది. అప్పటికి మిగతా 9 మంది పిల్లలు జీవించి ఉండాలని షరతు పెట్టారు. ఈ అవార్డుకు సంబంధించి అప్పట్లో రష్యా మీడియాలో పలు కథనాలు వెలువరించాయి. అయినా జనాభాలో పెరుగుదల కనిపించకపోవడంతో ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. రష్యా?ఉక్రెయిన్ యుద్ధం కారణంగా భారీగా సైనికులు, ప్రజలు ప్రాణాలు కోల్పోతుండటంతో జనన?మరణాల్లో అంతరం భారీగా పెరుగుతుందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య మొదలు పెట్టిన నాటినుంచి వేలాది మంది క్రెమ్లిన్ సైనికులు మరణించినట్లు అంతర్జాతీయ అధ్యయనాలు పేర్కొన్నాయి.

# టెన్త్ పరీక్షలపై రాని క్లారిటీ



**హైదరాబాద్ :** ఓవైపు పదో తరగతి పరీక్షలు దగ్గరపడుతున్నాయి. మరోవైపు పరీక్షల విధానంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు టెన్షన్ పడుతున్నారు. పరీక్షలు ఏ ఫార్మాట్‌లో ఉంటాయి.. విద్యార్థులను ఎలా సన్నద్ధం చేయాలని టీచర్లు ఆందోళన చెందుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో పదో తరగతి ప్రశ్నాపత్రం సరళి ఎలా ఉంటుందో తెలియక.. ఇటు ఉపాధ్యాయులు.. అటు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాన్ని బట్టి విద్యార్థులను సన్నద్ధం చేయాల్సి ఉంటుందని టీచర్లు వివరిస్తున్నారు. పాఠశాల స్థాయిలో కూడా పరీక్షలు నిర్వహించాలని చెబుతున్నారు.గతంలో ఆరు సబ్జెక్టులకు గానూ.. 11 పేపర్లు ఉండేవి. ఒక్క హిందీ మినహా.. మిగిలిన అన్నింటికి రెండేసి పేపర్లు ఉండేవి. పరీక్షలు 11 రోజులు జరిగేవి. దీని కారణంగా విద్యార్థుల పై ఒత్తిడి పెరుగుతోందని భావించిన ప్రభుత్వం.. ఒక్కో సబ్జెక్టుకు ఒక్కో పేపర్ మాత్రమే ఉండేలా నిర్ణయం తీసుకుంది. దీంతో పరీక్షలు ఆరు రోజుల్లో ముగిసేవి.అయితే.. ఒక్కో సబ్జెక్టుకు ఒక్కో పేపర్ ఉండేలా తీసుకున్న నిర్ణయం పర్మినెంట్ కాదు. కేవలం 2022- 23, 2023 -24 విద్యా సంవత్సరానికి మాత్రమేనని ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీంతో 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎలా పరీక్షలు నిర్వహించాలన్న దానిపై ఇప్పటికీ స్పష్టత లేదు. గత విధానాన్నే కొనసాగిస్తారా.. కొత్త విధానాన్ని ప్రవేశపెడతారా అన్న అంశం ఇంకా పెండింగ్‌లోనే ఉందిప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి నిర్ణయం తీసుకోవాలని.. ఎస్సీఈఆర్టీ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వారు ప్రతిపాదనలు పంపి నెల రోజులు కావొస్తున్నా.. ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో విద్యార్థులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అయోమయంలో ఉన్నారు. ప్రభుత్వం నిర్ణయం చెబితే.. దాని ప్రకారం విద్యార్థులను సన్నద్ధం చేస్తామని చెబుతున్నారు.గతేడాది వరకూ.. వ్యాసరూప ప్రశ్నం 6 ఇచ్చేవారు. వాటిల్లో నాలుగింటికి సమాధానాలు రాయాలి. వాటికి 24 మార్కులు ఉండేవి. లఘు ప్రశ్నలు 6 ఉండేవి. ఆరింటికి సమాధానం రాయాలి. వాటికి 24 మార్కులు ఉండేవి. షార్ట్ క్వశ్చన్స్ కూడా 66 ఉండేవి. ఆరింటికి సమాధానాలు రాయాలి. వాటికి 12 మార్కులు ఉండేవి. మల్టిపుల్ ఛాయిస్ కింద 20 ప్రశ్నలు అడిగేవారు. వాటికి ఒక్కో మార్కు చొప్పున 20 మార్కులు ఉండేవి. మొత్తం 80 మార్కులకు ప్రశ్నాపత్రం ఉండేది.అయితే.. ప్రస్తుత విద్యా సంవత్సరానికి ప్రభుత్వం ఎలాంటి పేపర్‌ను డిజైన్ చేస్తుందో తెలియడం లేదని అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగానే గందరగోళ పరిస్థితి నెలకొందని అంటున్నారు. ప్రభుత్వం తొందరగా నిర్ణయం ప్రకటిస్తే.. దానికి తగ్గట్టు విద్యార్థులను సన్నద్దం చేయొచ్చని చెబుతున్నారు.

# వలస ఎమ్మెల్యేలల్లో వణుకు



**వరంగల్ :** హైకోర్టు ఆదేశాలతో తెలంగాణలో పొలిటికల్ హీట్ ఒక్కసారిగా పెరిగిపోయింది. పార్టీ ఫిరాయించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలనే హైకోర్టు ఆదేశాలు?. వలస ఎమ్మెల్యేల్లో గుబులు రేకెత్తిస్తున్నాయి. గత ప్రభుత్వంలో కాలయాపన జరిగినట్లు.. ఇప్పుడు కూడా పదవీకాలం పూర్తయ్యేవరకు గడిపేయొచ్చని భావించిన ఎమ్మెల్యేలకు హైకోర్టు తీర్పుతో ఎదురుదెబ్బ తగిలినట్లైంది. వేటు కత్తి వేలాడుతుండటం? చట్ట ప్రకారం స్పీకర్ నిర్ణయం తీసుకుంటే? మూడు అసెంబ్లీ స్థానాలకు ఆరు నెలల్లోనే ఉప ఎన్నిక అనివార్యమయ్యే పరిస్థితులే కనిపిస్తున్నాయి. ఐతే స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది సస్పెన్స్‌గా మారగా, హైకోర్టు తీర్పుతో పర్యావసానాలపై మిగిలిన ఏడుగురు వలస ఎమ్మెల్యేలు టెన్షన్ పడుతున్నట్లు చెబుతున్నారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకొని ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేయాలని చూసిన కాంగ్రెస్ పార్టీ లక్ష్యం నెరవేరలేదు. ఇప్పుడు తాజాగా హైకోర్టు ఇచ్చిన డైరెక్షన్ అధికార పార్టీకి ఝలక్ ఇచ్చినట్లైందంటున్నారు. బీఆర్ఎస్ నుంచి మొత్తం 26 మందిని కాంగ్రెస్‌లోకి చేర్చుకోవాలని ప్రభుత్వ పెద్దలు ప్లాన్ చేయగా, ప్రస్తుతానికి 10 మంది మాత్రమే హస్తం గూటికి చేరారు. ఐతే వీరిలో ముగ్గురిపై తక్షణం చర్యలు తీసుకోవాలని గతంలోనే స్పీకర్‌కు, ఆ తర్వాత హైకోర్టుకు నివేదించింది బీఆర్ఎస్. అనర్హత వేటు వేయడంలో తాత్సారం చేస్తున్న స్పీకర్ తక్షణం నిర్ణయం తీసుకోవాలని ఆదేశించాల్సిందిగా కోరుతూ హైకోర్టుకు వెళ్లింది బీఆర్ఎస్.ఆ పార్టీ అనుకున్నట్లే అనర్హత వేటుపై తీసుకోబోయే చర్యలకు సంబంధించి షెడ్యూల్ రూపొందించి నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలంటూ అసెంబ్లీ కార్యదర్శికి కోర్టు ఆదేశాలు ఇవ్వడంతో కాంగ్రెస్ పెద్దలు కంగుతిన్నారు. పార్టీ మారిన ఈ ముగ్గురు ఎమ్మెల్యేలను ఎలా కాపాడుకోవాలనే వ్యూహ రచన చేస్తున్నారు. మరోవైపు కారు దిగిన మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు ఏ రకమైన భరోసా ఇవ్వాలన్నదానిపై అధికార పార్టీ పెద్దలు మల్లగుల్లాలు పడుతున్నారట.ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి 10 మంది కాంగ్రెస్‌లోకి జంప్ చేయగా, వీరిలో ముగ్గురిపై ఏదో ఒక నిర్ణయం వెల్లడించాలని స్పీకర్‌ను ఆదేశించింది హైకోర్టు. దీంతో ఈ ముగ్గురితోపాటు మిగిలిన ఏడుగురు టెన్షన్ పడుతున్నారని అంటున్నారు. స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్లమెంట్ ఎన్నికలకు ముందే కాంగ్రెస్ లో చేరారు. కడియం శ్రీహరి కుమార్తెకు వరంగల్ పార్లమెంట్ టికెట్ ఇప్పించుకోగా, దానం నాగేందర్ ఏకంగా సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి దొరికిపోయారు. అటు తెల్లం వెంకట్రావు సైతం లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తరఫున ప్రచారం నిర్వహించారు. దీంతో ఈ ముగ్గురిని టార్గెట్ చేసింది గులాబీదళం. వీరిపై కోర్టును ఆశ్రయించి.. అనర్హత వేటు వేయించేందుకు వాదనలు విన్పించింది బీఆర్ఎస్. దీంతో నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలనే రకంగా డైరెక్షన్ ఇచ్చింది హైకోర్టు.ఇంకా డివిజన్ బెంచ్ కు వెళ్లేందుకు ? సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు సైతం ఎమ్మెల్యేలకు అవకాశం ఉన్నా? అది పెద్దగా ఉపయోగ ఉండకపోవచ్చనే వాదనే విన్పిస్తోంది. గతంలో మహారాష్ట్ర ఎమ్మెల్యేల విషయంలో ఇదే రకంగా మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు సైతం డైరెక్షన్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు న్యాయనిపుణులు. దీంతో ఈ ముగ్గురిపై వేటు ఖాయమని.. ఉప ఎన్నికలు తప్పవనే చర్చ జోరుగా సాగుతోంది. అదే జరిగితే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు చెరో స్థానాన్ని గెలుచుకునే అవకాశాలున్నాయనే ఊహాగానాలు సాగుతున్నాయి.ఇదిలా ఉంటే మిగిలిన ఏడుగురిపై మాత్రం బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఎవరికి వారే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి ఆధారాలను బీఆర్ఎస్ కు చిక్కకుండా జాగ్రత్త పడుతున్నారు ఫిరాయింపు ఎమ్మెల్యేలు? బహిరంగంగా ఎక్కడా కాంగ్రెస్ కు మద్దతు పలికినట్లు కనపడకుండా? ప్రభుత్వాన్ని భుజాన మోస్తున్నారు. ఈ ముగ్గురిలో ఏ ఒక్కరిపై వేటు పడినా, మిగిలిన వారందరూ అదే శిక్షను ఎదుర్కోవాల్సి వుంటుంది. ఈ పరిస్థితుల్లో ఎవరు బలైపోతారోనని పార్టీ మారిన ఎమ్మెల్యేలు భయపడుతున్నట్లు చెబుతున్నారు.వేటు నుంచి తప్పించుకోవాలంటే ముందుగా రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళ్లడం ఒక్కటే ఎమ్మెల్యేలకు ప్రత్యామ్నాయంగా చెబుతున్నారు. ఐతే పార్టీ మారిన 10 మందిలో ఒకరిద్దరికి తప్ప మిగిలిన నేతలు అందరికీ నియోజకవర్గంలో పరిస్థితులు అంత సానుకూలంగా లేవంటున్నారు. దాదాపు అందరూ కాంగ్రెస్ క్యాడర్ నుంచి సహాయ నిరాకరణ ఎదుర్కొంటుండటం వల్ల తమ పరిస్థితి ముందు నుయ్యి.. వెనక గొయ్యి అన్నట్లు తయారైందని నిర్వేదం వ్యక్తం చేస్తున్నారు ఎమ్మెల్యేలు. జంపింగ్ ఎమ్మెల్యేల్లో దాదాపు అందరూ వ్యతిరేకత ఎదుర్కొంటుండం వల్ల ఉప ఎన్నికలను ఎదుర్కొనే విషయంపై తర్జనభర్జన సాగుతోంది.గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డికి ఇన్‌చార్జి సరితా తిరుపతయ్యతోను, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితోనూ విభేదాలు కంటిన్యూ అవుతున్నాయి. అదే విధంగా చేవెళ్లలో ఎమ్మెల్యే యాదయ్యకు, కాంగ్రెస్ నేత భీం భరత్ కు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉంది. ఇక మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డితో మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డికి పొసగడం లేదు. దీనికితోడు ఇప్పుడు అనర్హత కత్తి వేలాడుతుండటం వల్ల? ఈ క్లిష్ట పరిస్థితి నుంచి ఎలా బయటపడాలనేదే జంపింగ్ ఎమ్మెల్యేలకు పెద్ద టాస్క్‌గా మారిందంటున్నారు.

# నేడు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి

## -ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**పెద్దపల్లి :** పెద్దపల్లి నియోజకవర్గంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, పలువురు ప్రజా ప్రతినిధులు పర్యటించి నియోజకవర్గంలో పలు మండలాలతోపాటు పెద్దపల్లిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి శనివారం రానున్నారని ఎమ్మెల్యే చింత కుంట విజయరామణారావు తెలిపారు. ఆయన సందర్భంగా స్థల ఏర్పాట్లను అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో 132/33 కె.వి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన, పెద్దపల్లి పట్టణంలో వ్యవసాయ మార్కెట్లో విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన అలాగే పెద్దపల్లి ఎస్టి కాలనీలో భూమి పూజ అనంతరం పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్, రంగాపూర్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయం ఆవరణలో పలు అభివృద్ధి పనులతో పాటు అమృత్ 2.0 కింద త్రాగు నీటి పథకం టియూఎఫ్ ఐడీసీ కింద పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పలువురు మంత్రులు శంకుస్థాపనలు చేస్తారన్నారు అనంతరం



పెద్దపల్లి జెండా చౌరస్తా దగ్గర జరిగే పబ్లిక్ మీటింగ్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి బైపాస్ రోడ్డు, బస్సు డిపో ఏర్పాటు చేస్తామన్నారు. మంత్రుల పర్యటనలను నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అస్సాంలో ఆన్ లైన్ స్కామ్

**గౌహతి :** అస్సాంలో ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ కుంభకోణం తీవ్ర సంచలనంగా మారింది. పెట్టిన పెట్టుబడిని అతి త్వరలో రెట్టింపు చేస్తామని నమ్మించిన కొందరు మోసగాళ్లు.. ప్రజలను భారీగా స్టాక్‌మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తామని చెప్పి కోట్ల రూపాయలను సేకరించారు. 2నెలల్లో పెట్టిన పెట్టుబడిపై 30 శాతం లాభం వస్తుందని చెప్పి.. జనాన్ని నమ్మించారు. ఇక ఈ ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్ కాస్తా.. అస్సాం సినిమా ఇండస్ట్రీలోకి వ్యాపించగా.. ఓ హీరోయిన్, ఆమె భర్తతోపాటు మరికొందరి పేర్లు కూడా ఈ కేసులో బయటికి వచ్చాయి. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న వ్యక్తిని అరెస్ట్ చేసి విచారణ జరపగా.. వీరి పేర్లు బయటికి వచ్చాయి. దీంతో వారిని విచారణకు పిలిచినా రాకపోవడంతో తాజాగా అరెస్ట్ చేశారు.అస్సాం నటి సుమి బోరా, ఆమె భర్త తార్కిక్ బోరాను తాజాగా అస్సాం స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న విశాల్ ఫుకాన్‌ను ఇప్పటికే అరెస్ట్ చేసిన పోలీసులు.. అతడు ఇచ్చిన సమాచారం ఆధారంగానే సుమి బోరా, తార్కిక్ బోరాలు విచారణకు హాజరు కావాలని పోలీసులు నోటీసులు ఇచ్చినా.. వారు స్పందించలేదు. దీంతో వారిపై కోర్టు లుకౌట్ నోటీసులు జారీ చేయగా.. రంగంలోకి దిగిన పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్ స్టాక్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే 60 రోజుల్లో 30 శాతం రాబడి వస్తుందని ప్రజలను నమ్మించి విశాల్ ఫుకాన్ కోట్ల రూపాయలను కూడబెట్టాడు. వాటితో 4 నకిలీ సంస్థలను ప్రారంభించి.. అస్సాం చిత్ర పరిశ్రమలో పెట్టుబడులు పెట్టి భారీగా ఆస్తులను కూడబెట్టాడు.అస్సాంలో ఇటీవల రూ.2 వేల కోట్ల కుంభకోణాన్ని పోలీసులు గుట్టు రట్టు చేశారు. స్టాక్‌మార్కెట్ ఇన్వెస్ట్‌మెంట్ల పేరుతో భారీగా డబ్బులు సేకరించినట్లు



గుర్తించారు. ఈ క్రమంలోనే అరెస్ట్‌కు ముందు సుమి బోరా ఓ వీడియోను రిలీజ్ చేశారు. తన పరువుకు నష్టం కలిగించేలా తన కుటుంబంపై వార్తలు వస్తుండటంతో తాను పోలీసుల ముందు లొంగిపోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కేసులో విచారణకు తాను సహకరించాలని అనుకుంటున్నట్లు పేర్కొన్నారు.తాను ఎక్కడికీ పారిపోలేదని.. తాము పరారీలో ఉన్నట్లు మీడియాలో వస్తున్న వార్తలు, తమకు ఎదురైన వేధింపుల కారణంగానే తాము దూరంగా ఉన్నట్లు చెప్పారు. అయితే తాము పారిపోయామని వస్తున్న వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆ వీడియోలో చెప్పారు. ఈ వీడియో విడుదల చేసిన తర్వాతి రోజే అస్సాం పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకోవడం గమనార్హం. ఇదిలా ఉంటే.. ఈ ఆన్‌లైన్ స్టాక్ మార్కెట్ స్కామ్ విలువ రూ.22 వేల కోట్లు అని మొదట మీడియాలో రాగా.. ఆ తర్వాత ఆ మొత్తం రూ. 2వేల కోట్లు అని పేర్కొన్నాయి

## పోలవరం డయాఫ్రం దెబ్బతినడం బాధాకరం



**విజయవాడ :** బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఉపాధ్యాయులు, మేధావులు, విద్యావంతులతో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి శుక్రవారం సమావేశమయ్యారు. పురందేశ్వరి మాట్లాడుతూ దేశం లోనిఅన్ని వర్గాల ప్రజలు మేలు చేయడమే బీజేపీ విధానం. ప్రధాని మోడీ సారధ్యంలో దేశ ప్రజల సంతోషంగా ఉన్నారు. 370 ఆర్టికల్ రద్దు, ట్రిపుల్ తలాక్, వక్ఫ్ బోర్డు కు మార్పులు చేర్పులు వంటి అంశాలను ధైర్యంగా మోడీ అమలు చేశారని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏపీ అభివృద్ధి కి కూడా ప్రాధాన్యత ఇస్తుంది. ఏపీకి అన్యాయం చేయాలనే ఆలోచన బీజేపీకి ఎప్పుడూ లేదు. అమరావతి రాజధాని అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. 2500కోట్లు నేరుగా నిధులు కూడా గతంలో మంజూరు చేసింది. అవుటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి 20వేల కోట్లు డిపిఆర్ ఓకే చేశారు. ఇంటర్నెల్స్ రోడ్ల విస్తరణకు గడ్కరీ ఆమోదం తెలిపారు. అమరావతి ఏపీ రాజధాని కాబట్టే కేంద్రం కూడా ప్రాధాన్యత ఇచ్చింది. రైల్వే జోన్ విషయంలో గత ప్రభుత్వం అనుకూలమైన ప్రదేశం ఇవ్వలేదు. ఆ స్థలం మార్చాలని కోరినా గత ప్రభుత్వం స్పందించలేదు. పోలవరం విషయంలో తెలిసీ తెలియని పరిస్థితులు కొన్ని ఉత్పన్నం అయ్యాయి. నిర్మాణం అయిన డయా ఫ్రం వాల్ దెబ్బ తినడం బాధాకరం. నీటి నిల్వకు ఆ ప్రాజెక్టు నిలిచే పరిస్థితి లేదు. ఇప్పుడు డయా ఫ్రం వాల్ నిర్మాణానికి 990కోట్లు కేంద్రం ఇస్తుంది. ఏపీ అభివృద్ధి కోసం బీజేపీ వేల కోట్ల నిధులు కేటాయించిందని అన్నారు. కూటమి ప్రభుత్వం సారధ్యంలో అమరావతి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడం ఖాయమని అన్నారు. ఈ సమావేశంలో టీచర్స్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు అనంతరం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) పురంధేశ్వరికి వినతి పత్రం సమర్పించారు.

# కడప జిల్లా ఎర్ర చందనం స్మగ్లర్ల అడ్డా




**కడప :** కడప జిల్లాలో మూడు లక్షల హెక్టార్ల అటవీ ప్రాంతముంది. అందులో రెండు లక్షల హెక్టార్లలో ఎర్ర చందనం విస్తరించి ఉన్నది. దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు అత్యంత అరుదైన, విలువైన ఎర్ర చందనం జిల్లా అటవీ విస్తీర్ణంలో మూడువ వంతు విస్తరించి ఉన్నదని. అందులోనూ లంకమల, పాలకొండలు, శేషాచలం అడవులు మూడు అటవీ ప్రాంతాలూ కడప జిల్లాలో ఉన్నాయి. ఇక్కడ దొరికే ఎర్రచందనంపైనే స్మగ్లర్ల కన్ను. ఎంతో మంది అక్రమార్కులు విలువైన ఎర్ర చందనాన్ని ఎత్తుకెళ్లిపోతున్నారు. కడప జిల్లా పోలీస్ శాఖ, అటవీశాఖ సిబ్బంది, విజిలెన్స్ తనిఖీల్లో ప్రతి రోజూ ఎర్ర చందనం అక్రమ రవాణా పట్టుబడుతూనే ఉన్నది. అయినా రోజూ స్మగ్లింగ్ మాత్రం ఆగడం లేదు. స్మగ్లర్లు కొత్త పుంతలు తొక్కుతున్నారు. విజిలెన్స్ శాఖ అధికారులు జరిపిన తనిఖీల్లో స్మగ్లర్ల ఎత్తుగడలు వెలుగు చూస్తున్నాయి. మూడు నెలల క్రితం పోలీస్ సిబ్బంది ట్రాన్స్‌పోర్ట్ కారులను అద్దెకు తీసుకుని స్మగ్లర్లకు అప్పచెప్పి ఎర్రచందనం రవాణాకు సహకరించిన వైనం బయటపడింది. రెండు నెలల క్రితం అటవీశాఖకు సంబంధించిన కొంత మంది వాచర్లు అటవీ సంపదకు కాపలాగా ఉండాల్సింది పోయి హాయిగా ఎర్రచందనం దుంగలను రవాణా చేస్తూ దొరికిపోయారు. ఉమ్మడి కడప జిల్లాలోని మైదుకూరు, బద్వేలు, రైల్వే కోడూరు, రాజంపేట ప్రాంతాల్లోని అటవీ భాగంలో ఎర్ర చందనం ఎక్కువగా ఉన్నది. లంకమల, పాలకొండలు, నల్లమల శేషాచలం అడవులు ఇవన్నీ కూడా కడప పరిసర ప్రాంతాలు కావడంతో ఈ నియోజకవర్గాల్లోని పోలీసులు, అటవీశాఖ సిబ్బందికి ఇదే ఆదాయ వనరుగా మారిపోయింది. స్మగ్లర్లతో చేతులు కలిపి హాయిగా అక్రమ దందా కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయి. కడప జిల్లాలో 9 ఫారెస్ట్ రేంజ్‌లు ఉన్నాయి. కడప, సిద్ధవటం, ఒంటిమిట్ట, బద్వేలు, ప్రొద్దుటూరు, ముద్దనూరు, వనిపెంట, పోరుమామిళ్ల, వేంపల్లెలో ఫారెస్ట్ రేంజ్‌లున్నాయి. ఎర్ర చందనం పరిరక్షణకు ఇద్దరు సబ్ డీఎఫ్‌వోలు ఉంటారు. స్క్వాడ్ డివిజన్ కూడా ఉంటుంది. ఎర్ర చందనాన్ని పరిరక్షించేందుకు 2వందలకు పైగా అటవీ సిబ్బంది పని చేస్తుంటారు. ఇవిగాక 27 బేస్ క్యాంపులున్నాయి. ఒక్కో బేస్ క్యాంపులో ఐదుగురు చొప్పున ప్రొటెక్షన్ వాచర్లు ఉంటారు. వీరంతా ఎర్ర చందనం స్మగ్లింగ్ కాకుండా పెట్రోలింగ్ చేస్తుంటారు. జిల్లాలో మొత్తమ్మీద 9 చెక్ పోస్టులు ఉన్నాయి. అలాగే ఎస్ఈబీ, పోలీస్ శాఖ నిఘా కూడా ఉంటుంది. పగటి పూట బేస్ క్యాంప్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుంది. నైట్ టైం కూడా పెట్రోలింగ్ చేస్తూ ఉంటారు. ఇలా ఎంత గట్టి నిఘా పెట్టినా ఎర్రచందనం స్మగ్లింగ్ మాత్రం ఆగడం లేదు. లంకమల, పాలకొండల్లో ఎంత నిఘా ఉంచినా.. ఎంట్రీ పాయింట్స్ ఎక్కువగా ఉన్నాయని, ఫారెస్ట్ ఏరియాల్లో డ్రోన్ కెమెరాలను వినియోగిస్తే చాలా హెల్ప్ అవుతుందని చెప్పారు. ఈ ఏడాది రెడ్ శాండల్ ప్రొటెక్షన్ స్కీమ్‌లో కూడా డ్రోన్లను ప్రపోజ్ చేశామన్నారు. డ్రోన్ వాడటం వల్ల ఎంత మంది స్మగ్లర్లు ఉన్నారనేది సులభంగా తెలుసుకోవచ్చని తెలిపారు. ఎర్రచందనం రవాణాలో ఫారెస్ట్ సిబ్బంది సహకారం ఉంటే తప్పకుండా చర్యలు తీసుకుంటామని గతంలో కొంత మంది సిబ్బందిపై యాక్షన్ తీసుకున్నట్టు వెల్లడించారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు సంబంధించి కడప జిల్లాకు కొత్తగా వచ్చిన ఎస్పీని అడిగితే.. టాస్క్‌ఫోర్స్ టీం పనిచేస్తుందని చెప్పారు. నిరంతరం దాడులు చేస్తున్నానమని, ఫారెస్టు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎర్రచందనం అక్రమ రవాణాను అరికడతామన్నారు. పాత స్మగ్లర్లపై నిఘా పెట్టామని, జైలుకు వెళ్లి వచ్చిన వారందరినీ పిలిచి కౌన్సిలింగ్ ఇస్తున్నామని తెలిపారు. ఎర్రచందనం మీద కంటిన్యూగా నిఘా పెట్టి అక్రమ రవాణాలో పోలీసు సిబ్బది పాత్ర ఉన్నట్టు తేలితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడని పెద్దలు ఊరికే చెప్పలేదు.. నిఘా వ్యవస్థలున్నా స్మగ్లింగ్ ఆగడం లేదంటే అందుకు ముమ్మాటికి ఇంటిదొంగల సహకారమన్నది సుస్పష్టం. ఈ నిజాన్ని ఎంత త్వరగా గుర్తించి అందుకు తగ్గ చర్యలు తీసుకుంటే అంత మంచిది. లేదంటే పుష్పరాజులే రూల్ చేసే ప్రమాదముంది.

## మంత్రి సంధ్యారాణి ఎస్కార్టు వాహనానికి ప్రమాదం



**విజయనగరం :** మంత్రి సంధ్యారాణి ఎస్కార్ట్ వాహనానికి ప్రమాదం జరిగింది. ఎస్కార్ట్ వాహనాన్ని మరో వాహనం ఢీకొంది. ఘటనలో నలుగురు కానిస్టేబుల్ కు గాయాలు అయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. విజయనగరం జిల్లా భూసాయవలస దగ్గర ఘటన జరిగింది.

## ముగ్గురిపై కత్తులతో దాడి



**సత్తెనపల్లి :** సత్తెనపల్లి పట్టణంలో బుధవారం అర్ధరాత్రి ముగ్గురు యువకులపై కత్తులతో దాడి జరిగింది. పాత కక్షల నేపథ్యంలో ఘటన జరిగింది. వినాయక చవితి వేడుకల్లో నిమగ్నమైన వడవల్లికి చెందిన ముగ్గురు యువకులపై దాడి జరిగింది. దాడి చేసిన వ్యక్తులు మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో నివసిస్తున్న యువకులుగా గుర్తించారు. చిన్న వివాదం చిలికి చిలికి గాలి వానలా మారిన వైనం. తీవ్ర గాయాలైన కరాటే వెంకటేష్, పూర్ణ, రాజమంచి పవన్ కళ్యాణ్ కు సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స అందించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని క్షతగాత్రుల తరపు బంధువులు ఆందోళన చేసారు. దాడి చేసిన వారిలో ఒకరి బైకును తగలబెట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను చెల్లాచెదురుచేసి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## ప్రమాదకరంగా మారిన భవనం



**పిఠాపురం :** పిఠాపురం పట్టణం శ్రీపాద శ్రీవల్లభ మహాసంస్థానం పరిధిలో అడ్డూ అదుపూ లేకుండా, సరైన అనుమతులు పొందకుండా, నివాస ప్రాంతంలో ఇష్టానుసారంగా లాడ్జీలు నిర్మించేస్తూ స్థానికులను, ఆలయాలకు వచ్చే భక్తులను తీవ్ర ఇబ్బందులకు, భయభ్రాంతులకు గురిచేస్తూన్నారు. శ్రీపాద శ్రీ వల్లభ మహాసంస్థానం ఎదురుగా ఇరుకుగా ఉండే సందులో 16 గదులతో, మూడు అంతస్తుల్లో లాడ్జి కోసం నిర్మిస్తూన్న ఒక భవనం దాని పక్కనే ఉన్న మరో భవనం మీదకి ఒరిగిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ భవనం ఎఫెక్ట్ కి ప్రక్క భవనంతో సహా చుట్టుపక్కల ఇళ్ళన్నీ కూడా ఇప్పటికే దెబ్బతినడంతో ఆ ఇళ్ళల్లో నివాసముంటున్న వారంతా కూడా ఆ భవనం ఏ సమయంలో కూలిపోతుందోనని ప్రాణభయంతో బిక్కుబిక్కుమంటూ ఉంటూన్నారు. కొందరైతే వేరేచోటుకు వెళ్ళిపోయి తలదాచుకుంటున్నారు. అంతేగాక., ఆ వీధిలోంచి వచ్చే ప్రజలు, భక్తులు కూడా భయాందోళనలు చెందుతూన్నారు. భారీగా ప్రమాదం తలెత్తే పరిస్థితులు ఉన్నాయని తెలిపినా ఏ ఒక్క అధికారీ కూడా కనీసం వచ్చి, చూసిన పాపాన పోలేదంటే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో తెలుస్తోంది. ఆ భవనం విషయమై అధికారులు ఏ విధమైన చర్యలూ తీసుకోకపోవడంతో అధికారులపట్ల పలు అనుమానాలకు తావిస్తోంది.

# బీజేపీకి...ఆశాకిరణమేనా

**విజయవాడ :** ఏపీ పై బీజేపీ ఫోకస్ పెట్టిందా? బలపడడానికి ఇదే సరైన సమయం అని భావిస్తోందా? ఒక సామాజిక వర్గాన్ని తన వైపు తిప్పుకునేలా చూస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీల మద్దతు ఉంది. జనసేనకు కాపు సామాజిక వర్గం అండగా నిలబడుతోంది. బిజెపి కి మాత్రం ఆ పరిస్థితి లేదు. అందుకే ఒక ప్రధాన సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసుకోవాలని బిజెపి హై కమాండ్ భావిస్తున్నట్లు సమాచారం. వైసిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీ వెంట నడిచింది రెడ్డి సామాజిక వర్గం. కానీ ఈ ఎన్నికల్లో మాత్రం జగన్ వైఖరి నచ్చక సైలెంట్ అయింది. ఇప్పుడు కూటమి గెలుపుతో టిడిపిలోకి వెళ్లలేక.. కాంగ్రెస్ పార్టీకి ఆదరణ లేక రెడ్డి సామాజిక వర్గం సతమతమవుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వారికి ఆశాదీపంలా కనిపిస్తోంది. అందుకే రెడ్డి సామాజిక వర్గం నేతలు బిజెపి హై కమాండ్ తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఇదే సమయంలో బిజెపి వేరే ఆలోచన పెట్టుకుంది. ఈసారి రెడ్డి సామాజిక వర్గానికి బిజెపి రాష్ట్ర పగ్గాలు అప్పగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి నలుగురు బిజెపి అధ్యక్షులుగా పనిచేశారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్ష పదవిని కంభంపాటి హరిబాబు దక్కించుకున్నారు. ఎక్కువ రోజులు పాటు అధ్యక్ష పదవిలో కొనసాగారు. అటు తరువాత మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆ పదవిని చేపట్టారు. ఆయన తరువాత సోము వీర్రాజు ఆ పదవిలో కొనసాగారు. ప్రస్తుతం పురందేశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఇప్పటివరకు అధ్యక్ష పదవి చేపట్టిన నలుగురు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారే. ఇందులో ఇద్దరు కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు కాగా.. ఇద్దరు కాపు సామాజిక వర్గానికి చెందినవారు. రెడ్డి సామాజిక వర్గానికి ఇంతవరకు ఛాన్స్ దక్కలేదు. అందుకే ఈసారి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతకు ఏపీ పగ్గాలు అప్పగించాలని హై కమాండ్ భావిస్తోంది. బిజెపి హై కమాండ్ అదే ఆలోచన చేస్తే మాజీ సీఎం




నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి అధ్యక్ష పీఠం తప్పకుండా దక్కుతుందని తెలుస్తోంది. ఆయన ఉమ్మడి రాష్ట్రానికి చివరి సీఎం. అంతకుముందు అసెంబ్లీ స్పీకర్ గా వ్యవహరించారు. 2014 రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీని విభేదించారు. ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారు. బిజెపిలో చేరారు. ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేయడం, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో బిజెపి హై కమాండ్ ఆయన వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణతో పాటు ఏపీ అధ్యక్షుల పేర్లు ఖరారు చేసే పనిలో హై కమాండ్ ఉంది. కిరణ్ కుమార్ రెడ్డి పేరు దాదాపు ఖరారు చేసినట్లు.. ఒకటి రెండు రోజుల్లో ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు కూడా జోరుగా ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన చాలామంది నాయకులు వైసీపీలోకి వెళ్లారు. వైసిపి ఓడిపోవడంతో ఆ నేతల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ముఖ్యంగా రాయలసీమకు చెందిన రెడ్డి సామాజిక వర్గం నేతలు డిఫెన్స్ లో ఉన్నారు. కిరణ్ కుమార్ రెడ్డికి పార్టీ పగ్గాలు అప్పగిస్తే.. వారంతా బిజెపిలోకి వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఎన్నికల నాటికి బిజెపిని పటిష్ట స్థితిలో ఉంచేందుకు కిరణ్ కుమార్ నియామకం దోహదపడుతుందని హై కమాండ్ భావిస్తోంది. అదే జరిగితే రెడ్డి సామాజిక వర్గానికి బిజెపి పగ్గాలు వచ్చే ఛాన్స్ స్పష్టంగా కనిపిస్తోంది.

## అగ్రి గోల్డ్ కేసులో రాజీవ్ కు షాక్



**విజయవాడ :** అగ్రిగోల్డ్ భూముల కేసులో ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. జోగి రాజీవ్, మండల సర్వేయర్‌కు పర్సనల్ నోటీసులు ఇవ్వాలని ఏపీ హైకోర్టు ఆదేశించింది. రాజీవ్, రమేష్‌లను కస్టడీకి ఇవ్వాలని దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును వచ్చే వారానికి వాయిదా వేసింది. రాజీవ్, రమేష్ బెయిల్ రద్దు చేయాలని ఏసీబీ దాఖలు చేసిన పిటిషన్లు వేరే బెంచ్‌కు బదిలీ చేయాలని హైకోర్టు ఆదేశిచింది. దీంతో అగ్రిగోల్డ్ భూముల కేసులో రాజీవ్ కు షాక్ తగిలినట్లైంది. జోగి రాజీవ్ కు పర్సనల్ నోటీసులు అందించిన తర్వాత.. అతడిని కస్టడీకి అనుమతించే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాయంత్రం డీజీపీ ఆదేశాలు అందిన తర్వాత.. రేపు జోగి రమేష్ కు, సర్వేయర్ కు ఏసీబీ నోటీసులు అందించనుంది. సోమవారం సాయంత్రం 5 గంటల్లోగా విచారణకు రావాలని ఆ నోటీసుల్లో ఏసీబీ పేర్కొననుంది. విచారణకు హాజరు కాని నేపథ్యంలో.. కోర్టు నుంచి విచారణకు సహకరించాలని ఆదేశాలు జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. విచారణకు హాజరు కాని నేపథ్యంలో.. కోర్టు ధిక్కరణ కింద బెయిల్ పిటిషన్ ను రద్దు చేయాలని ఏసీబీ అధికారులు హైకోర్టును కోరే ఛాన్స్ ఉంది. మరి రాజీవ్, మండల సర్వేయర్ విచారణకు సహకరిస్తారో లేదోనన్నది చూడాలి. ఏపీ మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు జోగి రాజీవ్ ను అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో ఏసీబీ అధికారులు గతనెల 13న అరెస్ట్ చేశారు. ఒకే భూమిని విరివిగా పలువురికి అమ్మారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో ఏ2గా జోగి వెంకటేశ్వరరావు, ఏ3గా సర్వేయర్ రమేష్, ఏ4గా సర్వేయర్ దేదీప్య, ఏ6గా మండల సర్వేయర్ రమేష్, ఏ7గా డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్ ఉన్నారు.

## గొల్లప్రోలు లో మాజీ ఎమ్మెల్యే వర్మ పర్యటన




**పిఠాపురం :** ఏలేరు వరద ముంపు కారణంగా ఇబ్బందులు గురవుతున్న చేనేత కార్మికుల కుటుంబాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అన్ని విధాలుగా ఆదుకుంటారని ఎవరు అధైర్య పడవద్దని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ చేనేత కార్మికులకు భరోసా కల్పించారు. గొల్లప్రోలు నగరపంచాయతీలో గల ఈబీసీ కాలనీ, మార్కండేయపురం తదితర ప్రాంతాల్లో ఏలేరు వరద నీరు రావడంతో చేనేత మగ్గాలన్నీ దెబ్బతిన్నాయి. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వర్మ చేనేత కుటుంబాల ఇళ్ళకు వెళ్ళి చేనేత మగ్గాల్ని పరిశీలించి, చేనేత కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్మ మీడియాతో మాట్లాడారు..

# ప్రమాదం అంచున గోపాలపట్నం



**విశాఖపట్టణం :** కేరళలోని వయనాడ్‌లో ప్రకృతి ప్రకోపం బీభత్సం సృష్టించిన తీరు ఇంకా కళ్లముందు కనిపిస్తుంది. వయనాడ్‌లో ఏర్పడిన ప్రళయం తరహాలోనే విశాఖలో కొన్ని నివాసాలు కొండలు, డ్రైయినేజీలు, చెరువులను ఆక్రమించి నిర్మించుకున్నారు. దీంతో పాటు సింహాచలంలో కూడా చాలా వరకు నిర్మించుకున్న ఇళ్లు ఆక్రమణలేనని తెలుస్తోంది. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు విశాఖ తదితర ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే అవకాశం ఉంది. ఈ తరుణంలో ఇప్పుడు ఈ ప్రాంతాల్లో నివాసాలకు వయనాడు తరహా పరిస్థితి ఏర్పడే ప్రమాదముంది. ముందస్తు చర్యలు తీసుకోకుంటే పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. కుండపోతగా కురుస్తున్న వర్షాలకు ఇప్పటికే పలు చోట్ల కొండచరియలు విరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌ను ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే అనేక ప్రాంతాలు జలమయమయ్యాయి. చాలామంది నివాసాలు కోల్పోయి పునరావాస కేంద్రాల్లో తలదాల్చుకుంటున్నారు. ఈ క్రమంలో మళ్లీ ఏపీలో అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇప్పటికే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీవర్షాలకు విశాఖ నగరంలోని గోపాలపట్నంలో కొండచరియాలు విరగిపడుతున్నాయి. దీంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏ క్షణమైనా కూలిపోయే స్థితిలో కొన్ని ఇళ్లు ఉండడంతో గోపాలపట్నంను ఎమ్మెల్యే గణబాబు పరిశీలించారు. ఈ మేరకు పలు ఇళ్లకు ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. కొండవాలు ప్రాంతాల్లో ఉన్న భవనాల కింద మట్టి తొలగిపోవడంతో మిగతా ఇళ్లకు సైతం ప్రమాదం పొంచి ఉందని జీవీఎంసీ అధికారులు హెచ్చరించారు. కొండవాలు ప్రాంతాల్లో 135 కాలనీలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో 14,431 కుటుంబాలు నివాసం ఉంటుండగా..73 కాలనీలకు రక్షణ గోడలు లేవని అధికారులు చెప్పారు. కొండవాలు కాలనీల్లో అనకాపల్లి జోన్‌లోని ఇందిరమ్మ కాలనీ, బీసీ కాలనీ 1, బీసీ కాలనీ 2, పాస్టర్ కాలనీతో పాటు జోన్ 2 పరిధిలోని హనుమంతవాక కాలనీలు తీవ్ర ప్రమాదంలో ఉన్నట్లు గుర్తించారు. మొత్తం ఈ కాలనీల్లో 249 కుటుంబాలు నివసిస్తున్నాయని తేలింది. ఇప్పటికే అధికారులు పలుకాలనీల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది. ఈ మేరకు రానున్న రోజుల్లో మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ తరుణంలో కొండ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాని అధికారులు చెబుతున్నారు.

## కారుపై పడిన కంటైనర్, నలుగురు మృతి



తిరుపతి : తిరుపతి జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. చంద్రగిరి మండలం భాకరాపేట కనుమ రహదారిలో ఓ కంటైనర్ లారీ బీభత్సం సృష్టించింది. కలకడ నుంచి చెన్నైకి టమాటా లోడుతో వెళ్తున్న కంటైనర్ లారీ అదుపు తప్పి కారు, బైక్‌ను ఢీకొట్టింది. కంటైనర్ కారుపై పడిపోగా నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరికి గాయాలు కాగా.. వారిని స్థానికులు ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంతో స్థానికంగా ఆందోళన నెలకొంది. అతి వేగమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. కారులోని యువకుడు కంటైనర్ కింద చిక్కుకోగా.. తనను కాపాడాలంటూ వేడుకున్న దృశ్యాలు అందరినీ కంటతడి పెట్టించాయి.

# అజీర్ణ మరియు గాస్ సమస్యలకు ఇంటి చిట్కాలు

అజీర్ణ సమస్యలకు గురైనప్పుడు, తరచుగా ఏం చేస్తుంటారు? తక్షణ ఉపశమనానికి జీనిబిజీఇతిటబ పై ఆధారపడుతూ ఉంటారు, అంతేగా ? ఇవి తాత్కాలిక ఉపశమనాన్ని ఇచ్చినా, తరచుగా వాడడం వలన అనేక దుష్ప్రభావాలు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. మరియు ఇవి పని చేయడానికి కూడా చాలా సమయమే పడుతుంది. కానీ కొన్ని ఇంటి చిట్కాలను అనుసరించడం ద్వారా సత్వర ఉపశమనాన్ని ఇవ్వడంతో పాటు దుష్ప్రభావాలు దరికి రాకుండా చూడగలవు. అజీర్ణం లేదా అజీర్తి అనేది దీర్ఘకాలిక సమస్యగా కూడా మారవచ్చు. దీనిని డైస్పెప్సియా గా కూడా వ్యవహరిస్తుంటారు. ఈ అజీర్ణం కారణంగా కడుపులో నొప్పి, మంట లేదా అసౌకర్యంగా అనిపిస్తూ ఉంటుంది. మరియు ఆహారం సరిగ్గా జీర్ణంకాక, వ్యర్ధ మరియు విష పదార్ధాలు పేరుకుని పోయే అవకాశం ఉంటుంది. ఈ అజీర్తి సమస్యలకు కారణం సగం మన ఆహారపు అలవాట్లే. మా ఆయన పురుషాంగం చాలా చిన్నది అయినా సెక్స్ లో నాకు పీక్స్ చూపిస్తున్నాడు – చఎఎబబినీతీఎ128 సహజసిద్ధమైన పసుపు ఫేస్ మాస్క్ లను, మి అందమైన స్కిన్ కోసం వాడండి !




సలాడ్లు, పండ్లు మూలంగా అధిక బరువు కోల్పోవడం వీలవుతుందా ? ఈవజీబిబీతీవట ఖనీబబిబ ఎక్కువ కారంతో మరియు మసాలాతో కూడుకున్న ఆహారాలు, డీప్ ఫ్రైడ్ పదార్ధాలు, తిన్న వెంటనే పడుకునే అలవాట్లు, ధూమపానం, మద్యపానం, మరియు ఆస్పిరిన్, తిఎబీజూతీనీటవని వంటి మందులు, ఆసిడ్ రిఫ్లెక్స్ , జీర్ణాశయ కాన్సర్, అల్సర్ మరియు పెద్దపేగు సంబంధిత సమస్యల వంటి అనేక కారణాల మూలంగా అజీర్ణం సంభవిస్తుంది. కడుపు ఉబ్బరం,వాంతులు, గుండెల్లో మంట, కడుపులో వికారం, రక్తపు వాంతులు, మింగడంలో సమస్యలు వంటివి అజీర్ణానికి ప్రధాన సంకేతాలుగా ఉంటాయి. కానీ ఈ అజీర్ణ మరియు ఆపానవాయువుల సమస్యల నివారణకు కొన్ని ఇంటి చిట్కాలు చక్కగా పని చేస్తాయి. 1. ఆపిల్ సైడర్ వెనిగర్ ఆపిల్ సైడర్ వెనిగర్లో ఎసిటిక్ యాసిడ్ ఉంటుంది, ఇది కడుపులో ఆమ్లత్వ స్థాయిలను తగ్గిస్తుంది. ఒక గాజు వెచ్చని నీటిలో ఆపిల్ సైడర్ వెనిగర్ 2 టీస్పూన్లు కలపాలి. దానికి





కొనీచెం తేనె జోడించి సేవించండి. అజీర్ణం నుండి ఉపశమనం పొందడానికి ఈ పానీయం చక్కటి పరిష్కారం. 2. పాలు చల్లని పాలు త్రాగటం మూలంగా మి కడుపులో అజీర్ణ సంబంధిత ఆమ్లాలు తగ్గుముఖం పట్టడంలో సహాయపడుతుంది. చల్లటి పాలు కడుపులోని ఆమ్లాలను తటస్థం చేయడానికి మరియు అజీర్ణం చికిత్సకు కూడా సహాయపడుతుంది. కొవ్వు రహిత పాలు ఒక కప్పు చొప్పున రోజులో రెండుసార్లు త్రాగాలి. మా ఆయన పురుషాంగం చాలా చిన్నది అయినా సెక్స్ లో నాకు పీక్స్ చూపిస్తున్నాడు – సహజసిద్ధమైన పసుపు ఫేస్ మాస్క్ లను, మి అందమైన స్కిన్ కోసం వాడండి ! సలాడ్లు, పండ్లు మూలంగా అధిక బరువు కోల్పోవడం వీలవుతుందా ? ఈవజీబిబీతీవట ఖనీబబిబ 3. పెప్పర్మినీట్ టీ(పుదీనా) పెప్పర్మినీట్ లోని మెంథోల్ చలువకి మరియు జీర్ణ ప్రక్రియను సున్నితంగా చేయుటకు ప్రసిద్ధి. ఇది జీర్ణ సమస్యలకు మరియు కడుపు కండరాల మంటకు తక్షణ



ఉపశమనాన్ని ఇవ్వడంలో సహాయపడుతుంది. ఒక కప్పు వేడి నీటిలో 6 పిప్పర్మెంట్ ఆకులు కలపండి. 5 నుండి 10 నిముషాల వరకు అలాగే ఉంచండి. తర్వాత కొంత తేనెని కలిపి సేవించండి. రోజులో రెండు మూడు సార్లుగా తీస్కోవడం వలన మంచి ప్రయోజనం ఉంటుంది. 4. తేనె తేనె అజీర్తి చికిత్సలో సహాయపడే వివిధ పోషకాల మిశ్రమాలకు గొప్ప మూలం. ఇది మంటను తగ్గించడానికి సహాయపడే యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది, అందువలన అజీర్ణం తగ్గించుటలో ఎక్కువగా వినియోగిస్తారు. ఒక గ్లాసు నీటిలో ఒక స్పూన్ తేనె ను జోడించండి. భోజనానికి గంట ముందు సేవించడం మంచిది. నీటితో కలపకుండా నేరుగా కూడా తేనెను ఒక బివజీబజూనీనీని తీస్కోవచ్చు. 5. అలోవెరా జ్యూస్ అలోవేరా రసం విటమిన్లు, ఖనిజాలు, మరియు అమైనో ఆమ్లాలతో నిండి ఉంటుంది, ఇది మి శరీరమును హాని చేసే పదార్ధాలను తొలగించుటలో సహాయం చేస్తుంది. మరియు జీర్ణక్రియను పెంచుతుంది. మి భోజనానికి ముందు రోజుకు రెండుసార్లు కప్పులో నాల్గవభాగాన కలబంద (అలోవెరా) రసం తీసుకోండి. 6. కొబ్బరి నూనె కొబ్బరి నూనె, లారిక్ యాసిడ్ మరియు కాప్రిక్ యాసిడ్ వంటి సంతృప్త కొవ్వులు కలిగి ఉంటుంది. ఇది మి కడుపుకు ఉపశమనం కలగజేస్తుంది. తద్వారా ఆపానవాయువులకు మరియు అజీర్ణ సంబంధిత సమస్యలకు తక్షణ ఉపశమనంగా ఉంటుంది. మీకు ఇష్టమైన పానీయం లేదా సలాడ్తో కొబ్బరి నూనె కలపి తీసుకోవచ్చు . లేదా కొబ్బరి నూనె తో వంట కూడా ప్రయత్నించవచ్చు. 7. ఫెన్నెల్ విత్తనాలు ఫెన్నెల్ విత్తనాలు మి కడుపు నుండి వాయువుని తొలగించడంలో సహాయపడే కార్మినేటివ్ లక్షణాలను కలిగి ఉంటాయి. ప్రతి భోజనం తర్వాత సోపు(ఫెన్నెల్) గింజలను ఒక టీస్పూన్ తీసుకోవడం కూడా మంచిదే. 8. చామంతి టీ చామంతి



టీ అజీర్ణ చికిత్స కోసం మరొక ప్రసిద్ధ ఇంటి చికిత్సగా చెప్పబడుతుంది. ఇది జీర్ణ వాహిక కండరాలను సడలిస్తుంది, తద్వారా జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. ఒక కప్పు వేడి నీటిలో చామంతి టీ 1 బివజీబజూనీనీని జోడించండి. 5 నుండి 10 నిముషాలు నానునట్లు ఉంచండి. ఇందులో కొంచం తేనెను కలిపి రోజులో రెండు మూడు సార్లుగా తీసుకోవడం వలన మంచి ఉపశమనం లభిస్తుంది. 9. దాల్చిన చెక్క దాల్చిన చెక్క మి జీర్ణాశయం యొక్క కండరాలను విశ్రాంతినిచ్చే క్రిమినాశక లక్షణాలను కలిగి ఉంది. ఒక కప్పు వేడి నీటిలో ఒక అంగుళనీ పొడవు ఉన్న దాల్చిన చెక్కను కానీ లేదా పొడిని కానీ జోడించండి. 5 నుండి 10 నిముషాలు నానబెట్టిన తర్వాత, కొంచం తేనేని జోడించి సేవించండి. 10. మజ్జిగ కడుపులో ఆమ్ల తటస్థీకరణకు సహాయపడే లాక్టిక్ ఆమ్లం మజ్జిగలో ఎక్కువగా ఉంటుంది, తద్వారా అజీర్ణం తగ్గుదలలో సహాయపడుతుంది. మీరు అజీర్ణానికి గురైనప్పుడు చల్లని మజ్జిగ ఒక కప్పు త్రాగాలి




# పని తర్వాత కాళ్ళ నొప్పులు భాధిస్తున్నాయా? అయితే మీకోసమే ఈ చిట్కాలు

రోజంతా పనిలో కాళ్ళ మీదే ఉంటున్నారా? మి కాలి వేళ్ళపైన, పాదాల పైన పడుతున్న అధిక ఒత్తిడి మి కాళ్ళ నొప్పులకు కారణం అవుతుంది. ఒక్కోసారి ఇవేకాకుండా మీకు సరికాని ఒత్తిడికి గురిచేసే పాదరక్షలను ధరించడం వలన కండరాలకు, నరాలకు మరియు చీలమండల పై మరియు పాదాలపై ప్రభావాన్ని చూపి తద్వారా కాళ్ళ నొప్పులకు కారణం అవుతున్నాయి. ఈ వ్యాసంలో ఈ నొప్పికి విరుగుడు తెలుసుకుంటారు. ఇలాంటి భాధాకరమైన నొప్పి అనేది, వయసు ప్రభావం వలన కానీ, సరైన పాద రక్షలు ధరించకపోవడంవలన కానీ, ఎక్కువ నడకకు పూనుకున్నా కానీ, ఎక్కువ సేపు నిలబడి ఉన్నా కానీ , ఏదేని ఇతర గాయాల వలన కానీ సంభవించవచ్చు. మీకు ఆశ్చర్యంగా అనిపించినా కూడా ప్రతి పాదంలో 26 ఎముకలు, 33 కీళ్ళు, 107 స్నాయువులు(లిగెమెంట్స్), 19 కండరాలు, మరియు అనేక కండరాలను పాదాలకు కలిపే బివనిటనీనిబ అను నరాలు కూడా ఉంటాయి. చాలామంది లిగ్మెంట్స్, టెండన్స్ రెండూ ఒకటే అనుకుంటారు. లిగ్మెంట్స్ ఎముకల మధ్య సంబంధం కోసం నిర్మించబడి ఉంటుంది, కానీ టెండన్స్ వంపు ధర్మాన్ని(టశ్రీవలీతిఎతిశ్రీతిబిఎ) కలిగి ఉండి అస్థిపంజరానికి , కండరాలకు , పాదాలకు , కళ్ళకు మధ్య వాహన కర్తగా ఉంటాయి. ఈ తేడాని గమనించగలరు. సగటు వ్యక్తి రోజులో 8 వేల నుండి పది వేల అడుగులు వేస్తాడని అంచనా, ఈ ఒత్తిడి తో కూడుకున్న నొప్పి వారి వారి శరీర ధర్మాలను ఉద్దేశించి ఉంటుంది. అదృష్టవశాత్తూ అలాంటి నొప్పులకు సాధారణ ఇంటి చిట్కాలు కూడా అందుబాటులో ఉన్నాయి. 1.వెనిగర్: వెనిగర్ పాదాల నొప్పులను హరించుటలో ప్రథమంగా సూచించబడుతుంది. ముఖ్యంగా ఇది





మంటను అదుపు చేయడం లో ప్రభావాన్ని చూపిస్తుంది . ఒక గిన్నెలో గోరువెచ్చని నీటిని తీసుకుని అందులో డిష్ వాషింగ్ లిక్విడ్ ఒక చుక్క వేసి, ఆపై ఒక కప్పు తెల్ల వెనిగర్ ని కలపండి. ఈ మిశ్రమంలో మి కాలిని 30 నిమిషాలు ఉంచండి. తర్వాత చల్లని నీటితో కడిగేయ్యండి. 2. బేకింగ్ సోడా: బేకింగ్ సోడా, కాళ్ళ నొప్పులను హరించుటలో మరొక ఉత్తమమైన మార్గంగా చెప్పబడుతున్నది. సగం కప్పు బేకింగ్ సోడాని ఒక గాలన్( 1 గాలన్ = 3.78 శ్రీబితీబ) నీటిలోవేసి బేకింగ్ సోడా పూర్తిగా కరుగునట్లు కలిపి ఆ నీటిలో మి కాళ్ళను 30 నిమిషాలు ఉంచడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. పని తర్వాత కాళ్ళ నొప్పులు భాధిస్తున్నాయా? అయితే మీకోసమే ఈ చిట్కాలు చర్మ సంరక్షణకు పెరుగుతో ఐదు అద్భుతమైన పరిష్కారాలు బాదం మీగడ పాయసం రెసిపి ; బాదం పాల పాయసం ఎలా తయారుచేయాలి ఈవజీబిబీతీవట ఖనీబబిబ 3. లోషన్ ఇది కూడా ఒక మంచి చిట్కానే. నిద్రపోవు ముందు లేదా విశ్రాంతి సమయంలో మీకు నచ్చిన ఏదైనా లోషన్ లేదా పెట్రోలియం జెల్లీ లేదా వర్జిన్ ఆలివ్ నూనె తో సున్నితంగా మర్ధన చేయడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. లోషన్ తో మర్ధన చేశాక మంచి కాటన్ సాక్సులను ధరించడం మంచిది. 4. ఐస్ ప్యాక్ చాలా సులువైన ఇంటి చిట్కా గా ఐస్ పాక్ మర్ధన ఉపయోగ పడుతుంది. మీకు నొప్పిగా ఉన్న ప్రాంతంలో ఐస్ పాక్ ఉంచడం ద్వారా ఉపశమనాన్ని పొందగలరు. ఏవైనా ద్రవాలు నొప్పిగల ప్రాంతంలో చేరి ఉంటే, అవి బయటకు వెళ్ళేలా ఐస్ పాక్ ప్రోత్సహిస్తుంది. 5. కొన్ని నూనెలు యూకలిప్టస్ నూనె , పెప్పర్మింట్ నూనె మరియు రోజ్మెరీ నూనె లతో చేయు మర్దన వలన కాళ్ళ నొప్పి నుండి సత్వర ఉపశమనాన్ని పొందవచ్చు. ఒక్కొక్క నూనె 4 చుక్కల చొప్పున నీటిలో వేసి ఆ నీటిలో 10 నిమిషాలు కాళ్ళను ఉంచడం ద్వారా ఉపశమనం లభిస్తుంది. 6. ఎప్సోమ్ సాల్ట్: ఎప్సోమ్ ఉప్పు మి కాళ్ళ నొప్పుల నివారణకు సహాయ పడుతుంది. ఇందులో ఉన్న మెగ్నీషియం నొప్పి తగ్గుదలకు తోడ్పడుతుంది. 2,3 టేబుల్ స్పూన్ల ఎప్సోమ్ ఉప్పును ఒక టబ్ నీళ్ళలో కలిపి అందులో కాళ్ళను 10 నుండి 15 నిమిషాలు ఉంచడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. 7. లవంగాల నూనె కీళ్ల నొప్పుల ఉపశమనానికి తక్షణ ఉపాయంగా లవంగాల నూనె సూచించబడుతుంది. ఈ లవంగాల నూనెలో రక్త సరఫరా పెంచే గుణాలు ఉన్న కారణంగా నొప్పి తగ్గుదలలో కీలక పాత్ర పోషిస్తుంది. నొప్పిగా ఉన్న పాదాలను సున్నితంగా లవంగాల నూనెతో మర్ధన చేయండి. రోజులో అనేక సార్లు చెయ్యడం మంచిది. 8. కేయాన్ పెప్పర్( కాప్సికమ్ నుంచి చేసే పొడి) ఇందులో కాప్సైసిన్ అనే పదార్ధం ఉన్న కారణంగా ఇది కండరాల నొప్పులకు, కీళ్ల నొప్పిలకు ఆర్థరైటిస్ వంటి వాటికి ఉపశమనంగా చెప్పబడుతున్నది. అర బక్కెట్ నీళ్ళలో అర టీ స్పూన్ కాయెన్నీ పెప్పర్ వేసి కలిపి కొన్ని నిమిషాలు ఉంచడం ద్వారా ఉపశమనం పొందవచ్చు. 9. ఆవాల విత్తనాలు ఆవాల విత్తనాలు కూడా నొప్పి నివారణా చర్యలలో భాగంగా పనిచేస్తాయి. ఇది శరీరంలోని విషతుల్య రసాయనాలను తొలగించుటలో మరియు మంటను తగ్గించుటలో సహాయం చేస్తుంది. కొన్ని ఆవాల విత్తనాలను గ్రైండ్ చేసి అర బక్కెట్ నీళ్ళలో కలిపి , కొన్ని నిమిషాలు అందులో కాళు ఉంచడం ద్వారా ఉపశమనం పొందవచ్చు.



## ఈ 5 ఆరోగ్య సమస్యలు మీకు ఉంటే మీరు ఎవ్వరి వద్దకు వెళ్లకూడదని భావిస్తారు

పార్టీలలో, ఆఫీసులో లేదా కుటుంబ ఫంక్షన్లలో మీరు అందరికీ దూరంగా ఉంటూ, దగ్గరికి వెళ్ళకుండా జాగ్రత్తపడుతున్నారా? అయితే వినండి, మీరు ఒంటరి కాదు! కొన్ని ఆరోగ్యసమస్యలు మన దగ్గరి బంధాల మధ్యలోకి వచ్చి మనం ఆందోళన పడేలా కూడా చేస్తాయి. అందరిలో సిగ్గుపడేలా చేసే ఐదు సాధారణ ఆరోగ్య సమస్యలు ఇవిగో: 1)నోటి దుర్వాసన దుర్వాసనను హాలిటోసిస్ అని కూడా అంటారు, ఇది మీరు సిగ్గుపడేలా చేసి, ఎవర్నీ కలవనివ్వదు, అలాగే మి బంధాలను దెబ్బతీసి ఆనందంగా జీవించనివ్వదు1. నోటి పరిశుభ్రతపై నిర్లక్ష్యం వహించటమే దుర్వాసనకి ప్రధానకారణంగా చెప్పుకోవచ్చు. ఉదాహరణకి, సరైన నోటి పరిశుభ్రత, బ్రష్ చేయకపోవటం వలన ఆహారపదార్ధాల భాగాలు నోటిలోనే ఉండిపోతాయి. ఈ ఆహారభాగాలు నోట్లో బ్యాక్టీరియా పెరగటానికి తోడ్పడి, దుర్వాసనను పుట్టించేలా చేస్తాయి. నోటి ఆరోగ్యం పట్ల మంచి సంరక్షణ, క్రమం తప్పకుండా డెంటిస్ట్ దగ్గరకి వెళ్ళటం నోటి దుర్వాసన సమస్యలను తగ్గిస్తాయి23. 2)శరీర దుర్వాసన శరీర దుర్వాసన సమస్య తమకి ఉన్నదని తెలిసినవారు సాధారణంగా ఎవరితో కలవరు, దూరంగా ఉంటారు. శరీర దుర్వాసన విషయంలో సాధారణంగా చెమట వల్లనే దుర్వాసన వస్తుందని అందరికీ నమ్మకం. కానీ నిజానికి చెమటకి ఏ వాసనా ఉండదు. అందులో ఉండే బ్యాక్టీరియా చేసే పనుల వలన దుర్వాసన వెదజల్లబడుతుంది.4 అందుకే కొన్ని శరీర భాగాలు ( చంకలు వంటివి) మిగతావాటికంటే ఎక్కువ దుర్వాసన వస్తూ ఉంటాయి. శరీర దుర్వాసన పోగొట్టుకోడానికి మీరు చేయాల్సిన ముఖ్యమైన పని వ్యక్తిగత శుభ్రతను బాగా పాటించడం. రోజూ స్నానం చేస్తూ, శరీరాన్ని శుభ్రంగా, బ్యాక్టీరియా లేకుండా ఉంచుకుంటే దుర్వాసన సమస్య కూడా నియంత్రణలో ఉంటుంది.5



3) జివ్వుమనే పళ్ళు పెళ్ళి రిసెప్షన్ లో కుటుంబంతో కలిసి ఐస్ క్రీం తింటూ ఆనందించేటప్పుడో లేదా స్నేహితులతో కలిసి వేడి వేడి కాఫీ తాగటమో ఎంత బావుంటుంది! కానీ మి పళ్ళు నొప్పి పెడతాయని తెలిసినప్పుడు ఆనందం ఆవిరి అయిపోతుంది. పళ్ళు జివ్వుమనే సమస్య ఉన్నవారికి వేడి, చల్ల ఆహారపదార్థాలతో, డ్రింక్స్ తో పీడకలల్లాంటి అనుభవాలే జరిగివుంటాయి; అందుకే వారు అందరిముందూ సిగ్గుపడతారు కూడా! ఇంత అసౌకర్యంగా ఉంటే, వారి ఆత్మవిశ్వాసం కూడా దెబ్బతిని ఎవరితో సరిగ్గా కలవలేరు. పళ్ళు జివ్వుమనటం, సున్నితంగా ఉండటం పళ్ళపై ఎనామెల్ కరిగిపోవటం లేదా పంటిలోని రక్తనాళాలు బయటకి కన్పించటం వలన జరుగుతుంది. ఇది దానంతట అది తగ్గిపోలేదు పైగా సమయంతో పాటు తీవ్రమవుతుంది. అదృష్టవశాత్తూ పళ్ళ సున్నితత్వాన్ని నయం చేయవచ్చు, దానికి చాలా సులభమైన ఉపాయం కూడా ఉంది. మి పళ్ళు జివ్వుమని బాధపెడుతుంటే, మి డెంటిస్ట్ తో మాట్లాడండి. వారు మీకు జివ్వుమనటాన్ని తగ్గించే



టూత్ పేస్ట్ సూచించి పళ్ళ సున్నితత్వాన్ని తగ్గిస్తారు.6 4) పసుపుపచ్చని గారపట్టిన పళ్ళు తెల్లని పళ్లతో, మెరిసే చిరునవ్వు మీకూ, మి అందానికి ఆత్మవిశ్వాసాన్ని ఇవ్వటమేకాదు, మీరు మరింత యవ్వనంతో కన్పడేలా చేస్తుంది. పసుపుపచ్చని పళ్ళున్న వ్యక్తులు తమ పళ్ళను దాచుకోడానికి నవ్వకుండా ఉండటానికే ప్రయత్నిస్తారు.కానీ మీకు పళ్ళు ఎందుకు పసుపుపచ్చ రంగులోకి మారతాయెా తెలుసా? పళ్ళు రంగుమారటానికి చాలా కారణాలుంటాయి, టీ, కాఫీ, కోలాలు తాగటం కావచ్చు, పొగాకు వాడటం, సరైన పంటి శుభ్రత లేకపోవటం వంటివి ఏవైనా కావచ్చు. కొన్ని జీవనశైలి మార్పులతో పళ్ళ రంగు మారకుండా చూసుకోవచ్చు. ఉదాహరణకి, మీరు టీ/కాఫీ తాగేవారైతే, తగ్గించండి లేదా పూర్తిగా మానేయండి.7 ఇంకా తెల్లబర్చే టూత్ పేస్టును వాడటం వలన మరకలు తొలగి, మి నవ్వు మరింత కాంతివంతంగా మెరుస్తుంది. 5)మొటిమలు మొటిమలు సాధారణంగా ఆందోళన, సిగ్గు, అందరితో కలవలేకపోవటం వంటి భావాల వలన వస్తాయి.8 వీటి వలన చాలా మనస్తాపం చెందుతారు, స్నేహితులకి దూరమవుతారు, ఆఫీసులో లేదా కాలేజీలో సరిగా పనిచేయలేరు. మి వయస్సు 16 లేదా 65 ఏదైనా సరే, ఈ సమస్యను పరిష్కరించే మంచి ఉపాయం దాన్ని గోకకండి, పిండవద్దు, గుచ్చవద్దు. సరైన చికిత్స కోసం చర్మవ్యాధి నిపుణుడిని సంప్రదించండి

# విదేశాల చదువులు వారికే పరిమితం సంచలన నివేదికలో నివ్వెరపోయే వాస్తవాలు



విదేశీ విద్య అనేది చాలా మంది విద్యార్థుల కోరిక. చాలా మంది టాప్ ర్యాంకర్లు విదేశాల్లో చదువుకుని అక్కడే స్థిరపడాలని కోరుకుంటూ ఉంటారు. విదేశాల్లో చదువులు అనేవి చాలా ఖర్చుతో కూడుకున్నవి. అందువల్ల సంపన్నుల పిల్లలే విదేశాల్లో చదువుతారనే విషయం అందరికీ తెలిసిందే. అయితే కొన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా కొంత మంది పేద విద్యార్థులు కూడా విదేశాల్లో చదువుతున్నారని చాలా మందికి తెలియదు. అయితే ప్రభుత్వాలు ఎంత ప్రయత్నించిన విదేశీ విద్య అనేది సంపన్న వర్గాలకే పరిమితమైందని తాజాగా ఓ నివేదిక స్పష్టం చేసింది. విదేశీ విద్య అనేది చాలా మంది విద్యార్థుల కోరిక. చాలా మంది టాప్ ర్యాంకర్లు విదేశాల్లో చదువుకుని అక్కడే స్థిరపడాలని కోరుకుంటూ ఉంటారు. విదేశాల్లో చదువులు అనేవి చాలా ఖర్చుతో కూడుకున్నవి. అందువల్ల సంపన్నుల పిల్లలే విదేశాల్లో చదువుతారనే విషయం అందరికీ తెలిసిందే. అయితే కొన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా కొంత మంది పేద విద్యార్థులు కూడా విదేశాల్లో చదువుతున్నారని చాలా మందికి తెలియదు. అయితే ప్రభుత్వాలు ఎంత ప్రయత్నించిన విదేశీ విద్య అనేది సంపన్న వర్గాలకే పరిమితమైందని తాజాగా ఓ నివేదిక స్పష్టం చేసింది. నాలుగోవంతు మంది సంపన్న భారతీయులు తమ పిల్లలను విద్య కోసం విదేశాలకు పంపాలని ఆలోచిస్తున్నారని ఆ సర్వే తెలిపింది. దాదాపు రూ. 17 కోట్ల మొత్తం మధ్య పెట్టుబడి పెట్టగల మిగులు ఉన్న 1,456 మంది భారతీయులపై మార్చిలో నిర్వహించిన సర్వేలో 78 శాతం మంది సంపన్నులు తమ పిల్లలను ఉన్నత విద్యకు విదేశాలకు పంపాలని అనుకుంటున్నారని తేలింది. హెచ్ఎస్‌బీసీ ద్వారా నియమించిన గ్లోబల్ క్వాలిటీ ఆఫ్ లైఫ్ 2024 సర్వే ప్రకారం భారతీయుల కోసం యునైటెడ్ స్టేట్స్ అగ్ర విదేశీ గమ్యస్థానంగా ఉంది. యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా తర్వాతి స్థానంలో ఆస్ట్రేలియా, సింగపూర్ ఉన్నాయి. ఆర్థికంగా ఎంత ఇబ్బందిపడినా తమ పిల్లలను విదేశాల్లో చదివించాలని చాలా మంది తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. అవసరమైతే తమ పదవీ విరమణ సొమ్మును ముందుగానే విత్‌డ్రా చేసి మరి విదేశాలకు పంపాలనుకునే వారి సంఖ్య కూడా పెరుగుతుందని నివేదికలో పేర్కొన్నారు.

# అత్యధిక వడ్డీ వచ్చేది ఇక్కడే.. ఎఫ్‌డీ చేయాలంటే ఇవే బెస్ట్..



సాధారణంగా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో వడ్డీ రేట్లు ఇతర పబ్లిక్, ప్రైవేటు బ్యాంకులతో పోల్చితే ఎక్కువే ఉంటాయి. మారిన వడ్డీ రేట్ల వివరాలు, అవి కూడా అత్యధిక వడ్డీ రేటు ఉండే స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వడ్డీ రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం. 1-సంవత్సరం, 3-సంవత్సరాలు, 5-సంవత్సరాల కాల వ్యవధిలో సాధారణ పౌరులు, సీనియర్ సిటిజన్‌ల కోసం స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వడ్డీ రేట్లు ఇవే. ఫిక్స్‌డ్ డిపాజిట్(ఎఫ్‌డీ)లకు మార్కెట్లో ఉన్న డిమాండ్‌ను బట్టి బ్యాంకర్లు వడ్డీ రేట్ల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తుంటారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) నిర్ణయించే రెపో రేటు ఆధారంగా వడ్డీ రేట్లను నిర్ణయిస్తాయి. ఆర్బీఐ రెపో రేటును యథాతథంగా కొనసాగిస్తున్న కారణంతో ఇటీవల చాలా బ్యాంకులు తమ తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లను సవరించాయి. వాటిల్లో పబ్లిక్, ప్రైవేటు బ్యాంకులతో పాటు చిన్న ఫైనాన్స్ సంస్థలు కూడా ఉన్నాయి. సాధారణంగా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో వడ్డీ రేట్లు ఇతర పబ్లిక్, ప్రైవేటు బ్యాంకులతో పోల్చితే ఎక్కువే ఉంటాయి. ఈ క్రమంలో మారిన వడ్డీ రేట్ల వివరాలు, అవి కూడా అత్యధిక వడ్డీ రేటు ఉండే స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వడ్డీ రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం. 1-సంవత్సరం, 3-సంవత్సరాలు, 5-సంవత్సరాల కాల వ్యవధిలో సాధారణ పౌరులు, సీనియర్ సిటిజన్‌ల కోసం స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వడ్డీ రేట్లు ఇవే..

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్..

దీనిలో 1001 రోజుల ఎఫ్‌డీపై సాధారణ సబ్‌స్క్రైబర్‌లకు 9%, సీనియర్ సిటిజన్‌లకు 9.5% వడ్డీ రేటును అందిస్తుంది. 1-సంవత్సరాల ఎఫ్‌డీకి 7.85%, 3-సంవత్సరాల ఎఫ్‌డీకి 8.15%, 5-సంవత్సరాల ఎఫ్‌డీకి 8.15%గా ఉంటుంది. సీనియర్ సిటిజన్లు అదనంగా 0.50% అందిస్తారు. వారి రేట్లు 1 సంవత్సరానికి 8.35%, 3 సంవత్సరాలకు 8.65%, 5 సంవత్సరాలకు 8.65%గా ఉంటాయి.

నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్..

దీనిలో 1111 రోజుల పదవీకాలంపై సాధారణ సబ్‌స్క్రైబర్‌లకు 9శాతం, సీనియర్ సిటిజన్‌లకు 9.5శాతం గరిష్ట ఎఫ్‌డీ రేటును వస్తుంది. 1-సంవత్సరం ఎఫ్‌డీపై రేటు 7.00%, 3-సంవత్సరాల ఎఫ్‌డీపై 9.00%, 5-సంవత్సరాల ఎఫ్‌డీపై 6.25% వడ్డీ రేటు ఉంటుంది. సీనియర్ సిటిజన్లు అదనంగా 0.50% పొందుతారు. కాబట్టి వారికి రేట్లు 1 సంవత్సరానికి 7.50%, 3 సంవత్సరాలకు 9.50%, 5 సంవత్సరాలకు 6.75% ఉంటుంది.

సూర్యోదయ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్..

దీనిలో 2 సంవత్సరాల 2 రోజుల ఎఫ్‌డీపై సాధారణ కస్టమర్‌లకు 8.65%, సీనియర్ సిటిజన్‌లకు 9.15% రేటును అందిస్తుంది. 1-సంవత్సరాల ఎఫ్‌డీకి 6.85%, 3-సంవత్సరాల ఎఫ్‌డీకి, ఇది 8.60%, 5-సంవత్సరాల ఎఫ్‌డీకి, ఇది 8.25%గా ఉంటుంది. సీనియర్ సిటిజన్లు 1 సంవత్సరానికి 7.09%, 3 సంవత్సరాలకు 8.84%, 5 సంవత్సరాలకు 8.49% చొప్పున పొందుతారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్..

దీనిలో 18 నెలల నుంచి 24 నెలల ఎఫ్‌డీ పదవీకాలంపై సాధారణ కస్టమర్‌లకు 8.55%, సీనియర్ సిటిజన్‌లకు 9.05% వడ్డీ రేటును వస్తుంది. 1-సంవత్సరం ఎఫ్‌డీపై 6.00%, 3-సంవత్సరాల ఎఫ్‌డీపై 7.50%, 5-సంవత్సరాల ఎఫ్‌డీపై 6.50%. సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.50% కలిపి 1 సంవత్సరానికి 6.50%, 3 సంవత్సరాలకు 8.00%, 5 సంవత్సరాలకు 7.00% వడ్డీ రేటు వస్తుంది.

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్..

ఈ బ్యాంకులో 444 రోజుల ఎఫ్‌డీ పదవీకాలంపై సాధారణ కస్టమర్‌లకు 8.50%, సీనియర్ సిటిజన్‌లకు 9% వడ్డీ రేటు వస్తుంది. 1-సంవత్సరాల ఎఫ్‌డీపై 8.20%, 3-సంవత్సరాల ఎఫ్‌డీపై 8.00%, 5-సంవత్సరాల ఎఫ్‌డీపై 7.25% రేటు లభిస్తుంది. సీనియర్ సిటిజన్లు అదనంగా 0.50% అందుకుంటారు. వీరికి 1 సంవత్సరానికి 8.70%, 3 సంవత్సరాలకు 8.50%, 5 సంవత్సరాలకు 7.75% రేట్లు ఉంటాయి.

ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్..

ఈ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో 2 నుంచి 3 సంవత్సరాల కాలవ్యవధిలో సాధారణ కస్టమర్‌లకు 8.50%, సీనియర్ సిటిజన్‌లకు 9% రేటు లభిస్తుంది. 1-సంవత్సరం ఎఫ్‌డీపై 8.00%, 3 సంవత్సరాలకు 8.50%, 5 సంవత్సరాలకు 7.75% వడ్డీ రేటు ఉంటుంది. సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.60% లభిస్తుంది. అంటే 1 సంవత్సరానికి 8.60%, 3 సంవత్సరాలకు 9.10%, 5 సంవత్సరాలకు 8.35% వడ్డీ రేటు లభిస్తుంది.

# ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు కేంద్రం నయా పాలసీ.. కొనుగోలుదారులకు లాభమేనా..?



ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల పై పలు రాయితీలను అందిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి సహాయక పర్యావరణ వ్యవస్థ మెరుగుపర్చేందుకు పీఎం ఈ ఎలక్ట్రిక్ డ్రైవ్ పేరుతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటిదాకా భారతదేశంలో అందుబాటులో ఉన్న ఫేమ్ స్కీమ్ గడువు ఈ ఏడాది మార్చితో ముగిసింది. పీఎం ఈ డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు, ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్కులతో పాటు ఎలక్ట్రిక్ అంబులెన్స్‌ల కొనుగోలుపై రాయితీలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలకు మొత్తం 10,900 కోట్లను కేటాయించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలను ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల పై పలు రాయితీలను అందిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడానికి సహాయక పర్యావరణ వ్యవస్థ మెరుగుపర్చేందుకు పీఎం ఈ ఎలక్ట్రిక్ డ్రైవ్ పేరుతో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటిదాకా భారతదేశంలో అందుబాటులో ఉన్న ఫేమ్ స్కీమ్ గడువు ఈ ఏడాది మార్చితో ముగిసింది. పీఎం ఈ డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు, ఎలక్ట్రిక్ బస్సులు, ఎలక్ట్రిక్ ట్రక్కులతో పాటు ఎలక్ట్రిక్ అంబులెన్స్‌ల కొనుగోలుపై రాయితీలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలకు మొత్తం 10,900 కోట్లను కేటాయించింది. అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం పీఎం ఈ- బస్ సేవా-చెల్లింపు భద్రతా మెకానిజం పథకాన్ని కూడా ప్రవేశ పెట్టింది. ఇది 33,435 కోట్ల కంటే ఎక్కువ బడ్జెట్ వ్యయంతో 2028-29 వరకు భారతదేశం అంతటా 38,000 కంటే ఎక్కువ ఎలక్ట్రిక్ బస్సులను విడుదల చేయాలనే లక్ష్యంతో ఉంది. కొత్తగా ప్రవేశ పెట్టిన పీఎం ఈ-డ్రైవ్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పీఎం ఈ -డ్రైవ్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం మొత్తం రూ.10,900 కోట్లు కేటాయించింది. భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఐ) కింద పీఎం ఈ-డ్రైవ్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ మూడు చక్రాల వాహనాలు, ఎలక్ట్రిక్ అంబులెన్స్‌లు, ఎలక్ట్రిక్ ట్రక్కులు, ఇతర ఈవీలను ప్రోత్సహించడానికి రూ.33,679 కోట్ల విలువైన రాయితీలు లేదా డిమాండ్ ప్రోత్సాహకాలను అందిస్తుంది. పీఎం ఈ-డ్రైవ్ ఎలక్ట్రిక్ కార్లు లేదా హైబ్రిడ్ కార్లకు ప్రోత్సాహకాలు అందించడానికి బడ్జెట్ కేటాయింపులు లేవు. అంటే పీఎం ఈ -డ్రైవ్ ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహన కొనుగోలుదారులకు మద్దతు ఇవ్వదు. అయితే ప్రభుత్వ అధికారిక ప్రకటన ప్రకారం పీఎం ఈ-డ్రైవ్ పథకం 24.79 లక్షల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, 3.16 లక్షల ఎలక్ట్రిక్ త్రీ-వీలర్లు, 14,028 ఎలక్ట్రిక్ బస్సులకు మద్దతు ఇస్తుంది. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రిక్ మూడు చక్రాల వాహనాలు, ఎలక్ట్రిక్ అంబులెన్స్‌లు, ఎలక్ట్రిక్ ట్రక్కులు, ఇతర ఈవీలకు సబ్సిడీలు, డిమాండ్ ప్రోత్సాహకాలను అందించడంతో పాటు పీఎం ఈ-డ్రైవ్ భారతదేశం అంతటా ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సౌకర్యాల అభివృద్ధి చేయడం కూడా కూడా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం దేశవ్యాప్తంగా 88,500 ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ సైట్లకు మద్దతు ఇస్తుంది. పీఎం ఈ -డ్రైవ్ ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్ల కోసం 22,100 ఫాస్ట్ ఛార్జర్లను, ఎలక్ట్రిక్ బస్సులకు 1,800 ఫాస్ట్ ఛార్జర్లను, ఎలక్ట్రిక్ టూ-వీలర్స్, త్రీ-వీలర్లకు 48,400 ఫాస్ట్ ఛార్జర్లను 32,000 కోట్ల బడ్జెట్‌తో ఇన్‌స్టాల్ చేయడానికి ప్రతిపాదించింది. పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద ఎలక్ట్రిక్ వాహనం కొనుగోలు సమయంలో అంకితమైన పోర్టల్ ఈవీ కొనుగోలుదారు కోసం ఆధార్ ప్రామాణీకరించబడిన ఎలక్ట్రానిక్ వోచర్‌ను జనరేట్ చేస్తుంది. ముఖ్యంగా రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌లో ఈ-వోచర్ ని డౌన్‌లోడ్ చేసుకునేలా లింక్ వస్తుంది. కొనుగోలుదారు ఈ-వోచర్‌పై సంతకం చేసి డీలర్‌కు అందించాలి. డీలర్ కూడా ఈ-వోచర్ పై సంతకం చేసి పీఎం ఈ-డ్రైవ్ అంకితమైన పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి. సంతకం చేసిన ఈ-వోచర్ కొనుగోలుదారు, డీలర్‌కు ఎస్ఎంఎస్ ద్వారా పంపుతారు. ఆటో తయారీదారులు సంతకం చేసిన ఈ-వోచర్లను ప్రభుత్వానికి సమర్పించడం ద్వారా పథకం కింద డిమాండ్ ప్రోత్సాహకాల రీయింబర్స్‌మెంట్ క్లెయిమ్ చేయవచ్చు.

# డ్రాగన్ ఫ్రూట్ ద్వారా దద్దరిల్లే ఆదాయం.. నెలకు లక్షన్నర సంపాదిస్తున్న మహిళ



వ్యాపారమైనా, వ్యవసాయమైన నలుగురు పాటించే విధానం కంటే కొత్త విధానంలో వెళ్తే అధిక ఆదాయం పొందవచ్చని నిపుణులు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. ముఖ్యంగా వ్యవసాయం విషయంలోకి వస్తే మాత్రం నలుగురు సాగు చేసే పంటల కంటే కొత్త పంటలు సాగు చేస్తే మేలైన రాబడి వస్తుంది. ముఖ్యంగా పెరటి సాగు చేసే వారు చాలా తక్కువ స్థలంలో సాగు చేసి ఎక్కువ ఆదాయం పొందుతూ ఉంటారు. వ్యాపారమైనా, వ్యవసాయమైన నలుగురు పాటించే విధానం కంటే కొత్త విధానంలో వెళ్తే అధిక ఆదాయం పొందవచ్చని నిపుణులు ఎప్పుడూ చెబుతూ ఉంటారు. ముఖ్యంగా వ్యవసాయం విషయంలోకి వస్తే మాత్రం నలుగురు సాగు చేసే పంటల కంటే కొత్త పంటలు సాగు చేస్తే మేలైన రాబడి వస్తుంది. ముఖ్యంగా పెరటి సాగు చేసే వారు చాలా తక్కువ స్థలంలో సాగు చేసి ఎక్కువ ఆదాయం పొందుతూ ఉంటారు. ఇలాంటి వారికి ఓ మహిళ ఆదర్శంగా నిలిచింది. తన ఇంటిపై డ్రాగన్ ఫ్రూట్ పంటను సాగు చేస్తూ నెలకు లక్షన్నర పైగానే ఆదాయాన్ని ఆర్జిస్తుంది. కేరళలోని కొల్లంకు చెందిన రెమాభాయ్ ఓ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తూ 2022లో ఆమె పదవీ విరమణ చేశారు. రిటైర్‌మెంట్ లైఫ్‌ను హ్యాపీగా సాగుకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో తనకున్న 4 సెంట్ల ఇంటి స్థలంలోనే సాగుకు ఉపక్రమించింది. వినూత్నంగా సాగు చేయాలనే ఉద్దేశంతో డ్రాగన్ ఫ్రూట్ పంటను సాగు చేసింది. ఈ నేపథ్యంలో డ్రాగన్ ఫ్రూట్ పంట ద్వారా ఆమె ఎంత ఆర్జించిందో? ఓ సారి తెలుసుకుందాం. రెమాభాయ్ తన 4 సెంట్ల చిన్న స్థలంలో 90 కాంక్రీట్ స్తంభాలను నాటారు. ఒక్కో స్తంభం దగ్గర నాలుగు డ్రాగన్ ఫ్రూట్ మొక్కలను పాతారు. సాధారణంగా ఒక ఎకరం భూమిలో దాదాపు 500 డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు మాత్రమే ఉంటాయి. కానీ రెమాభాయ్ పద్ధతి ప్రకారం నాలుగు సెంట్లల్లో 360 మొక్కలను పాతారు. అనంతరం ఇంటి టెర్రస్‌పై కూడా కొన్ని మొక్కలను పెంచింది. అయితే ఆమె కుమారుడు మొదట్లో టెర్రస్‌పైకి మట్టిని తీసుకెళ్లే ఆలోచనను వ్యతిరేకించాడు. అయితే రెమాభాయ్ తక్కువ మట్టితో టెర్రస్ సాగు చేయాలని కేరళలోని అలువా నుండి 50 ప్లాస్టిక్ డ్రమ్ములను సేంద్రియ పద్ధతిలో సాగు చేయడం ప్రారంభించింది. ఆమె ప్రతి ప్లాస్టిక్ డ్రమ్ములో రెండు డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు పెంచడం ప్రారంభించింది. ఆరు నెలల తర్వాత పంట దిగుబడి ప్రారంభమైంది. ఒక్కో ప్లాస్టిక్ డ్రమ్ము నుంచి 30 డ్రాగన్ ఫ్రూట్స్ అంటే మొత్తం 1500 డ్రాగన్ పండ్లు దిగుబడి వచ్చాయి. ఒక్కో పండు సుమారు 600 గ్రాములు నుంచి 810 గ్రాములు ఉన్నాయి. రెమాబాయ్ ఆమె టెర్రస్‌లో పెరిగిన డ్రాగన్ ఫ్రూట్స్ ద్వారా రూ. 30,000 ఆమె 4 సెంట్ల ప్లాట్‌లో పెంచిన మొక్కల నుంచి రూ.40,000 సంపాదిస్తుంది. ఇలా ప్రతి 15 రోజులకు ఓ సారి దిగుబడి వస్తుంది. ఈ లెక్కన ఆమె సరాసరిన దిగుబడి వచ్చినప్పుడు నెలకు రూ.1.50 లక్ష వరకూ సంపాదిస్తుంది.

# జాబ్ పోయిందని ఉసూరుమంటూ కూర్చోలేదు.. ఏకంగా రూ. 249కోట్లతో..



చాలా మంది ఐఐటీ గ్రాడ్యుయేట్లు ఇటీవల సొంతంగా కంపెనీలు ప్రారంభిస్తున్నారు. అయితే మేం చెప్పబోయే ఈ వ్యక్తి.. ప్రపంచ కుబేరుడు, వ్యాపార దిగ్గజం అయిన ఎలాన్ మస్క్ కు చెందిన ఎక్స్(ట్విట్టర్) మాజీ ఉద్యోగి. మన దేశీయ నేపథ్యం కలిగిన టెకీ అతను. తాను ఉద్యోగం నుంచి బయటకొచ్చే సమయానికి నెలకు రూ. 100 కోట్లు అతని శాలరీ. అలాంటి వ్యక్తిని ఉన్న ఫళంగా ఎలాన్ మస్క్ ఉద్యోగంలో నుంచి తీసేశాడు. ఉద్యోగం అనేది జీవితానికి అవసరం. కానీ ఉద్యోగమే జీవితం కాదు. ఈ విషయాన్ని గ్రహించిన వారు జీవితంలో ఉన్నత స్థానానికి ఎదుగుతారు. ఇది మేం చెబుతున్న విషయం కాదు. అనేక మంది నిపుణులు వివరిస్తున్న సత్యం. చాలా మంది చేస్తున్న ఉద్యోగం హఠాత్తుగా ఊడిపోగానే అంతా అయిపోయిందనే భావనలోకి వెళ్తారు. త్వరితగతిన మరో ఉద్యోగం కోసం వెతుకులాట ప్రారంభిస్తారు. కానీ చాలా తక్కువ మంది మాత్రమే ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు సృష్టించాలని తాపత్రయపడతారు. వారే సొంతగా వ్యాపారాన్ని ప్రారంభించాలని ఆలోచిస్తారు. అలాంటి ఓ ఐఐటీ గ్రాడ్యుయేట్ మీకు ఈ రోజు పరిచయం చేయబోతున్నాం. చాలా మంది ఐఐటీ గ్రాడ్యుయేట్లు ఇటీవల సొంతంగా కంపెనీలు ప్రారంభిస్తున్నారు. అయితే మేం చెప్పబోయే ఈ వ్యక్తి.. ప్రపంచ కుబేరుడు, వ్యాపార దిగ్గజం అయిన ఎలాన్ మస్క్ కు చెందిన ఎక్స్(ట్విట్టర్) మాజీ ఉద్యోగి. మన దేశీయ నేపథ్యం కలిగిన టెకీ అతను. తాను ఉద్యోగం నుంచి బయటకొచ్చే సమయానికి నెలకు రూ. 100 కోట్లు అతని శాలరీ. అలాంటి వ్యక్తిని ఉన్న ఫళంగా ఎలాన్ మస్క్ ఉద్యోగంలో నుంచి తీసేశాడు. కానీ అతను మరో ఉద్యోగం కోసం చూడలేదు. తానే ఓ ఏఐ కంపెనీని స్థాపించి, ఆదర్శంగా నిలిచాడు. అతనే పరాగ్ అగర్వాల్. ఇతని సక్సెస్ జర్నీ గురించి తెలుసుకుందాం. అగర్వాల్ ప్రస్థానం ఇది..


ఐఐటీ-జేఈఈ ఆల్ ఇండియా (ఏఐఆర్)77 ర్యాంకర్.. భారతీయ సంతతికి చెందిన పరాగ్ అగర్వాల్ ప్రస్తుత ఎక్స్(గతంలో ట్విట్టర్) సీఈఓగా పనిచేశారు. ఆ సమయంలో భారత మీడియా ఆయన దృష్టిని ఆకర్షించారు. అప్పట్లో ఆయన జీతం రూ. 8కోట్లు. దీనికి అదనంగా రూ. 94 కోట్ల విలువైన కంపెనీ స్టాక్ యూనిట్లను కలిగి ఉన్నారు. వీటి మొత్తం రూ. 100కోట్ల కంటే ఎక్కువ. ఈ క్రమంలో ట్విట్టర్ ను ఎలాన్ మస్క్ చేజిక్కించుకున్నారు. 44 బిలియన్ డాలర్ల భారీ మొత్తంతో కొనుగోలు చేశారు. ఆ తర్వాత అనేక కార్యనిర్వాహక మార్పులు చేశారు. ఈ క్రమంలో అప్పటి కంపెనీ సీఈఓ అయిన పరాగ్ అగర్వాల్ ను తొలగించారు.

అగర్వాల్‌ను ఎందుకు తొలగించారు..

బ్లూమ్ బెర్గ్ కర్ట్ వాగ్నర్ రాసిన పుస్తకం ప్రకారం, బిలియనీర్ ప్రైవేట్ జెట్ స్థానాన్ని ట్రాక్ చేస్తున్న ఖాతాను బ్లాక్ చేయమని ఎలోన్ మస్క్ చేసిన అభ్యర్థనను పరాగ్ తిరస్కరించారు. ఇది ట్విట్టర్ కొనుగోలు ఒప్పందానికి ముందు జరిగింది. మస్క్ ట్విట్టర్లో చేరిన వెంటనే, అతను పరాగ్ అగర్వాల్ ను తొలగించారు. ఆ తర్వాత బిలియనీర్లకు చెందిన జెట్ల ఖాతా ట్రాకింగ్ లొకేషన్ బ్లాక్ చేయడం ప్రారంభమైంది.

ట్విట్టర్ తర్వాత అగర్వాల్ జీవితం..

లేఆఫ్ తర్వాత, పరాగ్ అగర్వాల్ దాదాపు రూ. 400 కోట్లను సీవియరెన్స్ పే(పరిహారం) పొందేందుకు అర్హులు. కానీ అతనికి ఎలాంటి పరిహారం అందలేదు. పర్యవసానంగా, అగర్వాల్, ఇతర మాజీ ట్విటర్ ఎగ్జిక్యూటివ్స్ మస్క్ పై దావా వేశారు. తమకు రూ. 1000 కోట్లకు పైగా విభజన చెల్లింపులు ఇవ్వాల్సి ఉందని కేసు వేశారు. పరాగ్ అగర్వాల్ ఇప్పుడు ఏఐ రంగంలో పురోగతి సాధిస్తున్నారు. అతను తన కొత్త వెంచర్ ప్రారంభించారు. దీని కోసం రూ. 249 కోట్ల గణనీయమైన నిధులను సమీకరించినట్లు చెబుతున్నారు. అతని స్టార్టప్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ తోపనిచేసే డెవలపర్ల కోసం సాఫ్ వేర్ ను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించింది. ఇది ఓపెన్ ఏఐ చాట్ జీపీటీ వంటివి అభివృద్ధి చేయడంలో సాయపడతాయి. కొన్ని ఆన్ లైన్ నివేదికల ప్రకారం ఓపెన్ ఏఐ ప్రారంభ మద్దతుదారు వినోద్ ఖోస్లా నేతృత్వంలోని ఖోస్లా వెంచర్స్ అగర్వాల్ కంపెనీలో పెట్టుబడికి నాయకత్వం వహించినట్లు చెబుతున్నారు. అదనంగా, ఇండెక్స్ వెంచర్స్, ఫస్ట్ రౌండ్ క్యాపిటల్ కూడా ఫండింగ్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి.




# మూవీ రివ్యూ : మత్తు వదలరా-2

ఐదేళ్ల కిందట పెద్దగా అంచనాల్లేకుండా విడుదలై మంచి విజయం సాధించిన సినిమా.. మత్తు వదలరా. కీరవాణి చిన్న కొడుకు శ్రీ సింహా హీరోగా.. పెద్ద కొడుకు కాలభైరవ సంగీత దర్శకుడిగా పరిచయమైన చిత్రమది. ఈ సినిమాతో మెప్పించిన రితేష్ రాణా.. మళ్లీ ఇప్పుడు అదే టీంతో సీక్వెల్ తీశాడు. ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'మత్తు వదలరా-2' విశేషాలేంటో చూద్దాం పదండి. డెలివరీ బాయ్స్ గా పని చేసే బాబు మోహన్ (శ్రీ సింహా).. బుజ్జి (సత్య) ఓ డ్రగ్ రాకెట్ కేసులో ఇరుక్కుని తమ ఉపాధి కోల్పోయాక.. లంచాలు ఇచ్చి నేరాలను ఛేదించడానికి ఏర్పాటు చేసిన స్పెషల్ టీం 'హి'లో ఉద్యోగాలు సంపాదిస్తారు. అక్కడ కిడ్నాప్ కేసులను ఛేదించడంలో నైపుణ్యం సంపాదించి.. కిడ్నాపర్ల నుంచి రికవరీ చేసే డబ్బుల్లో కొంత నొక్కేయడం ద్వారా ఆర్థికంగా బలపడే ప్రయత్నం చేస్తుంటారు. ఈ క్రమంలో ఒక అమ్మాయి కిడ్నాప్ కేసును అనధికారికంగా డీల్ చేయడం ద్వారా రూ.2 కోట్లు కొట్టేయడానికి బాబు-బుజ్జి ప్లాన్ చేస్తారు. కానీ ఎవరో చేసిన కుట్రలో భాగంగా వీళ్లిద్దరూ ఓ హత్య కేసులో చిక్కుకుంటారు. ఇంతకీ హత్యకు గురైన వ్యక్తి ఎవరు.. అతణ్ని చంపింది ఎవరు.. వీళ్లిద్దరినీ ఎందుకు ఇరికించారు.. ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం తెర మీదే చూసి తెలుసుకోవాలి. కథనం-విశ్లేషణ: మత్తువదలరా.. ఐదేళ్ల కిందట తెలుగు ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని పంచిన చిత్రం. ఓవైపు నవ్విస్తూనే.. ప్రేక్షకులు ఊహించని ట్విస్టులతో థ్రిల్ చేసిందా సినిమా. అలాంటి సినిమాకు సీక్వెల్ అంటే.. ప్రేక్షకులు ఎంతో ఆశిస్తారు. ఇందులో పార్ట్-1కు మించిన ఫన్.. థ్రిల్స్.. బిగితో సాగే కథ ఉంటుందని అనుకుంటారు. టీజర్.. ట్రైలర్ చూస్తే అంచనాలను అందుకునే సినిమాలాగే కనిపించింది 'మత్తు వదలరా-2'. కానీ సినిమా ఒకింత నిరాశకు గురి చేస్తుంది. కథ పరంగా పార్ట్-1లో ఉన్న బిగి.. కొత్తదనం ఇందులో కనిపించదు. మళ్లీ డ్రగ్స్ నేపథ్యంలోనే కథను అల్లినప్పటికీ.. మొదటి భాగంలోలా ఆశ్చర్యపరిచేలా ఈసారి కాన్సెప్ట్ ను డీల్ చేయలేకపోయాడు రితేష్ రాణా. చెప్పుకోవడానికి మలుపులు చాలా ఉన్నా.. అవి తెర మీద అనుకున్నంతగా పేలలేదు. కామెడీయే లక్ష్యంగా పూర్తిగా నాన్ సీరియస్ గా కథను నడిపించడం.. సీన్లు మరీ ఇల్లాజికల్ గా సాగడంతో ప్రేక్షకులు సినిమాను సీరియస్ గా తీసుకునే అవకాశం లేకపోయింది. ఐతే ప్రేక్షకులను థ్రిల్ చేయడంలో ఫెయిలైన ఈ సినిమా.. నవ్వించడంలో మాత్రం విజయవంతమైంది. ఆ బాధ్యతను ప్రధానంగా కమెడియన్ సత్యనే తీసుకున్నాడు. తన పాత్రతో కనెక్ట్ అయితే చాలు.. టైంపాస్ కావడం కష్టమేమీ కాదు. కానీ కామెడీకి మించి ఆశిస్తే మాత్రం నిరాశ తప్పదు. 'రంగబలి' అనే ఫ్లాప్ సినిమాలో కూడా తన టిపికల్ కామెడీతో అదరగొట్టాడు సత్య. తన కామెడీ టైమింగ్ కు సరిపోయే పాత్ర రాసి.. మంచి వన్ లైనర్స్ తన నోటికందిస్తే చాలు.. తనదైన టైమింగ్ తో ప్రేక్షకులకు నవ్వులు పంచుతాడు సత్య. 'మత్తు వదలరా'లో అతడికి అలాంటి పాత్రే పడింది. ఈ సినిమా తర్వాత రితేష్ రాణా తీసిన 'హ్యాపీ బర్త్ డే' సినిమాగా నిరాశపరిచినా.. అందులో కూడా సత్య కామెడీ వరకు బాగా క్లిక్ అయింది. సత్య కామెడీ టైమింగ్ కు సరిపోయేలా ట్రెండీ.. స్పూఫ్ తరహా కామెడీ రాయడంలో రితేష్ రాణాకు ఉన్న నైపుణ్యం 'మత్తువదలరా-2'కు పెద్ద ప్లస్అ యింది. ఈసారి రైటర్ కమ్ డైరెక్టర్ రితేష్ రాణా.. కథ సహా మిగతా అంశాలన్నింటికంటే సత్య పాత్రను ఎలివేట్ చేయడం మీదే తన ఫోకస్ అంతా పెట్టాడా అనిపిస్తుంది. అతను రాసిన ట్రెండీ వన్ లైనర్స్ కు తన మేనరిజమ్స్.. టిపికల్ కామెడీ టైమింగ్ జోడించి ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తాడు సత్య. ఓవైపు సీరియస్ గా కథ నడుస్తున్నా.. దాని గురించి పట్టించుకోవడం మానేసి సత్య పాత్ర వేసే వేషాలు చూసి నవ్వుకునే పరిస్థితి ఉండడం 'మత్తు వదలరా-2'కు ప్లస్సే కాదు మైనస్ కూడా. సత్య కామెడీ మినహా సినిమాలో చెప్పుకోదగ్గ ప్రత్యేకతలేమీ లేవు. ప్రేక్షకులను కన్విన్స్ చేయని ట్విస్టులు.. నాన్ సీరియస్ గా సాగే కథాకథనాలు 'మత్తు వదలరా-2'ను సాధారణమైన సినిమాగా




మార్చాయి. 'మత్తు వదలరా'లో కూడా ప్రధాన పాత్రధారుల పాత్రలు కామెడీగా.. అల్లాటప్పాగా సాగినా.. అందులో కథ మాత్రం మంచి బిగితో సాగుతుంది. డ్రగ్స్ కాన్సెప్ట్ ను డీల్ చేసిన విధానం ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. కానీ 'మత్తు వదలరా-2'లో మాత్రం ఆ ఇంటెన్సిటీ ఎంతమాత్రం కనిపించదు. హై ప్రొఫైల్ కేసులను డీల్ చేసే 'హి' టీంలోకి ఆవారాగాళ్లయిన హీరో అతడి ఫ్రెండు చేరడంతోనే అక్కడి వ్యవహారమంతా నాన్ సీరియస్ గా మారిపోతుంది. వీళ్లు చాలదన్నట్లు ఉన్నతాధికారి పాత్రలో సునీల్ సైతం మరీ కామెడీగా కనిపించడంతో అక్కడ జరిగే తంతంతా మొక్కుబడి వ్యవహారంలా కనిపిస్తుంది. దీని వల్ల హీరో.. తన ఫ్రెండు మర్డర్ కేసులో చిక్కుకున్నా.. వాళ్లను ఓ పథకం ప్రకారం ఇరికించినట్లు చూపించినా.. 'హి' టీం అంతా వాళ్ల వెంట పడుతున్నా.. టెన్షన్ గా అనిపించదు. పీకల్లోతు ఇరుక్కున్నట్లు కనిపించాక కూడా హీరో తన ఫ్రెండు తాపీగా ఎక్కడ పడితే అక్కడ తిరిగేస్తుంటారు. ఏం కావాలంటే అది చేసేస్తుంటారు. సన్నివేశాలు ఇలా సాగుతున్నపుడు ఇక ఉత్కంఠ ఏముంటుంది.. ఏదైనా ట్విస్ట్ వచ్చినా థ్రిల్లవడానికి అవకాశమెక్కడుంది? ప్రథమార్ధంలో కథలో ట్విస్ట్ రావడానికి ముందు.. తర్వాత కూడా సత్య కామెడీనే ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తుంది. కొన్ని సీన్లలో కామెడీ బాగా పేలడంతో.. కొన్ని రేసీ సీన్లతో ప్రథమార్ధం మంచి టెంపోతో సాగుతుంది. ఇక వెన్నెల కిషోర్ రంగ ప్రవేశంతో రెండో అర్ధం ఇంకా వేగం అందుకుంటుందని ఆశిస్తే.. ఆశ్చర్యకరంగా తన ఎపిసోడ్ కథనానికి బ్రేకులు వేసింది. సినిమా హీరో యువగా కిషోర్ యాక్ట్స్ పెద్దగా నవ్వించవు. లెంగ్తీగా సాగే తన ఎపిసోడ్ నవ్వించకపోగా.. విసిగిస్తుంది. కిషోర్ పాత్ర చివరికి సీరియస్ గా ముగియడం నిరాశ పరుస్తుంది. ఇక్కడ్నుంచి ఒకదాని వెంట ఒకటి ట్విస్టులు వస్తూనే ఉంటాయి కానీ.. ఏవీ థ్రిల్లింగ్ గా మాత్రం అనిపించవు. అసలు కుట్రధారి ఎవరు అనే విషయాన్ని చూపిస్తున్నపుడు కూడా ప్రేక్షకుల్లో పెద్దగా ఎగ్జైట్మెంట్ ఉండదు. కథ.. ట్విస్టులు అన్నీ తోచినట్లు రాసుకుంటూ వెళ్లిపోయారు తప్ప.. వాటిని కన్విన్సింగ్ గా.. ఆసక్తికరంగా ప్రెజెంట్ చేయలేకపోవడం వల్ల 'మత్తు వదలరా-2' అంత ప్రత్యేకమైన సినిమాగా అనిపించదు. 'మత్తు వదలరా' తరహాలోనే ఇందులో కూడా సీరియల్స్ మీద సెటైర్లు వేస్తూ ఒక ట్రాక్ నడిపించారు కానీ.. అది పెద్దగా పేలలేదు. కేవలం సత్య కామెడీ మీద సినిమా సోసోగా నడిచిపోయింది కానీ.. 'మత్తు వదలరా'కు ఇది అస్సలు మ్యాచ్ చేసే సినిమా కాదు. కథాకథనాల విషయంలో ఎక్కువ అంచనాలు పెట్టుకోకుండా ట్రెండీగా సాగే కామెడీ కోసం యువ ప్రేక్షకులు 'మత్తు వదలరా-2'పై ఓ లుక్కేయొచ్చు. నటీనటులు: శ్రీ సింహా పాత్ర 'మత్తు వదలరా' తరహాలోనే సాగడంతో నటన కూడా అందుకు తగ్గట్లే సాగింది. ఈ పాత్రకు అతను యాప్ట్ అనిపించాడు. తొలి సినిమాతో పోలిస్తే అనుభవం మీద లుక్.. నటన.. డైలాగ్ డెలివరీ మెరుగు పడ్డాయి. సినిమాలో పేరుకు తనే హీరో కానీ.. అసలైన హీరో మాత్రం సత్యనే. మిగతా ఆర్టిస్టులందరినీ పక్కకు నెట్టేసి అతను చెలరేగిపోయాడు. ప్రతి సీన్లోనూ తన హావభావాలు.. డైలాగులు ప్రేక్షకులను నవ్విస్తాయి. సునీల్ లాంటి ఒకప్పటి ఎలైట్ కమెడియన్ ఇందులో ఉండి కూడా ఎక్కడా నవ్వించలేకపోయాడు కానీ.. సత్య మాత్రం బోలెడన్ని నవ్వులు పంచాడు. ఫరియా అబ్దుల్లా పాత్ర సోసోగా అనిపిస్తుంది. తన నటన ఓకే. గత సినిమాలతో పోలిస్తే ఇందులో కొంచెం ట్రెండీగా.. బోల్డుగా కనిపించింది. రోహిణి కొంచెం భిన్నమైన పాత్రే చేసింది కానీ.. అదంత ఇంపాక్ట్ వేయలేదు. ఆకాష్ పాత్రలో అజయ్ బాగానే చేశాడు. రాజా చెంబ్రోలు పాత్ర గజిబిజిగా అనిపిస్తుంది. తన నటన ఓకే. సాంకేతిక వర్గం: పాటలు లేని ఈ సినిమాలో కాలభైరవ తన నేపథ్య సంగీతంతో ఆకట్టుకున్నాడు. ఫస్ట్ పార్ట్ మాదిరే ట్రెండీ మ్యూజిక్ తో సినిమాను ముందుకు నడిపించాడు. సినిమా నడతకు తగ్గట్లుగా కొంచెం క్రేజీగా సాగుతుంది స్కోర్. సురేష్ సారంగం ఛాయాగ్రహణం బాగానే సాగింది. నిర్మాణ విలువలు యాప్ట్ అనిపిస్తాయి. 'మత్తు వదలరా'తో ఆశ్చర్యపరిచిన రితేష్ రాణా.. అంతటి బిగిని ఈ సినిమాలో చూపించలేకపోయాడు. తన నరేషన్ కామెడీకి బాగానే సూటవుతోంది కానీ.. అసలు కథను చెప్పడంలో మాత్రం మైనస్ అవుతోంది. విడివిడిగా చూస్తే కామెడీ సీన్లు బాగా అనిపిస్తాయి కానీ.. అతను కథను ఆసక్తికరంగా..బిగితో చెప్పలేకపోయాడు. 'హ్యాపీ బర్త్ డే'తో పోలిస్తే మెరుగైన సినిమా తీశాడు కానీ.. 'మత్తు వదలరా'ను మాత్రం అతను మ్యాచ్ చేయలేకపోయాడు. రచయితగా.. దర్శకుడిగా అతడికి యావరేజ్ మార్కులు పడతాయి.

# 'దేవర'పై అంచనాలు తప్పాయా.. యుఎస్‌కు వెళ్లిపోతున్న తారక్..



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రలో నటించారు. సెప్టెంబర్ 27న విడుదలకు సిద్ధమైన ఈ సినిమాపై.. ఎప్పుడైతే ట్రైలర్ విడుదలయిందో.. అప్పటి నుంచి సినీ అభిమానులు, నెటిజన్లు ఈ సినిమాను చూస్తున్న కోణం పూర్తిగా మారిపోయింది. ముఖ్యంగా ట్రైలర్ చూసిన వారంతా చప్పగా ఉందంటూ.. 'పాదఘట్టం 2' అంటూ పెదవి విరుస్తుండటం గమనార్హం. ఈ సినిమాపై మేకర్స్ ఎంతగా హడావుడి చేసినా.. అనుకున్నంత హైప్ మాత్రం రావడంలేదనేలా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కసారిగా ఇలా అంచనాలు తగ్గిపోవడంతో సినిమా టీమ్‌కు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి నెలకొందని టాక్ వినబడుతోంది. నిజానికి 'దేవర' సినిమాకు ఈ గతి పట్టడానికి కారణం కూడా చిత్ర యూనిట్ అత్యుత్సాహమే. సినిమా మేకింగ్‌లో ఉండగానే అనవసరమైన హైప్‌ను తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. 'దేవర' సినిమా టాలీవుడ్ 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' అంటూ గతంలో కళ్యాణ్ రామ్ చేసిన వ్యాఖ్యలకు తోడు, 'దేవర'కు వర్క్ చేసిన డబ్బింగ్ ఆర్టిస్టులు చెప్పిన కబుర్లు, కామెంట్లు చూసి ఆడియన్స్ ఈ సినిమాను మరీ ఎక్కువ ఊహించుకోగా.. తీరా ట్రైలర్ విడుదలైన తర్వాత ఏ ఒక్క యాంగిల్‌లోనూ కొత్తదనం కనిపించలేదు. ప్రతి షాట్ 'ఆచార్య'నే తలపిస్తుండటంతో అభిమానులకు సైతం నీరసం వచ్చేసింది. అంచనాలు పెరిగితే, దానికి తగ్గ విషయం సినిమాలో ఉండాలి.. లేకుంటే ఆడియన్స్ నిరాశ పడే ఛాన్స్ ఉంటుందని 'దేవర' విషయంలో క్లియర్‌గా కనిపిస్తోంది. ఈ క్రమంలో యంగ్ హీరోలతో కలిసి ఎన్టీఆర్ 'దేవర' సినిమాను పైకి లేపే ప్రయత్నాల్లో ఉన్నారు. సిద్దు జొన్నలగడ్డ, విశ్వక్‌లతో కలిసి జూనియర్ ఎన్టీఆర్‌ను ఇంటర్వ్యూ చేయించి.. 'దేవర'కు జరిగిన డ్యామేజ్‌ను కాస్తైనా తగ్గించాలనే ఆలోచనలో టీమ్ ఉంది. ఇక కొరటాల శివ గత చిత్రం 'ఆచార్య'తో పోలిక 'దేవర'ను సోషల్ మీడియాలో బాగా ఇబ్బంది పెడుతోంది. దీన్ని ఎలా హ్యాండిల్ చేయాలో టీమ్‌కు కూడా అర్థం కావడంలేదట. ఇన్ని డ్రాబ్యాక్‌ల మధ్య 'దేవర'కు ఇండియాలో వసూళ్లు వస్తాయా? రావా? అనేలా అనుమానాలు ఎక్కువయ్యాయి. చివరికి ఎన్టీఆర్ కూడా ఈ సినిమా రిలీజ్ టైమ్‌కు యుఎస్‌కు వెళ్లిపోవాలని డిసైడ్ అవడంతో.. చివరి మూమెంట్‌లో ఎన్టీఆర్ కూడా చేతులెత్తేస్తున్నాడనేలా అప్పుడే టాక్ మొదలైంది. కాలిఫోర్నియాలో జరగబోయే బియాండ్ ఫెస్ట్‌లో 'దేవర' ప్రదర్శనకు జూనియర్ ఎన్టీఆర్ అమెరికా వెళుతున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి.. 'దేవర' ఎలా గట్టెక్కుతాడో..

# నేను సీరియల్ డేటర్‌ని
# చాలామంది బోయ్ ఫ్రెండ్స్ ఉన్నారు: రెజీనా ప్రవీణ్ సత్తారు




రొటీన్ లవ్ స్టోరి సినిమాతో కథానాయికగా పరిచయమైన చెన్నై భామ రెజీనా కసాండ్రా.. ఆ తర్వాత టాలీవుడ్ కోలీవుడ్ లో చాలా చిత్రాల్లో నటించింది. కానీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. ఒకప్పుడు తెలుగు చిత్రసీమలో చాలా యాక్టివ్‌గా ఉన్న రెజీనా ఇటీవల పూర్తిగా స్లో అయ్యింది. గత ఐదు సంవత్సరాలుగా కేవలం నాలుగు తెలుగు చిత్రాలలో మాత్రమే కనిపించింది. ఎవరు, తలైవి, సాకిని డాకిని చిత్రాలతో పాటు ఆచార్యలో ఒక ప్రత్యేక పాటలో కనిపించింది. అయితే ఇప్పుడు ఉత్సవం సినిమాతో మళ్లీ తెలుగులోకి రీ ఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార ఇంటర్వ్యూలలో రెజీనా తన నిజ జీవిత సంబంధాల గురించి వెల్లడించింది. కపటత్వం అంటే ఏమిటో తెలియని అమ్మాయిగా రెజీనాకు పేరుంది. తన డేటింగుల విషయంలోను దాపరికం లేకుండా దానిని ప్రూవ్ చేసింది. రెజీనాను విలేకరులు వ్యక్తిగత జీవితం గురించి ప్రశ్నించగా.. తాను సీరియల్ డేటర్ అని వ్యాఖ్యానించింది. పలువురితో డేటింగులు చేసానని అంగీకరించింది. ప్రస్తుతానికి డేటింగ్ నుండి విరామం తీసుకున్నానని చెప్పింది. ఏం చేయాలో చెప్పడానికి ఇష్టపడని హైపర్-ఇండిపెండెంట్ మహిళగా తనను తాను అభివర్ణించుకుంది. రెజీనా తన మాజీ బాయ్‌ఫ్రెండ్‌లలో ఒకరి తల్లిదండ్రులు తన ఫిల్టర్ లెస్ మాటలకు ఆశ్చర్యపోయారని కూడా తెలిపింది. యువహీరో సందీప్ కిషన్‌తో తనకు ఉన్న స్నేహం గురించి ఈ సందర్భంగా ఓపెనైంది. మేమిద్దరం టామ్ అండ్ జెర్రీ టైప్. కేవలం మంచి స్నేహితులు మాత్రమే.. మేం ఎప్పుడూ డేటింగ్ చేయలేదు అని చెప్పింది.

# నడుము సొగసులో టెలివిజన్ నటి గ్లామర్ బ్లాస్ట్




ఈ మధ్యకాలంలో తన గ్లామర్ తో సోషల్ మీడియాలో షేక్ చేస్తోన్న బ్యూటీ ఎవరంటే జ్యోతి పూర్వజ్ అని చాలా మంది చెబుతారు. ఈ బ్యూటీ పేరు ఎక్కువగా సోషల్ మీడియాలో వినిపిస్తోంది. అమ్మడు బిగ్ బాస్ సీజన్ 8లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీతో పాల్గొనబోతోందని గత కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీంతో జ్యోతి పూర్వజ్ గురించి సోషల్ మీడియాలో ఎక్కువ మంది వెతుకుతున్నారు. కర్ణాటకకి చెందిన జ్యోతి పూర్వజ్ జ్యోతి రాయ్ పేరుతో సీరియల్స్ లో నటిగా కెరియర్ స్టార్ట్ చేసింది. తెలుగులో గుప్పెడంత మనసు సీరియల్ లో హీరో తల్లి పాత్రలో జ్యోతి రాయ్ నటించింది. ఆ సీరియల్ జ్యోతి రాయ్ కి మంచి ఇమేజ్ తీసుకొచ్చింది. తరువాత టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ సుకు పూర్వజ్ తో కొంతకాలం లివింగ్ రిలేషన్ లో ఉంది. సుకు పూర్వజ్ దర్శకత్వంలో మాస్టర్ పీస్ అనే సినిమాలో జ్యోతి రాయ్ ఫీమేల్ లీడ్ రోల్ లో నటిస్తోంది.

# తెలుగు త్రిష వెర్సస్ తమిళ త్రిష



తెలుగు, తమిళ భాషల్లో ఒకప్పుడు నంబర్ వన్ కథానాయిక స్థానానికి గట్టి పోటీదారుగా ఉండేది త్రిష. సిమ్రన్ తర్వాత ఆ స్థాయిలో దక్షిణాదిన ఆధిపత్యం చలాయించిన హీరోయిన్ ఆమే. ఐతే కొన్నేళ్ల తర్వాత ఆమె ప్రభ తగ్గిపోయింది. కెరీర్ ముగింపు దశకు వచ్చేయడంతో పెళ్లి వైపు అడుగులు వేయాలనుకుంది. కానీ ఆ బంధం నిశ్చితార్థం వరకే పరిమితమైంది. ఆపై మళ్లీ ఆమె సినిమాల్లో బిజీ అయింది. ఆశ్చర్యకరంగా సెకండ్ ఇన్నింగ్స్‌లో మళ్లీ ఆమె మంచి స్థాయిని అందుకుంది. తమిళం, తెలుగులో పెద్ద పెద్ద సినిమాల్లో నటిస్తూ బిజీ యాక్ట్రెస్ అయిపోయింది. గత ఏడాది విజయ్ మూవీ 'లియో'లో ఆమెనే కథానాయికగా నటించింది. ఇప్పుడు కమల్ హాసన్ మూవీ 'థగ్ లైఫ్'బీ అజిత్ సినిమా 'విడా ముయర్చి'తో పాటు తెలుగులో మెగాస్టార్ చిరంజీవి సరసన 'విశ్వంభర'లో త్రిష నటిస్తుండడం విశేషం. ఇంకా పెద్ద విశేషం ఏంటంటే.. సంక్రాంతికి అటు తమిళంలో, ఇటు తెలుగులో త్రిష నటించిన భారీ చిత్రాలు విడుదల కాబోతున్నాయి. చిరు సినిమా 'విశ్వంభర' జనవరి 10కి ఎప్పుడో ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇక అజిత్ మూవీ 'విడా ముయర్చి'ని ముందు దీపావళికి అనుకున్నారు కానీ.. ఇప్పుడు ఆలోచన మారింది. షూట్ ఆలస్యం అవుతుండడంతో ఆ మూవీని సంక్రాంతికి వాయిదా వేశారు. ఆ పండక్కి సినిమా రావడం ఖాయం. తమిళంలో వేరే సినిమాలు కూడా రేసులో ఉన్న అందరి దృష్టి అజిత్ మూవీ మీదే ఉండనుంది. తెలుగులో కూడా 'విశ్వంభర'నే నంబర్ వన్ మూవీగా మారబోతోంది. ఇలాంటి రెండు భారీ చిత్రాల్లో త్రిషనే కథానాయికగా నటించడం విశేషమే. 20 ఏళ్ల కెరీర్ తర్వాత, 40 ఏళ్ల వయసులో ఇంత క్రేజీ సినిమాల్లో కథానాయికగా సంక్రాంతి లాంటి క్రేజీ సీజన్లో ప్రేక్షకులను పలకరించబోతుండడం చాలా ప్రత్యేకం.

# బోల్డ్ కాన్సెప్టులతో దూసుకెళ్తున్న త్రిప్తి డిమ్రి



బోల్డ్ కాన్సెప్టులు ఇప్పుడు బోలెడు వస్తున్నాయి. ఊ అంటే చాలు దర్శకుల మైండ్ సెట్ అటు వైపే వెళ్తుంది. మరీ ముఖ్యంగా బాలీవుడ్‌లో అయితే రిస్కీ కథల్నే ఎక్కువగా ఎంచుకుంటున్నారు నిర్మాతలు. అలాంటి కథలకు ఓ హీరోయిన్ కేరాఫ్ అడ్రస్ అవుతుంది. మళ్లీ ఆమె చిన్న హీరోయిన్ కాదు.. దేశాన్ని ఊపేసిన బ్యూటీ. మరి ఎవరా హీరోయిన్..? ఏంటా బోల్డ్ కథలు..? ఇండస్ట్రీలో లక్ ఎవరికి ఎప్పుడెలా కలిసొస్తుందో చెప్పలేం..? త్రిప్తి డిమ్రి విషయంలోనూ ఇదే జరుగుతుంది. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న రాని గుర్తింపు.. యానిమల్ అనే ఒక్క సినిమాతో.. అది కూడా కేవలం 30 నిమిషాల నిడివితో వచ్చింది. బాబీ 2 అంటూ సోషల్ మీడియా షేకైపోయింది. రష్మిక కంటే పాపులర్ అయ్యారు ఈ బ్యూటీ. మరీ ముఖ్యంగా బోల్డ్ కథలకు కేరాఫ్ అడ్రస్ అవుతున్నారు త్రిప్తి. తాజాగా ఈమె నటిస్తున్న విక్కీ విద్యా కా ఓ వాలా వీడియో సినిమా ట్రైలర్ విడుదలైంది. స్త్రీ 2తో సెన్సేషనల్ హిట్ కొట్టిన రాజ్ కుమార్ రావు ఇందులో హీరో. ఓ మెమోరీగా ఉండాలని తమ ఫస్ట్ నైట్ వీడియోను షూట్ చేసుకుని ఓ సీడిలో పెట్టుకుంటారు కొత్త జంట. తీరా చూస్తే ఆ సీడీని దొంగిలిస్తారు.. ఆ తర్వాత ఏం జరిగిందనేది విక్కీ విద్యా కా ఓ వాలా వీడియో కథ. లైన్ బోల్డ్‌గానే ఉన్నా.. కథను కామెడీగా చెప్పారు దర్శకుడు రాజ్ శాండిల్యా. ఆ మధ్య విక్కీ కౌశల్ బ్యాడ్ న్యూస్‌లోనూ ఇలాంటి రిస్కీ కారెక్టరే చేసారు త్రిప్తి డిమ్రి. ఇద్దరు అబ్బాయిలను ప్రేమించాక.. గర్భం దాల్చడం.. వాళ్లలో బిడ్డకు తండ్రి ఎవరో కనుక్కోవడమే కథ. తాజాగా ఫస్ట్ నైట్ వీడియోపై సినిమా చేసారు ఈ భామ. మొత్తానికి 30 ప్లస్‌లో వచ్చిన క్రేజ్ కాపాడుకోడానికి.. రిస్కీ రోల్సే బెటర్ అంటున్నారు త్రిప్తి.

# ప్రణతి షిండేతో రాహుల్ పెళ్లి!



**ముంబై :** ఎవరైనా పెళ్లి చేసుకుంటున్నారంటే తోటి స్నేహితులకు, కుటుంబ సభ్యులకు చాలా ఆసక్తి ఉంటుంది. అమ్మాయి ఎవరు? ఎక్కడ ఉంటుంది? అనే వివరాల కోసం వెంటనే ఆరాధిస్తారు. అలాగే సినీ ఇండస్ట్రీకి చెందిన సెలబ్రెటీల పెళ్లి విషయం రాగానే వెంటనే వారు చేసుకోబోయేది ఎవరు? అని తెలుసుకునేందుకు ట్రై చేస్తారు. అయితే రాజకీయ నాయకుల పెళ్లిళ్ల గురించి పెద్దగా పట్టించుకోరు. కానీ మోస్ట్ ఎల్జిబుల్ బ్యాచ్ లర్, కాంగ్రెస్ జాతీయ నేత రాహుల్ గాంధీ పెళ్లి విషయం అనగానే దేశ వ్యాప్తంగా చర్చ సాగుతూ ఉంటుంది. ఎందుకంటే దేశంలో ప్రధాన ప్రతిపక్ష నేతగా కొనసాగుతున్న రాహుల్ గాంధీ వయసు మీద పడుతున్నా పెళ్లి గురించి ఎవరైనా అడిగితే సమాధానం దాటవేస్తూ వస్తున్నారు. కానీ తాజాగా ఆయన గురించి ఓ ఆసక్తి కర చర్చ సాగుతోంది. తొందర్లోనే ఓ రాజకీయ నాయకుడి కూతురును వివాహం చేసుకోబోతున్నారన్న ప్రచారం సాగుతోంది. కాంగ్రెస్ జాతీయ నేత రాజకీయాల్లో తనదైన ముద్ర వేస్తున్నాడు. ఒకప్పుడు ఆయన రాజకీయాల్లో పనికి రాడు అని అన్నవారు.. ఇప్పుడు ఆయన గురించి ప్రత్యేకంగా చర్చించుకుంటున్నారు. ఎందుకంటే ఎన్ని అడ్డంకులు, ఇబ్బందులు వచ్చినా కాంగ్రెస్ పార్టీని దేశ వ్యాప్తంగా తీసుకెళ్తూ కాపాడుతూ వస్తున్నాడు. అయితే ఇదే క్రమంలో రాహుల్ పెళ్లి ప్రస్తావన పై కూడా జోరుగా చర్చ సాగుతూ ఉంటుంది. తాను ప్రధాని అయిన తరువాతే పెళ్లి చేసుకుంటాడని రాహుల్ నిర్ణయం అని కొందరు అన్నారు. కానీ ఆ మధ్య లండన్ లో ఓ అమ్మాయితో కలిసి ఉన్న ఫొటోతో రకరకాలుగా ప్రచారం చేశారు. తాజాగా రాహుల్ ను ఓ అమ్మాయి పెళ్లి చేసుకోబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఆమె ఎవరో కాదు. మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ షిండె కుమార్తె. ఆమె పేరు ప్రణతి షిండే. ప్రస్తుతం షోలాపూర్ ఎస్సీ నియోజకవర్గం నుంచి ఎంపీగా ప్రాతినిథ్యం వహిస్తున్న ఈమెతో కలిసి రాహుల్ జోడో యాత్రలో కలిసి కనిపించారు. అంతేకాకుండా ఎంపీగా గెలిచిన తరువాత ప్రణతి షిండే రాహుల్ ను స్వయంగా ఇంటికి ఆహ్వానించించారు కూడా. ఇదే కాకుండా మే 13న రాయబరేలిలో జరిగిన ర్యాలీలో ప్రణతి షిండేను కొందరు రాహుల్ ను పెళ్లి చేసుకుంటారా? అని ప్రశ్నలు కూడా వేశారు. దీంతో ఆ సమాధానం రాహుల్ ఇవ్వాలని చెప్పిందంట. దీంతో రాహుల్ ను పెళ్లి చేసుకునేందుకు ప్రణతి ఇష్టంగా ఉన్నట్లు కొందరు చెబుతున్నారు. కానీ రాహుల్ నుంచి మాత్రం ఎటువంటి సమాధానం లేదు. కానీ ఈ ప్రచారం పై రాహుల్ ఎలా స్పందిస్తారోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే గత 20 నుంచి 30 ఏళ్లుగా రాహుల్ ఎవరిని పెళ్లి చేసుకుంటారోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొందరు తండ్రి లాగే రాహుల్ విదేశీ అమ్మాయిని పెళ్లి చేసుకుంటారని అన్నారు. మరికొందరు మాత్రం ఇండియన్ అమ్మాయినే పెళ్లాడుతారని చెప్పారు. మొత్తంగా రాహుల్ ఎవరిని పెళ్లి చేసుకుంటారో చూడాలి. ఒకవేళ రాహుల్ దీనిపై సానుకూలంగా స్పందిస్తారా? లేదా? అనేది ఆసక్తిగ మారింది.

# డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు - ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మారం, సెప్టెంబర్ -13: శనివారం పెద్దపల్లి జిల్లాలో జరగనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటన కు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండలం నంది మేడారం పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ డిప్యూటీ ముఖ్యమంత్రి సెప్టెంబర్ 14న ధర్మారంలో పర్యటించడం జరుగుతుందని, ఉపముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేశామని, పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేసి ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉపముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తున్నామని అన్నారు. సెప్టెంబర్ 14న ఉదయం 10.20 గంటలకు ధర్మారం మండలం నంది మేడారం పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ కు ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి, రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి చేరుకుంటారని అన్నారు. రోడ్డు మార్గం ద్వారా ధర్మారం మండలం కట్కెనపల్లి గ్రామానికి చేరుకొని అక్కడ 33/11 కేవిఏ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేస్తారని, అనంతరం ధర్మారం మండలం మార్కెట్ కమిటీ చేరుకుని స్థానికంగా ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో ఉప ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుందని కలెక్టర్ తెలిపారు. నంది మేడారం నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామానికి మధ్యాహ్నం 2.15 గంటలకు ఉపముఖ్యమంత్రి బృందం చేరుకుంటుందని, అక్కడ 132 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రజలతోహా ఇంట్రాక్ట్ అవుతారని అన్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ఉపముఖ్యమంత్రి బృందం పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చేరుకొని అక్కడ ఎస్ఈ ఎన్.పి.డి.సి.ఎల్ భవనం, 33/11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా ఉపముఖ్యమంత్రి బృందం పెద్దపల్లి పట్టణానికి చేరుకుని ఇక్కడ మార్కెట్ యార్డ్ 33/11 కేవి సబ్ స్టేషన్, పెద్ద రాతిపల్లి 33/11 కేవి సబ్ స్టేషన్, అమృత్ 2.0, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి. క్రింద త్రాగునీటి ప్రాజెక్టు, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేస్తారని, అనంతరం అక్కడ నిర్వహించే బహిరంగ సభలో డిప్యూటీ ముఖ్యమంత్రి పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. బహిరంగ సభ అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి పెద్దపల్లి వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ ద్వారా హైదరాబాద్ కుహా బయలుదేరుతారని కలెక్టర్ పేర్కొన్నారు.

# అగ్నిపథ్ లోనూ... రిజర్వేషన్లు



**భువనేశ్వర్ :** త్రివిధ దళాల్లో చేరే సైనికులకు సంబంధించి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన అగ్నిపథ్ పథకం దేశంలో తీవ్ర విమర్శలకు తావిచ్చింది. అగ్నిపథ్ పథకం కింద ఎంపికైన వారిని అగ్నివీరులుగా 4 ఏళ్ల పాటు సైన్యంలో పనిచేయించిన తర్వాత వారిని బయటకు పంపిస్తామని చెప్పడంతో యువతతోపాటు ప్రతిపక్ష పార్టీల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఇటీవల కేంద్ర ప్రభుత్వం అగ్నిపథ్ పథకంలో కొన్ని మార్పులను తీసుకువచ్చింది. మరోవైపు.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మాజీ అగ్నివీరులకు రిజర్వేషన్లు ప్రకటించారు. ఇక కొన్ని నెలల క్రితం ఒడిశాలో అధికారంలోకి వచ్చిన బీజేపీ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు మాజీ అగ్నివీరులకు ఒడిశా ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. యూనిఫామ్ సర్వీసుల్లోని గ్రూప్ సీ,డీ ఉద్యోగాల్లో నేరుగా నియామకాలు ఇచ్చేలా చేసిన ప్రతిపాదనకు ఒడిశా మంత్రివర్గం ఆమోదం కల్పించింది. ఒడిశాలో గ్రూప్ సీ, డీ ఉద్యోగాల్లో అగ్నివీరులుగా పనిచేసి రిటైర్ అయిన వారికి 10శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తూ మోహన్ మాఝి నేతృత్వంలోని ఒడిశా కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఇక ఈ మాజీ అగ్నివీరులను యూనిఫామ్ సర్వీసుల్లోకి నేరుగా నియమించుకుంటామని పేర్కొంది. అయితే ఇప్పటివరకు అమల్లో ఉన్న ఎక్స్‌సర్వీస్‌మెన్ కోటాకు అదనంగా ఈ అగ్నివీరులకు 10శాతం రిజర్వేషన్ కల్పించనున్నట్లు చెప్పారు. సీఎం మోహన్ మాఝి నేతృత్వంలో సమావేశమైన కేబినెట్.. ఈ నిర్ణయం తీసుకుంది. ఎక్స్ అగ్నివీర్ రూల్స్ 2024కు ఆమోదం కల్పించింది. దీని ప్రకారం ఒడిశాలోని పోలీస్, ఎక్సైజ్, అటవీశాఖ, ఫైర్ డిపార్ట్‌మెంట్ లేదా ఇతర శాఖల్లో మాజీ అగ్నివీరులకు అవకాశాలు లభించనున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఇక ఈ యూనిఫామ్ సర్వీసుల్లో నియామకాల సందర్భంగా మాజీ అగ్నివీర్‌లు కచ్చితంగా కొన్ని అర్హతలను పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. అగ్నివీరులకు ఫిజికల్ టెస్ట్ నుంచి మినహాయింపు ఉంటుందని.. దీంతోపాటు 3 ఏళ్ల సడలింపు లభిస్తుందని పేర్కొంది. సార్వత్రిక ఎన్నికల తర్వాత కేంద్ర ప్రభుత్వం కూడా అగ్నిపథ్‌కు సంబంధించి కీలక మార్పులు తీసుకుంది. మాజీ అగ్నివీరుల విషయంలో కేంద్ర పారామిలటరీ బలగాలైన సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్, ఆర్‌పీఎఫ్‌లు కీలక నిర్ణయం తీసుకున్నాయి. భవిష్యత్తులో చేపట్టే కానిస్టేబుల్ నియామకాల్లో మాజీ అగ్నివీరులకు 10శాతం రిజర్వ్ చేస్తున్నట్టు జులైలోనే ప్రకటించింది. అగ్నిపథ్ పథకాన్ని జూన్ 2022న కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. 17 నుంచి 21 ఏళ్ల వయసు ఉన్న యువత మాత్రమే త్రివిధ దళాల్లో అగ్నివీర్‌లుగా విధులు నిర్వహించేందుకు అర్హులు అని కేంద్రం తెలిపింది. 4ఏళ్ల తర్వాత సర్వీస్ నుంచి తప్పుకున్న అగ్నివీర్‌లకు పింఛను సహా ఇతర సైనికులు అందుకునే సౌకర్యాలు ఏవీ కల్పించరు. వారిలో 25శాతం మందిని మాత్రమే మరో 15 ఏళ్ల పాటు రెగ్యులర్ సర్వీస్‌లోకి తీసుకుంటారు. దీంతో ఈ అగ్నిపథ్ పథకంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రిజర్వేషన్లు ప్రకటిస్తున్నాయి.

# "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం




మైసమ్మగూడ, మేడ్చల్, తెలంగాణ ఫోకస్ ప్రతినిధి : సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల హైదరాబాద్ వారి క్లబ్, 13 2024 సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు "ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల చెట్లను నాటారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల సెక్రటరీ శ్రీ టివి రెడ్డి, డైరెక్టర్ సరోజ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీలత, పిఆర్వఓ రవి సుధాకర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేష్ ప్రారంభించారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




పెద్దపల్లి, సెప్టెంబర్ -13: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న సబ రిజిస్టర్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధిక సంఖ్యలో ప్రజలు వేచి చూడకుండా రిజిస్ట్రేషన్లు , మ్యూటేషన్ డాక్యుమెంట్లను త్వరితగతిన సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రామగుండం సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వారు నిర్వహిస్తున్న విధుల అడిగి తెలుసుకున్న కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి సబ్ రిజిస్టర్ బి కుమార్, రామగుండం సబ్ రిజిస్టర్ తిరుపతి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలతోపాటు వైద్య శిబిరాలు అభినందనీయం



రుద్రంగి, సెప్టెంబర్ 13, 2024: పోలీసుల ఆద్వర్యంలో శాంతి భద్రతల సేవలు అందించడంతో పాటు వైద్య శిబిరాలు అభినందనీయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కొనియాడారు. రుద్రంగి మండలం మానాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆరోగ్య శాఖ,అశ్విని హాస్పిటల్ ,రెనే హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై శుక్రవారం ప్రారంభించారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి రుద్రంగి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజల నుండి వచ్చిన సుమారు 800 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. మారుమూల గ్రామ ప్రజలకు మేము ఉన్నాం అంటూ భరోసా కల్పిస్తూ వారికి సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అభినందనియమని కొనియాడారు. గ్రామాలు ఆరోగ్యం ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని, మారుముల ప్రాంతం మైన మానాల చుట్టూ ప్రక్కల గ్రామాలకు గతంలో ఏదైనా సమస్య తలెత్తుతే ఒకక్కారు ఇద్దరు తప్ప ఎవరు రని పరిస్థితి నుండి ప్రస్తుతం మేము ఉన్నాం అంటూ మానాల చుట్టుపక్కల గ్రామాలు భరోసా జిల్లా అధికార యంత్రాంగం కల్పించిందని వివరించారు. పోలీస్ శాఖ అనగానే శాంతి భద్రతల పరిరక్షణ ఒక్కటే తప్ప ఇతరత్రా సమస్యలు దూరంగా ఉంటుందని అనే ముద్ర నుండి సామాజిక రుగ్మతలు రూపుమముతూ ఏదైనా సమస్యలు తలెత్తుతే మేము ఉన్నాం అంటూ సామాజిక సేవకులు అందిస్తు జిల్లా ప్రజలకు భరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలోని జిల్లా పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మానాల గ్రామంతో చిన్నప్పటి నుండి మంచి అనుబంధం ఉందని, మానాల చుట్టూ ప్రజల సమస్యలు పరిష్కారంలో బాగంగా ఇక్కడ ఉన్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చక్కటి నిర్ణయమని వివరించారు. త్వరలో రుద్రంగి మండల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, ప్రభుత్వ ఉచిత వైద్యం ,విద్య అనే లక్ష్యంతో ముందుకు వెళ్తుందన్నారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు.

# కలకలం రేపుతున్న షిండే వ్యాఖ్యలు



**శ్రీనగర్ :** .సుశీల్ కుమార్ షిండే ప్రకటన తర్వాత అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పుడు కాశ్మీర్ మారిందని సుశీల్ కుమార్ షిండే అంగీకరించారా, కాశ్మీర్ ఇప్పుడు సురక్షితంగా ఉందని షిండే అంగీకరించారా, 370ని తొలగించడాన్ని కాంగ్రెస్ నాయకుడు సైగలలో ప్రశంసించారా, కాశ్మీర్‌పై మోదీ ప్రభుత్వ విధానాన్ని షిండే ఆమోదించారా, లోయ బాగుందని షిండే అభివర్ణించారా? కాంగ్రెస్ ప్రభుత్వంతో పోలిస్తే ఇప్పుడు ఉద్రిక్త పరిస్థితి ఆగిపోయిందా? అన్నదీ దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జమ్మూ కశ్మీర్‌లో టూరిజం జోరుగా సాగుతోంది. శ్రీనగర్‌లోని లాల్‌చౌక్‌లో ఒకప్పుడు పాకిస్థాన్, ఐఎస్ఐఎస్ జెండాలు కనిపించేవి. కానీ ప్రస్తుతం త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడుతోంది. భూతల స్వర్గంగా భావించే కాశ్మీర్ అందాలను నిర్భయంగా ఆస్వాదిస్తున్నారు. అయితే, ఒకప్పుడు లాల్ చౌక్ అంటే భయపడే వాళ్ళమని మాజీ కేంద్ర హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. యూపీఏ ప్రభుత్వ హయాంలో హోంమంత్రిగా ఉన్న సుశీల్ కుమార్ షిండే స్వయంగా ఈ విషయాన్ని ఒప్పుకుంటున్నారు. శ్రీనగర్‌కు వెళ్లి మరీ పబ్లిసిటీ తెచ్చుకున్న ఆయన నిజానికి కాశ్మీరీలు నలిగిపోయారన్నారు. సుశీల్ కుమార్ షిండే రచించిన 'ఐదు దశాబ్దాల రాజకీయం' పుస్తకాన్ని విడుదల చేసిన సందర్భంగా ఆయన ఈ విషయం చెప్పారుషిండే సంచలన వ్యాఖ్యలు చేసిన సందర్భంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రెండుసార్లు ఎంపీగా పనిచేసిన దిగ్విజయ్ సింగ్, ప్రముఖ విద్యావేత్త విజయ్‌ధర్ వంటి రాజకీయ ప్రముఖులు కూడా ఉండటం విశేషం. తన పుస్తకంలో పేర్కొన్న అంశాల్లో ఒకదాన్ని ప్రస్తావిస్తూ, కాశ్మీర్‌లో తాను భయపడ్డాన్నానని షిండే అన్నారు. విద్యావేత్త విజయ్‌ధర్ సుశీల్ షిండేకు అత్యంత సన్నిహితుడు. ఇంతకుముందు హోంమంత్రిగా ఉన్నప్పుడు, విజయ్ ధర్ వద్దకు వెళ్లి సలహా అడిగేవాడిని, అయితే అక్కడా ఇక్కడా తిరుగొద్దు అని సలహా ఇచ్చాడన్నారు. కాశ్మీర్‌లోని లాల్ చౌక్‌కి వెళ్లి అక్కడ ప్రసంగం చేసి, కొంతమందిని కలిసి దాల్ సరస్సులో తిరిగాలని ధర్ సలహా ఇచ్చారు. ఆ సలహాతో చాలా ప్రచారం వచ్చింది. ఎలాంటి భయం లేకుండా వెళ్లే హోం మినిస్టర్ ఉన్నారని జనాల్లో నమ్మకం కుదిరింది. కానీ ఎవరికి చెప్పుకోలేని భయం లోలోపల ఉండేది" అని మాజీ హోంమంత్రి సుశీల్ షిండే కీలక వ్యాఖ్యలు చేశారు. షిండే ఇలా చెప్పడంతో వేదిక ఒక్కసారిగా నవ్వులతో మారుమోగింది. దీంతో కాంగ్రెస్ నేత 'నిజమే.. కానీ మిమ్మల్ని నవ్వించడానికే అన్నాను కానీ ఓ మాజీ పోలీసు ఇలా అనలేదు' అని అన్నారు. విజయ్ ధర్ సుశీల్ కుమార్ షిండే సన్నిహితులలో ఒకరు. ఆయన అభ్యర్థన మేరకు షిండే కేంద్ర హోంమంత్రిగా ఉన్నప్పుడు శ్రీనగర్‌లోని పాఠశాలను సందర్శించారు. ఆ స్కూల్ హెడ్ కూడా విజయ్ ధరే. యూపీఏ ప్రభుత్వ హయాంలో జమ్మూ కాశ్మీర్‌లో భయాందోళనలు నెలకొని ఉన్నాయని షిండే చేసిన వ్యాఖ్యలతో ఒక్కసారిగా రాజకీయ దుమారం రేగింది. భారతీయ జనతా పార్టీ ఆర్టికల్ 370 రద్దుతోనే అది సాధ్యమైందంటూ చెప్పుకొచ్చింది. లోయ పరిస్థితి ఎలా ఉందో షిండే ప్రకటన రుజువు అని పేర్కొంది. దీని కారణంగా పర్యాటకులు జమ్మూ, కాశ్మీర్ చుట్టూ ఎటువంటి భయం లేకుండా తిరుగుతున్నారని పేర్కొంది. షిండే మాటలను కాంగ్రెస్ పట్టించుకోవాలని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా అన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, వేర్పాటువాదం వెన్ను విరిగిపోయింది. ఎర్రకోట నుండి లాల్ చౌక్ వరకు త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుంది. తీవ్రవాదం, రాళ్ల దాడి పరిస్థితులు మారిపోయాయి. బుల్లెట్లు కాల్చే చోట క్రికెట్ జరుగుతుందని ఆయన అన్నారుఇదిలావుంటే, ఆర్టికల్ 370 రద్దు తర్వాత, కాశ్మీర్‌లో రాళ్లదాడి నుండి ఉగ్రవాదుల నిర్మూలన వరకు చర్యలు తీసుకున్నారు. 2015 నుండి 2019 వరకు 5,063 రాళ్లదాడి సంఘటనలు నమోదయ్యాయి. అయితే 2019-2023 మధ్య 434 సంఘటనలు మాత్రమే నమోదయ్యాయి. అదే సమయంలో, 2015-2019 మధ్య 740 మంది ఉగ్రవాదులు మరణించగా, 2019-2023 మధ్య 675 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.

# వినాయక నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలోని ఏర్పాటు చేసిన గణేష్ యూత్ ఆధ్వర్యంలో మండపలలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... యూత్ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు ఆయన ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు..

Edited, Printed, Published and Owned by B. Narsingh, Printed at Vijetha Graphics & Offset Printers, H.No. 19-6-109, Godavarkhani,Karimnagar, Telangana State.
Published at H.No. 15-4-76/4, Jawaharnagar, Godavarikhani, Karimnagar, Telangana State,. Editor B. Narsingh, Email : kranthi995@gmail.com, tnfocus5@gmail.com
Website : telangananundifocus.com Cell : 7995282199, 9959954795.